

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



చిత్తూరు

మంగళవారం, 22 ఆగస్టు 2017 | 16



నాహం కర్తా.. హరిః కర్తా

టీటీడీ ప్రగతిబాటలో పీవీఆర్కే పాత్ర ప్రముఖం

టీటీడీ చిరకాల శ్రేయోభిలాషిని కోల్పోయింది.1978నుంచి ఈవోగా మూడున్నర సంవత్సరాల పాటు విశేష సేవలందించిన పీవీఆర్కే ప్రసాద్ అన్నమాచార్య ప్రాజెక్టు రూపకల్పన ద్వారా ఆయన కీర్తనలను జనబాహుళ్యంలోకి తీసుకుపోయారు.తిరుమల మాస్టర్ ప్లాన్ అమలును వేగవంతం చేశారు.రిటైరైన తరువాత కూడా అప్పుడప్పుడూ తలెత్తిన వివాదాలను పరిష్కరించి టీటీడీకి అండగా నిలిచిన పీవీఆర్కే మరణం పట్ల దేవస్థాన వర్గాలు తీవ్రసంతాపం వ్యక్తం చేశాయి.

వివరాలు మెయిన్‌లో

మాతా శిశు మరణాలు పెరుగుతున్నాయ్!



అవగాహన కల్పించడంలో వైద్యఆరోగ్య శాఖ వైఫల్యం

గర్భవతులను గుర్తించడం నుంచి ప్రసవం వరకు వారు తీసుకోవాల్సిన ఆహారం,మందులు, చేసుకోవాల్సిన ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించండి.అప్పుడే మాతాశిశు మరణాలను పూర్తిగా తగ్గించగలమంటూ ముఖ్యమంత్రి మొదలుకుని కలెక్టర్ దాకా చెబుతున్నా వైద్య ఆరోగ్యశాఖ ఆ విషయంలో విఫలమవుతోంది.కాబట్టే గత నాలుగు నెలల్లో 147మంది పసిబిడ్డలు, 24మంది తల్లులు మృత్యువు పాలయ్యారు.

2

ఉద్యోగులకు శుభవార్త

- నగర పరిధిలో హెచ్‌ఆర్‌ఏ 20శాతానికి పెంచిన సర్కారు
- 150 మంది స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి

2



తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు రూ.8కోట్లు

- ఈవో అధ్యక్షతన తిరుమలలో ఉన్నతస్థాయి సమావేశం
- 15రోజుల్లోగా పనులు పూర్తి చేస్తామన్న ఏకే సింఘాల్
- కంకణభట్టాచార్యులుగా వేణుగోపాలదీక్షితులు నియామకం
- 600 ఆధునిక సీసీ కెమెరాలతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు
- టీటీడీకి పూర్తిగా సహకరిస్తామన్న కలెక్టర్ ప్రద్యుమ్న

వివరాలు 15లో

ముక్కంటి క్షేత్రం కిటకిట

రికార్డు స్థాయిలో రాహుకేతు పూజలు



రాహు-కేతు పూజల కోసం బారులు తీరిన భక్తులు

శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య కలసి రావడంతో శ్రీకాళహస్తీశ్వరాలయం జనసంద్రమైంది. రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు, రుద్రాభిషేకంతో పాటు వివిధ అభిషేకాలు చేయించుకోవడానికి భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు.గంటల తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడ్డారు.

16

మాతా, శిశు మరణాలు పెరుగుతున్నాయ్



నాలుగు నెలల్లో 147మంది చిన్నారుల మృతి ● 24 మంది తల్లుల మృతి ● అవగాహన కల్పించడంలో వైద్యఆరోగ్య శాఖ వైఫల్యం

చిత్తూరు టౌన్: మాతా, శిశు మరణాలను తగ్గించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. గర్భవతులకు సకాలంలో నెలసరి వైద్యపరీక్షలు అందించకపోవడం, మందులు సక్రమంగా సరఫరా చేయకపోవడం, పౌష్టికాహార లోపం, రక్తహీనత తదితర కారణాలతోనే మాతాశిశు మరణాలు పెరుగుతున్నాయి. ముఖ్యమంత్రి, వైద్య శాఖా మంత్రి, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు తరచూ మరణాలను తగ్గించాలని సమావేశాల్లో కోరుతున్నప్పటికీ వైద్యఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరణాలను నియంత్రించలేకపోతున్నారు. గడచిన నాలుగు నెలల కాలంలో జిల్లాలో మాతా, శిశు మరణాలను పరిశీలిస్తే శిశు మరణాలు పెరుగుతున్నాయి. ప్రసవ సమయంలో, బిడ్డ పుట్టిన వారం పది రోజులలోపే శిశుమరణాలు జరుగుతున్నట్లు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలో గుర్తించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూలై నెల వరకు పరిశీలించినట్లయితే జిల్లాలో మొత్తం 147 మంది పసిబిడ్డలు మృతి చెందగా, 24 మంది మహిళలు మృతి చెందినట్లు అధికారిక సమాచారం. మృతి చెందిన చిన్నారుల్లోనూ 17 మంది 3 సంవత్సరాలలోపు వుండగా, మిగిలిన 130 మంది నెలల బిడ్డలే వున్నారు. గర్భం దాల్చిన సమయంలో మహిళలు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చూపడం, ఏఎన్ఎం క్షేత్రస్థాయిలో పర్యటించి గర్భవతులకు ఆరోగ్య సూత్రాలు చెప్పకపోవడం కారణాలుగా భావిస్తున్నారు.

పెరుగుతున్న శిశుమరణాలు

గడచిన అయిదు నెలల కాలంలో జిల్లాలో శిశు మరణాల సంఖ్య క్రమేపీ పెరుగుతున్నాయి. పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం, నియోనాటల్ సమస్య, కాన్పు లేటుగా కావడం, నెలలు నిండకుండా బిడ్డ పుట్టడం, కాన్పుకు ముందే ఉమ్మునీరు పోవడం, అతికష్టం మీద కాన్పు కావడం, పుట్టుకతో వచ్చే వ్యాధులు తదితర సమస్యల వల్ల శిశు మరణాలు జరుగుతున్నాయి.

మాతా మరణాలకు కారణాలు

అనీమియా(రక్తహీనత) సమస్య వల్ల గర్భిణులు, బాలింతలు మృతి చెందుతున్నారు. గర్భం దాల్చిన సమయం నుంచి 9 నెలల ప్రసవ సమయం వరకు హెల్త్‌చెకప్‌లు సరిగ్గా చేసుకోకపోవడం, మందులు సక్రమంగా వేసుకోకపోవడం, పౌష్టికాహారం తినకపోవడం, ఐరన్ లోపం రావడం, బీపీ సమస్య వంటి వాటి వల్ల తల్లులు చనిపోతున్నారు. ప్రధానంగా గర్భం సమయంలో పల్మనరీ ఎంబానిజమ్ (ఊపిరితిత్తులు మూసుకుపోవడం) వంటి సమస్యతోనూ తల్లులు మృతి చెందుతున్నారు.

అవగాహన కల్పించడంలో వైద్యశాఖ విఫలం

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మురికివాడల ప్రాంతాలలోని గర్భవతులకు ఆరోగ్య, ఆహార, ఇతర విషయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విఫలమైంది. గర్భవతులను గుర్తించడం నుంచి 9 నెలల ప్రసవం వరకు వారు తీసుకోవాల్సిన ఆరోగ్య పరీక్షలు, మందులు తీసుకోవడం, ఆహారం తదితర వాటిపై సక్రమంగా అవగాహన కల్పించకపోవడం, పర్యవేక్షణ కొరవడడం వల్లే జిల్లాలో మాతా, శిశు మరణాలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

గత నాలుగు నెలల్లో మాతా, శిశు మరణాల వివరాలు...

నెల	నెలల బిడ్డల మృతి	మూడు సంవత్సరాలలోపు మృతి చెందిన పిల్లలు	తల్లుల మృతి
ఏప్రిల్	31	4	8
మే	33	5	6
జూన్	40	6	5
జూలై	43	2	5
మొత్తం	147	17	24

ఉద్యోగులకు శుభవార్త!

నగర పరిధిలో హెచ్‌ఆర్‌ఏ 14.5 శాతం నుంచి 20 శాతం పెంపు

150 మంది స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి

చిత్తూరు సిటీ: చిత్తూరు నగర పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్X ఆర్ఏ 20 శాతానికి హెచ్‌ఆర్‌ఏ పెంపు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. గతంలో హెచ్X ఆర్ఏ 14.5 శాతం ఉండగా ప్రస్తుత పెంపు నిర్ణయం శుభవార్తే. కాగా, జిల్లా కేంద్రంతో పాటు, ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో నివసించే ప్రతి ఉద్యోగికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. దీంతోపాటు కేడర్ ఆధారంగా ఉద్యోగులకు రూ.2 వేల నుంచి రూ.3వేల వరకు ఇంటిఅద్దె భత్యం పెరగనుంది. ఈ మేరకు నగరంలో నివాసముంటున్న 5 వేల కుటుంబాలకు సంబంధించి ప్రభుత్వంపై రూ.1.25 కోట్ల నుంచి రూ.రెండు కోట్ల అదనపు భారం పడనుంది. ఇప్పటివరకు తిరుపతి పరిధిలోని ఉద్యోగులకు మాత్రమే 20 శాతం హెచ్ ఆర్ఏ వర్తిస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో ఇకపై జిల్లాకేంద్ర ఉద్యోగులకూ పెంపు శాతం వర్తించడంపై నగర పరిధిలోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు..

జిల్లాలో పనిచేసే సీనియర్ స్కూల్‌అసిస్టెంట్లకు ప్రభుత్వం జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతిని కల్పించనుంది. ఈ విషయమై సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 2వేల మందికి పదోన్నతులు లభించనుండగా, జిల్లాలో 150 మందికి అవకాశం లభించనుంది. దీనికి సంబంధించి సీనియారిటీ జాబితా మేరకు పదోన్నతుల కల్పనకు వారం పదిరోజుల్లో విద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టనున్నారు.

బదిలీ అయిన టీచర్ల జీతాల విడుదలకు ఉత్తర్వులు

ఇటీవల టీచర్ల బదిలీల ప్రక్రియ ముగియడంతో, వారికి చెల్లించాల్సిన జీతాల విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రిలీవ్ కాక మునుపు పని చేసిన రోజులకు పాత పాఠశాలలోనూ, రిలీవయిన తర్వాత మిగిలిన రోజులకు కొత్తగా జాయిన్ అయిన పాఠశాలలో జీతాలు తీసుకునే వెసలుబాటు కల్పించింది.

హెచ్‌ఆర్‌ఏ పెంపుపై జేఏసీ నేతల హర్షం

చిత్తూరు సిటీ: జిల్లాకేంద్రంతోపాటు, నగరానికి 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్X ఆర్ఏ 20 శాతం పెంచుతూ సోమవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ప్రభుత్వ నిర్ణయం పట్ల జిల్లాలోని ఏపీ జేఏసీ, జిల్లా జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం నగర గాంధీ విగ్రహం వద్దకు జిల్లా జేఏసీ నేతలు, రెవెన్యూ భవన్ వద్ద ఏపీ జేఏసీ అమరావతి నేతలు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. ప్రభుత్వం, ఆయా జేఏసీ రాష్ట్ర నేతలకు అనుకూల నినాదాలు చేశారు. జిల్లాకేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ పెంపు చేయాలంటూ రాష్ట్ర జేఏసీ నేతలు అశోక్‌బాబు, బొప్పరాజు వెంకటేశ్వర్లు చేసిన రెండేళ్ల పోరాటం ఫలించిందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండు సంఘాల నేతలు సభ్యులకు స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి సంఘం జిల్లా ఛైర్మన్ విజయసింహారెడ్డి, వైస్ ఛైర్మన్లు బాలాజీరెడ్డి, గిరిప్రసాద్‌రెడ్డి, కోశాధికారి మధుబాబు, నాయకులు నరోత్తమరెడ్డి, పార్థసారథి, అమరనాథ్, మధు, చంద్రశేఖర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, సరిత, జిల్లా జేఏసీ ఛైర్మన్ కృష్ణమనాయుడు, కార్యదర్శి గంటామోహన్, కోశాధికారి కుమారస్వామి, నాయకులు మురళీమోహన్, సహదేవ నాయుడు, శేషారెడ్డి, దొరైకణ్ణన్, సుబ్రహ్మణ్యం, గిరీష్, హేమంత్‌కుమార్, మురళి, శ్రీరామమూర్తి, మణి, విజయకుమార్, శివయ్య, పరంధామ తదితరులు పాల్గొన్నారు.





రెవెన్యూ భవన్ వద్ద ఏపీ జేఏసీ అమరావతి నేతల సంబరాలు - గాంధీ విగ్రహం వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా జేఏసీ నాయకులు

చింటూ వాయిస్ రికార్డింగ్ పిటిషన్X వాపస్

చిత్తూరు లీగల్: సీకేబాబుపై జరిగిన హత్యాయత్నం కేసులో వాయిస్ రికార్డింగ్ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఆయన న్యాయవాదులు వాపస్ తీసుకున్నారు. వివరాలివీ.. 2007లో చిత్తూరు సాయిబాబా ఆలయానికి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు కారులో బయలుదేరారు. కణ్ణన్ కళ్యాణ మండపం వద్ద కల్వర్టు దాటుతుండగా మందుపాతర పేలింది. ఈ ఘటనపై పోలీసులు కటారి మోహన్, చింటూ, కటారి ప్రవీణ్‌తో పాటు మరో 15 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు కోర్టు 51 మంది సాక్షులను విచారించింది. కేసు చివరి దశకు చేరుకున్న తరుణంలో పలు అంశాలపై సీకేబాబు తరపు న్యాయవాదులు 9వ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో సీకేబాబును హత్య చేసేందుకు తనతో పాటు కటారి మోహన్ ప్రయత్నించినట్లు చింటూ స్వయంగా ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సీడీని 2007 ఏప్రిల్‌లో అప్పటి ఎస్పీ శశిధర్‌రెడ్డికి విచారణాధికారులు పంపారన్నారు. సీడీని కోర్టులో ప్రవేశపెట్టాలనీ, చింటూ వాయిస్ రికార్డింగ్ కోరుతూ సీకేబాబు తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితేఏ సీడీలో ఉన్న వాయిస్‌కు, చింటూకు సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాది యోగానంద్ వాదించారు. వాయిస్ రికార్డింగ్ కోసం ఆయన్ను అనుమతించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ పిటిషన్‌పై సోమవారం ఆర్డర్స్ ఉండగా, సీకేబాబు తరపు దీనినిన వాపస్ తీసుకొన్నారు. కాగా, ఇదే పిటిషన్‌ను ఏపీపీ రామ్మప్షమ నాయుడు కోర్టులో దాఖలు చేశారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు ఈ పిటిషన్‌పై ఈనెల 29న కౌంటర్ దాఖలు చేయాలని సోమవారం జడ్జి కపర్థి ఆదేశాలు జారీ చేశారు.

తెలుగు భాషాభివృద్ధికి సమైక్య కృషి అవసరం

డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్



శంకరంబాడి సుందరాచారి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు

గుడుపల్లె : తెలుగు భాషాభివృద్ధికి అందరూ కృషి చేయాలని డిప్యూటీ స్పీకర్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ద్రావిడ యూనివర్సిటీలో సోమవారం అనంత పద్మనాభరావు రచించిన శంకరంబాడి సుందరాచారి పుస్తకావిష్కరణ సభ వీసీ ఆచార్య సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. గౌరవ అతిథిగా హాజరైన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్ల భాష వ్యామోహంలో పడి తెలుగుభాషను మరచిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపు నిచ్చారు. శంకరంబాడి సుందరాచారి పుస్తకాన్ని అనంత పద్మనాభరావు ఆంగ్లంలో ప్రచురించడం గొప్ప విషయమన్నారు. తెలుగుకు ప్రాచీన హోదా సాధించడంలో ద్రావిడ విశ్వవిద్యాలయ పాత్ర ఎంతగానో ఉందన్నారు. వీసీ సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. రిజిస్ట్రార్ తిరుపతిరావు మాట్లాడుతూ ద్రావిడ భాషలకు నిలయమైన విశ్వవిద్యాలయంలో భాషల విద్యాపీఠంగా చేసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రంథ రచయిత అనంత పద్మనాభరావు మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి తెలుగు భాషాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. శంకరంబాడి సుందరాచారి పీఠం సంచాలకులు డాక్టర్ మస్తానమ్మ మాట్లాడుతూ వేమన, శ్రీశ్రీ గురించి ఆంగ్లంలో ఎన్నో పుస్తకాలు ఉన్నాయని, ఇప్పుడు శంకరంబాడి సుందరాచారి మీద ఆంగ్లంలో పుస్తకం రావడం సంతోషదాయకమన్నారు. రెక్టార్ బాలసుబ్రమణియన్X , ప్రచురణాల కేంద్రం డైరెక్టర్ శ్రావణ్‌కుమార్, పీఠాధిపతులు, శాఖాధిపతులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా కార్యదర్శిగా శ్రీహరిరావు



తిరుపతి(అన్నారావుసర్కిల్): ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతికి చెందిన బొమ్మి శ్రీహరిరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ధారా సాంబయ్య ఆదేశాలను జారీ చేశారు. శ్రీహరిరావును సోమవారం ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు జల్లి మధుసూదన్X దుశ్శాలు వతో సత్కరించారు. బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నేతలు మునికృష్ణయ్యయాదవ్, వెంకటముని పాల్గొన్నారు.

మందుబిళ్ళలు తిని చిన్నారులకు అస్వస్థత

●ఇద్దరి పరిస్థితి విషమం





తీవ్ర అస్వస్థతకు గురైన దామోదర్ , జగదీష్

కేవీపల్లె: మండలంలోని నూతనకాల్వ పంచాయతీ గుట్టలపై గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నలుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.సోమవారం అంగన్‌వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులు మధ్యాహ్న సమయంలో చిన్నారి నరసింహులు ఇంటివద్ద నుంచి కొన్ని మందుబిళ్లలు తెచ్చారు. వాటిని తోటి చిన్నారులకు ఇవ్వడంతో వారు చాక్లెట్లు అనుకుని తినేశారు. దీంతో మందుబిళ్ళలు తిన్న సుహాసిని (3), దామోదర్ (4), రాజేష్ (4), జగదీష్ (5)అస్వస్థతకు గురయ్యారు.వీరు వాంతులు చేసుకోవడాన్ని గమనించిన అంగన్‌వాడీ ఆయా గ్రామస్థులకు సమాచారాన్ని అందించడంతో వారు చిన్నారులను స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో 108లో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం చిన్నారులకు మెరుగైన వైద్యంకోసం తిరుపతి రుయాకు తరలించారు. వీరిలో దామోదర్, జగదీష్‌ల పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. విషయం తెలుసుకున్న చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు పీలేరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని విలపించారు. జడ్పీటీసీ జయరామచంద్రయ్య చిన్నారులను పరామర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని తల్లిదండ్రులు ఆరోపించారు. కాగా,ఈ విషయంపై ఐసీడీఎస్ అధికారుల్లో ఎలాంటి స్పందన లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ధనంజయులు నాయుడికి రిమాండు

ఏర్పేడు: ఏర్పేడు ప్రమాద ఘటన, ఇసుక అక్రమ రవాణా కేసులో మూడవ నిందితుడుగా ఉన్న ధనంజయులు నాయుడికి శ్రీకాళహస్తి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించినట్లు రేణిగుంట డీఎస్పీ నంజుండప్ప తెలిపారు. ఏప్రిల్ 21న ఏర్పేడు పోలీస్‌స్టేషన్ ఎదుట ఇసుక రవాణాకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న మునగలపాళెంవాసులపై లారీ దూసుకెళ్లిన విషయం విదితమే. అప్పటి నుంచి ఇసుక రవాణా సూత్రధారులపై కేసు నడుస్తోంది.ఈ నేపథ్యంలో ధనంజయులు నాయుడు సోమవారం శ్రీకాళహస్తి న్యాయస్థానంలో స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఆయన 41/2017, 42/2017 కేసుల్లో మూడవ ముద్దాయిగా ఉన్నారు. ధనంజయులు నాయుడు న్యాయస్థానంలో బెయిల్ కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఈ విషయమై ఏపీపీ లత వాదిస్తూ ఏప్రిల్ నుంచి పరారీలో ఉన్న ధనంజయులునాయుడు విదేశాల నుంచి యాంటిసిపేటరీ బెయిల్‌తో కాలం వెళ్లబుచ్చారని వివరించారు. ప్రస్తుతం బెయిల్ మంజూరు చేస్తే ఆయన తిరిగి దేశం దాటే ప్రమాదముందని వాదించారు. దీంతో శ్రీకాళహస్తి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ ధనంజయులు నాయుడుకు 14 రోజుల రిమాండు విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఏర్పేడు పోలీసులు విచారణ నిమిత్తం ధనంజయులు నాయుడును పోలీస్‌కస్టడీకి అప్పగించాలని కోరారు. ఈ మేరకు పోలీస్‌కస్టడీపై మంగళవారానికి వాయిదా వేశారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

● 14ఏళ్ల తరువాత పట్టుబడ్డ వైనం

కేవీపల్లె: ఓ హత్య కేసులో 14 సంవత్సరాలుగా పరారీలోవున్న నిందితుడిని అరెస్టుచేసినట్లు ఎస్‌ఐ సుమన్ సోమవారం తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు... కేవీపల్లె మండలంలోని గాలివారిపల్లెలో 2003లో రాజకీయ కక్షలతో గ్రామానికి చెందిన నాగరాజనాయుడును అదే గ్రామానికి చెందిన నారాయణ కుమారుడు గాలి వెంకటేశ్వరరావుతో పాటు అతని సోదరుడు కలసి హత్యచేశారు.అప్పట్లో కేసు నమోదుచేసిన పోలీసులు నిందుతులను అరెస్టుచేసి, రిమాండుకు తరలించారు. కేసు విచారణ సమయంలో వెంకటేశ్వరరావు పరారయ్యాడు. 14 ఏళ్లుగా అజ్ఞాతంలో వున్న వెంకటేశ్వరరావు హైదరాబాద్‌లో ఉన్న విషయం తెలుసుకున్న ఎస్‌ఐ తమ సిబ్బందితో నిందితుడ్ని అదుపులోకి తీసుకుని, సోమవారం రిమాండుకు తరలించారు.

సీకేబాబుపై హత్యాయత్నం కేసు 29కి వాయిదా

చిత్తూరు లీగల్: సీకేబాబుపై జరిగిన హత్యాయత్నం కేసును 9వకోర్టు జడ్జి కపర్థి ఈనెల 29కి వాయిదా వేశారు. కాగా, ఈ కేసుకు సంబంధించి డీఎస్పీ రవి మనోహర్ ఆచారిని కోర్టు విచారించింది. వివరాలివీ.. 2007, డిసెంబర్ 31న మాజీ ఎమ్మెల్యే సీకేబాబు స్థానిక సాయిబాబా ఆలయానికి కారులో బయలుదేరి వెళ్లారు. కణ్ణన్ కళ్యాణ మండపం వద్ద ఉన్న కల్వర్టు దాటుతుండగా మందుపాతర పేలింది. ఈ ఘటనలో గన్‌మ్యాన్ సురేంద్ర మృతిచెందగా, మిగిలిన వారందరూ తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనపై వన్‌టౌన్ పోలీసులు కటారి మోహన్, కటారి ప్రవీణ్, చింటూతో పాటు మరో 15 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గతనెల నుంచి సాక్షుల విచారణ ప్రారంభం కాగా, సోమవారం తిరుపతి స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ రవిమనోహర్ ఆచారిని కోర్టు విచారించింది. అనంతరం కేసును ఈనెల 29కి వాయిదా వేస్తూ, వచ్చే వాయిదాకు డీఎస్పీ అల్లాబక్ష్ హాజరు కావాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారు.

న్యాయం కోసం భర్త ఇంటి ముందు నిరసన



పాకాల: భర్త ఆదరించడం లేదనీ, అత్తామామలు ఇంటి నుంచి గెంటివేశారంటూ ఓ నిరసనకు దిగింది. భర్త ఇంటి వద్దే బైఠాయించిన సంఘటన సోమవారం పాకాల భారతంమిట్ట రెండవ వీధిలో చోటు చేసుకుంది. బాధితురాలి వివరాల మేరకు.. పాకాల మండలం పెద్దగోర్పాడుకు చెందిన విరితకు, భారతంమిట్టకు చెందిన పవన్‌తో ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహం జరిగింది. పవన్ అమరరాజా ఫ్యాక్టరీలో పని చేస్తుండగా, నిత్యం పాకాల నుంచి తిరుపతి వెళ్లి వస్తున్నాడు. కాగా, పెళ్లయిన రెండో రోజు నుంచే అదనపు కట్నం కోసం భర్త, అత్తమామల నుంచి వేధింపులు మొదలైనట్లు విరిత పేర్కొంది. పలుసార్లు పెద్ద మనుషులు సర్దిచెప్పినా ఫలితం లేకపోవడంతో కొంతకాలంగా పుట్టింట్లో ఉన్నట్లు వివరించింది. భర్త కూడా ఇంటికి రాకపోవడంతో, సోమవారం ఉదయం భారతంమిట్టకు వెళ్లాలని చెప్పింది. దీంతో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తన మామ సుదర్శననాయుడు తనను బయటికి గెంటి వేశారని ఆమె వాపోయింది. గత్యంతరం లేకే న్యాయం చేయాలంటూ ఇంటి ముందు బైఠాయించినట్లు తెలిపింది. భర్త, అత్తమామల వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించింది.

కాశీమఠం పీఠాధిపతికి ఊరట

నాలుగు నెలల్లోపు సీబీసీఐడీ చార్జిషీట్ దాఖలుకు హైకోర్టు ఆదేశం

చిత్తూరు లీగల్: హైకోర్టును ఆశ్రయించిన కాశీమఠం పీఠాధిపతికి కాస్త ఊరట లభించింది. నాలుగు నెలల్లోగా సీబీసీఐడీ చార్జిషీట్ దాఖలు చేయాలనీ, అప్పటివరకు పీఠాధిపతి కోర్టుకు హాజరు కాకున్నా ఫర్వాలేదని హైకోర్టు జడ్జి శివశంకరరావు ఆదేశాలు జారీ చేశారు. వివరాలివీ.. తిరుమల కాశీమఠం పీఠాధిపతిగా శివానందసాయి వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. కాగా, 2014లో మఠానికి చెందిన రూ.2 కోట్ల నగదు, బంగారు నగలు చోరీకి గురయ్యాయంటూ చెన్నైకి చెందిన నారాయణస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో విచారణ చేపట్టిన పోలీసులు పీఠాధిపతితో పాటు మరో 18 మందిపై కేసు నమోదు చేశారు. శివానందసాయి తప్ప మిగిలిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం అజ్ఞాతంలో ఉన్న పీఠాధిపతిని ఈ ఏడాది మేలో సీబీసీఐడీ అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించింది. ఈ నేపథ్యంలో గతనెల 6న ఆయనకు సీబీసీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కోర్టు అనుమతి లేనిదే జిల్లా దాటి వెళ్ళరాదనీ, పోలీసుల విచారణకు సహకరించాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారు. సోమ, శనివారం సీబీసీఐడీ స్టేషన్‌లో సంతకం పెట్టాలని సూచించారు. మొదటి వారం మినహా ఇప్పటివరకు పీఠాధిపతి సంతకం పెట్టేందుకు హాజరు కాలేదు. దీంతో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన శివానందసాయికి బెయిల్ రద్దు చేయాలంటూ సీబీసీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తనకు ఆరోగ్యం సహకరించనందున హాజరు కాలేకపోతున్నానని పీఠాధిపతి హైకోర్టును ఆశ్రయించారు. శివానందసాయిని పూచీకత్తుపై విడుదల చేయాలని ఆయన తరపు న్యాయవాది మూడవ కోర్టులో పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు జడ్జి శివశంకరరావు ఈనెల 8వతేదీ నుంచి 4 నెలల్లోగా కిందికోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలని ఆదేశించారు. అప్పటివరకు పీఠాధిపతి స్టేషన్‌లో సంతకం పెట్టకపోయినా, కోర్టుకు హాజరుకాకున్నా ఇబ్బంది లేదని చెప్పారు.

వరసిద్ధుడి అన్నదానానికి రూ.లక్ష విరాళం


విరాళం అందిస్తున్న దాత వెంకోబ

ఐరాల(కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో నిర్వహిస్తున్న వరసిద్ధుడి అన్నదాన కార్యక్రమానికి కర్నూలుకు చెందిన వెంకోబ సోమవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. విరాళదాతకు ఆలయ మర్యాదలతో స్వామి దర్శనం కల్పించినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు. అనంతరం ఆయనకు ఆలయ మూషిక మండపంలో వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు.

పీవీఆర్కే మృతి తీరనిలోటు


పీవీఆర్కేకు సన్మానం(పాతచిత్రం)

చిత్తూరు కల్చరల్: టీటీడీ మాజీ ఈవో పీవీఆర్కే ప్రసాద్ మృతి తీరనిలోటని నగర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి ఎస్.రాజశేఖర్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీటీడీ ఈవోగా పీవీఆర్కే తిరుమల అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు గుర్తుచేశారు. తిరుమల క్యూకాంప్లెక్స్ రూపకర్తగా, గోగర్భండ్యాం నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కళా, సాంస్కృతిక, సేవా రంగాల్లో ఆయన స్ఫూర్తితోనే తిరుపతిలో అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, చిత్తూరులో కల్చరల్ అకాడమీ రూపుదిద్దుకున్నాయని తెలిపారు.

నక్కలోళ్లపై దాడులు తగవు

చిత్తూరు రూరల్: నక్కలోళ్లపై దాడులు జరిపి కులం పేరిట దూషించిన అగ్రకులస్థులపై కేసులు నమోదు చేయాలని గ్రామీణ పేదల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తమ పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సోమవారం పాదిరికుప్పం నక్కలోళ్ల సంఘం నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘ మండల కన్వీనర్ పూలరాణి మాట్లాడుతూ ఏళ్ళుగా నివాసాలున్న ప్రాంతంలో పట్టాలివ్వాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆంజనేయులురెడ్డి, శేషు, ధనంజయులు తమ గుడిసెలను కూల్చినా దోషులపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు.

ఆధార్‌తో వెళ్లి పార్శిళ్లు తీసుకోండి

పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్

చిత్తూరు కలెక్టరేట్: పోస్టాఫీసుల నుంచి పార్శిళ్లు పొందాలంటే సంబంధిత యజమానులు ఆధార్‌కార్డుతో వెళ్లి తీసుకోవాలని చిత్తూరు డివిజన్ తపాలా సీనియర్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె కారణంగా గ్రామీణ తపాలా సేవలకు విఘాతం ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో ప్రజలు మనియార్డర్, రిజిస్టర్, స్పీడ్ పోస్టుల పార్శిళ్లను పొందడానికి ప్రత్యేక అవకాశం కల్పించామన్నారు. ప్రతిఒక్కరు ఆధార్‌కార్డును తీసుకెళ్లి పోస్టుమాస్టర్‌ను కలిసి పార్శిళ్లు పొందవచ్చని వివరించారు. ఏవైనా సమస్యలుంటే నెం. 08572-233482కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు.

పీఆర్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడిగా వరదరాజులు



చిత్తూరు కల్చరల్: జిల్లా పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సెంట్రల్ యూనియన్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడిగా వరదరాజులును ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరాజులు తెలిపారు. సంఘ పాత కమిటీ గడువు ఇటీవల ముగియడంతో కొత్త వారికి అవకాశం ఇచ్చామన్నారు. సంఘం అడ్‌హాక్ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షుడిగా మొగిలీశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా మునిశేఖర్, ఉపాధ్యక్షులుగా ప్రమీల, మునికుమార్, మాధవి, కార్యదర్శిగా మోహన్, సంయుక్త కార్యదర్శులుగా గిరిబాబు, చంద్రమోహన్, సుజిత్ ఆలీషా, కోశాధికారిగా రజనీకాంత్, కో-ఆప్షన్ సభ్యులుగా రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, మహిళా విభాగ ప్రతినిధిగా చిట్టెమ్మ, కార్యవర్గ సభ్యులుగా చంద్రనాయక్, అమర్‌నారాయణ ఎన్నికైనట్లు వివరించారు.

మెనూ మేరకు కోడిగుడ్లు అందజేయాలి

పూతలపట్టు: మెనూ మేరకు వారంలో మూడు కోడిగుడ్లను విద్యార్థులకు పంపిణీ చేయాలని ఎంఈవో కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంపీపీ పాఠశాలల ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన తెలుగు, ఇంగ్లీషు, సబ్జెక్టులు, పరిసరాల విజ్ఞానంపై చర్చించారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ సక్రమంగా రాయడం నేర్పించాలని సూచించారు. పాఠశాలల్లో హాజరు నమోదు శాతం పెంచి, గ్రేడింగ్ విధానాన్ని పాటించాలని పేర్కొన్నారు.

వర్షం వస్తే.. జలమయమే!

ఈడిగపల్లె గ్రామస్థుల పాట్లు


ఈడిగపల్లెలోని ఓ వీధిలో వర్షపు నీటి నిల్వ

ఐరాల: మండలకేంద్రానికి కూతవేటు దూరంలో ఈడిగపల్లె గ్రామం ఉంది. ఏళ్లవుతున్నా స్థానిక ప్రజల సమస్యలు తీర్చే వారు లేరు. గ్రామంలో సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షాలొస్తే చాలు వీధులన్నీ జలమయం అవుతున్నాయి. మురుగునీరు వెళ్లేందుకు దారి లేక ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉంటున్నాయి. వీధుల్లో నడిచేందుకు జనం పాట్లు అన్నీఇన్నీ కావు. మరోవైపు దోమలు అధికమై ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. ఇప్పటికే చిన్నారులు జ్వరాలతో ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈడిగపల్లెలో మౌళిక వసతుల కల్పనకు చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన


రోబోలను పరిశీలిస్తున్న విద్యార్థులు

యాదమరి: చిన్ననాటి నుంచే విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని టెకాఫ్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు కోరారు. సోమవారం సంస్థ ఆధ్వర్యంలో స్థానిక విష్ణుప్రియ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా రోబోల పనితీరు, స్మార్ట్ హెల్మెట్ తదితర అంశాల గురించి టెకాఫ్ ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో టెకాఫ్ సంస్థ ప్రతినిధులు లిఖిత్, రాకేష్, రఘు పాల్గొన్నారు.

ట్యాంకుల మరమ్మతులకు రూ.10లక్షల నిధులు

గంగాధరనెల్లూరు: మండలంలోని మూడు గ్రామాల్లోని తాగునీటి ట్యాంకుల మరమ్మతులకు రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరమ్మ తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పెడకంటిపల్లె దళితవాడలో ట్యాంక్‌కు రూ.3 లక్షలు, పాతపాళ్యం దళితవాడ ట్యాంక్‌కు రూ.4 లక్షలు, పేటనత్తం ట్యాంక్ మరమ్మతులకు రూ.3 లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు. దీంతో పాత ట్యాంకులకు మోల్డింగ్ పనులు చేసి నీటి వృధాను అరికడతామని చెప్పారు.

23న జీడీనెల్లూరు మండల మీట్

గంగాధరనెల్లూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ ప్రగతి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో షైల తెలిపారు. గత సమావేశంలో సభ్యులు పేర్కొన్న సమస్యలపై అధికారులు నివేదికలతో హాజరు కావాలని కోరారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి


అర్జీలు స్వీకరిస్తున్న సుధాకరయ్య

పూతలపట్టు: మండల రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తహసీల్దార్ సుధాకరయ్య అన్నారు. సోమవారం రెవిన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే జరిగింది. ఈ సందర్భంగా భూ సమస్యలు, ఇంటి పట్టాల మంజూరు కోసం పలువురు అర్జీలు అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. గ్రామసభల్లో రైతుల భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని వివరించారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించాలి

తవణంపల్లె: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం-1989పై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్ కోరారు. సోమవారం ఆయన చిత్తూరు డీఎస్పీ సుబ్బారావును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామీణప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ నిరోధక చట్టం దుర్వినియోగం అవుతోందని చెప్పారు. పలువురు రాజకీయ స్వార్థం కోసం వినియోగించడంతో సమస్య వస్తోందన్నారు. అధికారులు, స్వచ్ఛందసంస్థలు కలిసి ఈ చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

పెనుమూరు: మండలకేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. తిరుపతి మారుతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందని వైద్యుడు మారుతీకృష్ణ తెలిపారు. ఇందులో అన్నిరకాల శ్వాసకోశ, ఎముకలు, స్త్రీల సంబంధిత, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థుల నైపుణ్యాలను పెంచండి: ఎంఈవో

పెనుమూరు: విద్యార్థుల నైపుణ్యాలను పెంచేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని ఎంఈవో ప్రేమలత కోరారు. సోమవారం స్థానిక సీఆర్సీలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు, గణితం, సైన్సు సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

అపరిష్కృత సమస్యలు పరిష్కరించండి

ఓరియన్ ఫ్యాక్టరీ వద్ద కార్మికుల ధర్నా


కార్మికుల నిరసన

గుడిపాల: అపరిష్కృత సమస్యల పరిష్కరించాలంటూ మండలంలోని ఓరియన్ ఫ్యాక్టరీ కార్మికులు ధర్నా చేశారు. సోమవారం బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఏళ్లవుతున్నా ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికుల జీతాలను పెంచడం లేదని వాపోయారు. ప్రతినెలా సక్రమంగా వేతనం ఇవ్వడం లేదనీ, బోనస్‌ల జాడ కూడా లేదన్నారు. కార్మికులను క్రమబద్ధీకరించడంలో యాజమాన్యం మోసం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ నేత చైతన్య, పలుసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	టాయిలెట్
గురునాథ	పిడా
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	పొడవాగ ఎన్ మనసు తంగం
ఆనంద్	రాక్షసి

పాకాల హైస్కూల్‌కు రూ.లక్ష విరాళం

పాకాల: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి పెద్దగోర్పాడుకు చెందిన సూరినేని దామోదర నాయుడు రూ.లక్ష విరాళంగా అందించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దామోదర నాయుడు మాట్లాడుతూ 1988-89లో పాఠశాలలో ఎస్ఎస్ఎల్సీ చదివి, ప్రస్తుతం బెంగుళూరులో బిల్డరుగా స్థిరపడినట్లు గుర్తుచేశారు. తాను చదివిన పాఠశాల వందేళ్ల పండుగ ను ఘనంగా నిర్వహించడానికి తన వంతు విరాళం అందజేశానని చెప్పారు. భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా శతాబ్ది ఉత్సవాలను నిర్వహించడానికి పూర్వ విద్యార్థులు, ప్రముఖులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, కార్యదర్శి పి.రాజేంద్ర నాయుడు, ట్రెజరర్ దరియాచంద్, సభ్యులు ఆలం శ్రీనివాసులు నాయుడు, ఎం.నారాయణరెడ్డి, జ్యోతీశ్వరరెడ్డి, దేశప్ప నాయుడు, కుప్పుస్వామి నాయుడు, హెచ్ఎం కె.చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


రూ.లక్ష విరాళం అందజేస్తున్న సూరినేని దామోదర నాయుడు

విజయా డెయిరీని తెరవాల్సిందే!


ఈదల దీక్ష

చిత్తూరు సిటీ: పలువురి స్వార్థంతో మూతబడిన చిత్తూరు విజయా డెయిరీని ప్రభుత్వం పునఃప్రారంభించేంత వరకు ఆందోళన ఆపేదిలేదని జిల్లా పాడి రైతు సంఘం నేత ఈదల వెంకటాచలం నాయుడు తేల్చిచెప్పారు. విజయా డెయిరీని తెరవాలని కోరుతూ సోమవారం ఆయన డెయిరీ వ్యవస్థాపకుడు ఎన్పీ వీరరాఘవులు విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఈదల మాట్లాడుతూ డెయిరీ తెరవాలని కోరుతూ పదేళ్లగా చెప్పులు ధరించకుండా, చొక్కా లేకుండా నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే అధికార, ప్రతిపక్షపార్టీ నేతలు ఈ విషయమై నోరు మెదపక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇదేం పరిశుభ్రత?



గిరింపేట సబ్‌జైలువీధిలో ఉన్న మురుగు కాలువల దుస్థితి ఇదీ

చిత్తూరు రూరల్: నగరంలోని పలుప్రాంతాలు మురికి కూపాలుగా మారాయి. నగరపాలక సంస్థ నిర్లక్ష్యంతో పారిశుధ్య నిర్వహణ కొరవడింది. దీంతో శివారుప్రాంతాలతో పాటు నగర నడిబొడ్డున ఉన్న కాలనీలు దుర్గంధపూరితంగా మారిపోయాయి. గిరింపేట సబ్‌జైలువీధిలో మురుగుకాలువలు లేవు. దీంతో వర్షాలొస్తే మురికినీరు వీధుల్లో నిలిచిపోతోంది. కాలనీని ఆనుకొని పెద్ద కాలువను నిర్మించినా పర్యవేక్షణ లేక పూడిపోయింది. నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడడంతో మురుగునీరంతా రోడ్డుపైనే పారుతోంది. రాత్రపగలనక దోమల బెడదతో స్థానికులు పాట్లు పడుతున్నారు. ఫాగింగ్ చేయాల్సిన నగరపాలక అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే చిన్నారులు జ్వరాలతో చికిత్సలు పొందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సబ్‌జైల్ వీధివాసుల పాట్లు తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక గంగనపల్లె వంతు


గంగనపల్లె రోడ్డు విస్తరణకు మార్కింగ్ వేస్తున్న అధికారులు

చిత్తూరు రూరల్: నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నగర పాలక యంత్రాంగం రోడ్డు విస్తరణ పనులు, ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే సంతపేట, కలెక్టర్ బంగ్లా రోడ్డులో ఆక్రమణల తొలగించిన విషయం విదితమే. ప్రస్తుతం గంగనపల్లె రోడ్డుపై అధికారులు దృష్టి సారించారు. పలమనేరు రోడ్డు, వేలూరు మార్గంలో నిత్యం అధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఆర్టీసీ డిపో రోడ్డు, గంగనపల్లె రోడ్డు మీదుగానే క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళాల్సి వస్తోంది. దీంతో కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం ఆదేశాలతో సోమవారం టీపీవో నాగేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది దర్గా నుంచి గంగనపల్లె చింతచెట్టు వరకు ఉన్న రోడ్డును 60 మేర విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగా మార్కింగ్ వేసి, మురుగుకాల్వలపై ఆక్రమణలను తొలగించారు.

ఇంటి స్థలాలను పరిశీలించిన జేసీ


అధికారులతో చర్చిస్తున్న జేసీ

చిత్తూరు అర్బన్: నగర పరిధిలోని వైఎస్సార్ నగర్‌లో సోమవారం రాత్రి జాయింట్ కలెక్టర్ పీఎస్ గిరీషా తదితరులు పర్యటించారు. హౌస్ ఫర్ ఆల్ పథకం కింద పేదలకు కేటాయించిన ఇళ్లస్థలాలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు అధికంగా ఉండడంతో రెవిన్యూ అధికారుల సూచనల మేరకు జేసీ అక్కడికి వెళ్లారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, ఆర్డీవో కోదండరామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎక్సైజ్ వాహనాల వేలం

చిత్తూరు క్రైం: ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన పలు వాహనాలను బుధవారం వేలం వేయనున్నట్లు అర్బన్ ఎక్సైజ్ సీఐ మురళికిషోర్ తెలిపారు. చిత్తూరు అర్బన్ సర్కిల్ పరిధిలో పలు కేసుల్లో 47 వాహనాలు పట్టుబడినట్లు చెప్పారు. వీటిని పూతలపట్టు సమీపంలోని ఒడ్డేపల్లె మద్యం డిపోలో బుధవారం వేలం వేస్తామన్నారు. ఆసక్తి కలిగిన టెండరుదారులు వేలం పాటల్లో పాల్గొనాలనీ, ఇతర వివరాలకు నెం.9440902530ను సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న గోపీరాయల్

చిత్తూరు క్రైం: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, పూర్వ వైభవం తెస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపీరాయల్ చెప్పారు. సోమవారం నగర ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని నియోజకవర్గాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేశామనీ, బ్లాక్ రిటర్నింగ్ ఆఫీసర్స్(బీఆర్‌వో)ను నియమించడం జరిగిందన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో బూత్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, ఈసీ మెంబర్లను ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కమిటీలు కృషి చేయాలని కోరారు. నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ, వైసీపీలు డబ్బులు పంచుతూ ఓటర్లను మభ్యపెడుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టికారాం, రెడ్డిగుంట కిషోర్, పోలయ్య, బుల్లెట్ రవి, అక్బర్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రూ.3.60 కోట్ల లబ్ధి


షేర్ సర్టిఫికెట్లతో హనుమంతరావు

చిత్తూరు కలెక్టరేట్: బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పలు పథకాల కింద రూ.3.60 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు ఆ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సి.హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం జరిగిన స్థానిక సమావేశంలో ఆయన సీసీ మధుకుమార్‌శర్మతో కలసి 75 మంది బ్రాహ్మణులకు ఒక్కోటి రూ.500 విలువైన షేర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ... గాయత్రి, భారతి, చాణక్య, కశ్యప, గరుడ పథకాల కింద జిల్లాలో 1544 మంది లబ్ధి పొందినట్లు గుర్తుచేశారు. సంస్థ సభ్యుల ఆర్థికాభివృద్ధికి రూ.40 కోట్లతో క్రెడిట్ కో-ఆపరేటివ్ సంస్థ నెలకొల్పినట్లు చెప్పారు. దీనికి సంబంధించి షేర్ల ప్రకటనతో జిల్లాలో 2500 మంది సభ్యులు చేరారన్నారు. విదేశీ విద్య కోసం బ్రాహ్మణ కుటుంబాల పిల్లలకు రుణాలిస్తున్నామనీ, సెప్టెంబర్ 31లోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో కె.శ్రీధరన్, పి.ఎస్.మూర్తి, ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవరోజుకు గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె


సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్న జ్ఞానేంద్రరెడ్డి

చిత్తూరు కలెక్టరేట్: అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె సోమవారంతో ఐదోరోజుకు చేరుకుంది. ఈ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలకు తీవ్ర విఘాతం ఏర్పడింది. దీంతో పోస్టాఫీసుల నుంచి నగదు డ్రా, సేవింగ్స్ ఖాతా చెల్లింపులకు అవకాశం లేక ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి కూలీలకు బిల్లులు అందడం లేదు. సోమవారం నగర తపాలా ప్రధాన కార్యాలయం వద్ద డాక్ సేవక్‌లు సమ్మె చేస్తున్న దీక్షా శిబిరాన్ని పలుసంఘాల నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయతో చర్చించి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్‌సేవక్‌ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణస్వామి, జి.రామమూర్తి, నాయకులు షరీఫ్, అలీఖాన్, మురళి, గోపాలయ్య, జయకుమార్, సురేష్, గురుస్వామి, దీప తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషి చేయండి

జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి


అటెండర్లకు యూనిఫాం పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి

చిత్తూరు కల్చరల్: పనిలో స్పీడ్ చూపుతున్న సీఎం చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకొని, జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి పిలుపునిచ్చారు. సోమవారం జడ్పీ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పరంగా జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండాలన్నారు. ప్రజలు, ఉద్యోగులు సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం టీడీపీ ఒక్కటే అన్నారు. జడ్పీ ఉద్యోగుల నియామకం, పదోన్నతుల ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు పది మంది సూపరింటెండెంట్లు, ఎంపీడీవోలు, 9 మంది సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్లుగా పదోన్నతులు కల్పించినట్లు గుర్తుచేశారు. అనంతరం ఆమె అటెండర్లకు యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ ఇన్‌చార్జి సీఈవో రవికుమార్, సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, పీఆర్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఆనంద్‌రెడ్డి

చిత్తూరు కల్చరల్: నేటి పోటీ ప్రపంచంలో యువత అన్ని రంగాల్లో రాణించాలని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారంసాయంత్రం నగర పీవీకేఎన్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగే సమయంలో బాధితులకు సాయం అందించడానికి వలంటీర్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనం-మనం, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను గ్రామీణస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు సుజన, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కాంట్రాక్టు కార్మికుల నిరసన


సమ్మె నోటీసు అందజేస్తున్న కాంట్రాక్టు కార్మిక సంఘ నేతలు

చిత్తూరు టౌన్: ఐదునెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ బుధవారం నుంచి నగర ప్రభుత్వాస్పత్రి కాంట్రాక్టు కార్మికులు నిరసన చేపట్టనున్నారు. దీనికి సంబంధించి సోమవారం ఆస్పత్రి ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ పాల్‌రవికుమార్‌ను సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘం నగరాధ్యక్షుడు చంద్ర, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వాస్పత్రిలో 70 మంది కార్మికులు కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది మార్చి నుంచి జూలై వరకు వేతనాలందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. పలురకాల ఆందోళన చేపట్టినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దీంతో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక కార్మిక కుటుంబాలు వీధినపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నుంచి సెప్టెంబర్ 4వతేదీ వరకు ఆస్పత్రి వద్ద గంట పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించకపోతే 5వతేదీ నుంచి ఆస్పత్రి ఎదుటే ఆమరణ నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు.

నీవానదిలో ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాలి


అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

● కలెక్టరేట్‌లో బారులు తీరిన అర్జీదారులు
● న్యాయం చేస్తామని 'మీకోసం'లో కలెక్టర్ హామీ

చిత్తూరు రూరల్: అక్రమ ఇసుక తవ్వకాల నుంచి నీవానదిని కాపాడాలని కొందరు.. ఉపాధి కల్పించాలని మరికొందరు.. ఇలా పలురకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వందలాది మంది బారులు తీరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన 'మీకోసం'లో కలెక్టర్ ప్రద్యుమ్న, జేసీ గిరీషా, జేసీ-2 చంద్రమౌళిని కలసి వినతిపత్రాలను అందజేశారు. దీంతో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామంటూ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులకు అందిన అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

● అక్రమ ఇసుక తవ్వకాలతో నీవానది అడుగంటిపోతోందని గంగాధరనెల్లూరు మండలం నందలూరు పంచాయతీ ఎగువకాల్వ రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు పలుచోట్ల బోర్లు వేసి చిత్తూరు కార్పొరేషనX , వెంకటాపురం, నందలూరుకు నీటి సరఫరా చేస్తోందని చెప్పారు. అయితే ఏడాదికాలంగా అక్రమ ఇసుక తవ్వకాలతో నీవానదిలో భూగర్భజలాలు అడుగంటిపోయాయని వాపోయారు. దీంతో సమీప బోరుబావులు ఎండి పంటల సాగుకు ఇబ్బంది ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

● తమను విధుల్లోకి తీసుకోవాలని పలువురు పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు కోరారు. 2012-13లో ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాయింగ్, వర్క్ ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ తదితర విద్యా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంగా ప్రభుత్వం పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించిందన్నారు. అయితే ఎస్ఎస్ఏ నుంచి ఉత్తర్వులు రానందున మీ అవసరం లేదంటూ 2016లో ఎంఈవోలు తేల్చి చెప్పారన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 120 మంది ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నామనీ, తమను ఆదుకోవాలని విన్నవించారు.

● పెనుమూరు మండలం మడియారంపల్లెకు చెందిన బాలయ్య ఇంటిని కూల్చిన అగ్రకులస్థులపై చర్యలు తీసుకోవాలని రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు అక్కినపల్లె లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు బీఎన్ ప్రకాష్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ.. అధికారులు బాధితుడికి న్యాయం చేయకుంటే ఆమరణ దీక్ష చేస్తామని హెచ్చరించారు.

● ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదంటూ రాష్ట్ర ఆదివాసి సంఘాల జాయింట్ వర్కింగ్ కమిటీ(జేడబ్ల్యూసీ) నేత చందమామల కోటయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా జరిగింది.

● తాగునీటి సమస్య పరిష్కరించాలని చిత్తూరు 15వ డివిజన్ పరిధిలోని వళ్ళప్పనగర్ వాసులు కోరారు. స్థానిక బోరు మరమ్మతులకు గురై నెలలుగడస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

● ఇళ్ల నడుమ హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ నిర్మాణంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుడిపాల మండలం అరుంధతిపురం గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.

● మద్యం షాపును తొలగించాలని గంగాధరనెల్లూరు మండలం ఎల్లమరాజుపల్లె మహిళలు డిమాండ్ చేశారు. దండుమారెమ్మ ఆలయం, మహిళా సమాఖ్య భవన సమీపంలో దుకాణం ఉండడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.


ఇసుక అక్రమరవాణాపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఎగువకాల్వ రైతులు

కళల పరిరక్షణకు పాటుపడాలి


శిల్పాలు చెక్కే రాళ్ళకు పూజలు

గుడుపల్లె : ప్రపంచీకరణ నేపథ్యంలో అంతరించిపోతున్న శిల్పకళల పరిరక్షణకు పాటుపడాలని కర్ణాటక శిల్ప కళ అకాడమీ చైర్మనX ఋుకళాచార్ పేర్కొన్నారు. ద్రావిడ ఎమినో భవనంలో శిలా శిల్పకళ శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం శిల్ప కళాకారులను ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. శాసన సభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో అద్భుతమైన శిలా సంపద అమరావతిలో ఉందని, ఈ శిల్ప సంపద పరిర క్షణ కోసం ప్రభుత్వం మ్యూజియం ఏర్పాటు చేసి కాపాడు తుందన్నారు. వీసీ సత్యనారాయణ మాట్లాడుతూ 16 రోజుల పాటు జరిగే శిలాశిల్ప కళల శిబిరంలో 21 మంది శిల్ప కళాకారులు వివిధ రకాలైన 10 శిల్పాలను తయారు చేస్తారన్నారు. బెంగుళూరు విశ్వ విద్యాలయం కన్నడ శాఖ ఆచార్యులు గంగాధరయ్య మాట్లాడుతూ కళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటే బాగుంటుందన్నారు. రిజిస్ట్రార్ తిరుపతిరావు,భాషా విభాగాల డీనX శారద మాట్లాడుతూ వర్క్‌షాపు కోసం కర్ణాటక ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు.

రామసముద్రం యలక్కాయలకు భలే గిరాకీ


బస్తాలకు లోడ్ చేస్తున్న యలక్కాయలు

రామసముద్రం: వినాయక చవితికి రామసము ద్రం మండలం నుంచి వందలాది బస్తాల యలక్కాయలు తరలుతున్నాయి. లంబోదరుడికి ప్రీతిపాత్రమైన యలక్కాయ, జామకాయ, బిల్వపత్రి, మామిడి, పలు రకాల పుష్పాలను పూజలకు వినియోగిస్తుంటారు. రామసముద్రం మండలంలో యలకచెట్లు అధికంగా ఉండడంతో వ్యాపారులు ఇక్కడి ఎలక్కాయలను ఇతర రాష్ట్రాలకు తీసుకెళుతుంటారు. ఇక్కడ వాతావరణానికి కాయలు పెద్దవిగా ఉండటంతో మంచి గిరాకీ ఏర్పడింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పట్టణాలకు తరలుతున్నాయి. పెద్దపంజాణి మండలానికి చెందిన అష్రఫ్ రామసముద్రం మండలంలోని పలు గ్రామాల్లో చెట్టును రూ.2 నుంచి రూ.3వేలకు కొనుగోలు చేశాడు. వినాయక చవితి పండుగ దగ్గర పడడంతో 20 మంది కూలీలను ఏర్పాటు చేసుకుని కాయలు కోయించి బస్తాల్లో టెంపో ద్వారా చైన్నై మార్కెట్‌కు తరలించారు. యలక్కాయలను మూడు రోజుల్లోపు విక్రయించకపోతే పెట్టుబడి పోతుందంటున్నాడీయన. చెన్నై మార్కెట్‌లో వంద కిలోల బస్తా రూ. 500 నుంచి రూ.600 వరకు పలుకుతుందని,బస్తా కాయలకు రూ.250నుంచి రూ.350 ఖర్చు వస్తోందని చెబుతున్నాడు.

వ్యవసాయం వేస్ట్... వడ్డీలే బెస్ట్


తహసీల్దారు వద్ద గోడును వెళ్లబోసుకుంటున్న రైతులు

రైతులకు తహసీల్దార్ సలహా

తొట్టంబేడు: తమ సమస్యలను మండల అధికారికి చెప్పుకుందామని వచ్చిన రైతులకు చేదు అనుభవం ఎదురైంది.రైతుల కథనం మేరకు....తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయానికి కల్లిపూడి, తాటిపర్తి, మల్లిగుంట గ్రామాలకు చెందిన దళిత రైతులు సోమవారం గ్రీవెనXన్డే సందర్భంగా వచ్చారు. తమ గ్రామాల పరిధిలో భూములను పరిశ్రమలకు ప్రభుత్వం తీసుకోవడం వల్ల బతుకులు వీధిన పడుతున్నాయంటూ తహసీల్దారు యుగంధర్‌కు వినతిపత్రాలు అందించారు. దీనిపై తహసీల్దారు మాట్లాడుతూ వ్యవసాయం చేయడం వల్ల ఏమి లాభం వస్తుంది... అదే భూములను పరిశ్రమలకు ఇస్తే ప్రభుత్వం డబ్బు చెల్లిస్తుందని, దాన్ని వడ్డీలకు ఇస్తే ఎంతో ఆదాయం సంపాదించవచ్చని సమాధానం చెప్పారు. దీంతో రైతులు హతాశులై వెనుదిరిగారు. న్యాయం కోసం వస్తే ఇలాంటి సలహాలు ఇస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

తిరుపతి స్కావెంజర్స్ కాలనీకి 'స్టేటస్‌కో'

ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

తిరుపతి నగరం: తిరుపతి స్కావెంజర్స్ కాలనీగా గుర్తింపు కలిగిన ఎస్టీకాలనీలో అపార్ట్‌మెంట్ నిర్మాణ పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. బలవంతంగా కాలనీ వాసులను ఖాళీ చేయించవద్దని నాల్గవ జిల్లా కోర్టు న్యాయమూర్తి రాంగోపాల్ ఇటీవల నగరపాలక సంస్థ కమిషనర్‌కు నోటీసులు జారీ చేయగా.. తాజాగా కాలనీలో యథాతథ స్థితిని కొనసాగించాల్సిందిగా హైకోర్టు ఆదేశించింది. మరోవైపు ఎస్టీకాలనీలో అపార్ట్‌మెంట్ తరహా నిర్మాణాలను ఆక్షేపిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు చిరంజీవి లేఖను రాశారు. తాను తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాలనీని అభివృద్ధి చేశామని, నగరం మధ్యలో కాలనీ ఉండటం ప్రభుత్వానికి ఇష్టం లేనట్టుందని చిరంజీవి ఘాటుగా లేఖలో పేర్కొన్నారు. ఈ వరుస పరిణామాలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. కాలనీలో బహుళ అంతస్తుల నిర్మాణానికి ఏడాది నుంచే ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఐదెకరాల విస్తీర్ణంతో నగర నడిబొడ్డున కాలనీ విస్తరించి ఉంది. 5.36 ఎకరాల స్థలం తిరుపతి నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల అనుభవంలో ఉంది. సుమారు 324 మంది కాలనీలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది.

అపార్టుమెంట్ల నిర్మాణంతో విస్తృత ప్రయోజనాలు ఉంటాయన్నది ప్రభుత్వ భావన: స్మార్ట్‌సిటీ మిషన్‌కు ఎంపికైన తిరుపతిలో ముంబై తరహాలో అపార్ట్‌మెంట్లను నిర్మిస్తే విస్తృత ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వ భావిస్తోంది. కానీ కాలనీ ప్రజల ఆలోచనలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. అపార్ట్‌మెంట్ నిర్మాణం కంటే ఇండిపెండెంట్ హౌస్‌గా ఉంచాలని కాలనీలో చాలామంది ఆశించారు. స్థానికుల ఆలోచనల్లో మార్పు రావాలంటూ రాష్ట్ర మంత్రి నారాయణ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ప్రజలను ఒప్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగినా.. ఈ అంశం కొందరికి మోదంగా.. మరికొందరికి ఖేదంగా మిగిలిపోయింది. ఈ క్రమంలో ప్రభుత్వం కొద్దిపాటి సవరణలతో అడుగు ముందుకేసింది. రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. తొలి దశలో ఒక అపార్ట్‌మెంట్‌ను నిర్మించి విశ్వాసం కల్పిస్తే.. మలి విడత రెండో అపార్ట్‌మెంట్‌ను నిర్మించాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఇందులో భాగంగా రెండున్నర ఎకరాల విస్తీర్ణంపై తొలుత దృష్టి పెట్టింది. ఈ పరిధిలో 265 కుటుంబాలున్నట్టు గుర్తించి, వారితో పలు దఫాలుగా చర్చించింది. 157 మంది సానుకూలంగా స్పందిస్తూ నివాసాలను ఖాళీ చేయడానికి అంగీకరించినట్టు కమిషనర్ హరికిరణ్ స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం స్కావెంజర్స్‌కాలనీకి స్టేటస్‌కో విధిస్తూ హైకోర్టు ఆదేశించిందని సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. కాగా, ఖాళీ చేసిన వారి అనుమతితో ఆయా గృహాలనే కూల్చివేస్తున్నామే తప్ప.. బలవంతంగా ఎవరినీ ఖాళీ చేయించ లేదన్నారు. హైకోర్టు ఉత్తర్వులు వచ్చే సమయానికి ఖాళీ చేసిన 16 గృహాలను కూల్చినట్టు పేర్కొన్నారు. కాగా, మిగిలిన వారంతా వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగుతున్నట్టు తెలుస్తోంది. ప్రతిపక్షాల మద్దతు ప్రకటించిన కారణంగా బలంగానే ఉద్యమాలు కొనసాగుతున్నాయి. అధికారులు కాలనీలో విద్యుత్ సరఫరా, నీటి సరఫరాను బంద్ చేస్తున్నట్టు కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

రాజకీయం చేయడం తగదు : ఎమ్మెల్యే సుగుణ

తిరుపతి (భవానీనగర్): 'మురికివాడల్లో నివసించేవారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే స్కావెంజర్స్ కాలనీ వాసులకు బహుళ అంతస్తుల భవనం నిర్మించ తలపెట్టారు' అని సోమవారం ఎమ్మెల్యే సుగుణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనవసరంగా కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం.. రాజకీయం చేస్తూ స్కావెంజర్స్ కాలనీ వాసులను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని.. నగరం నడిబొడ్డున అత్యాధునిక సౌకర్యాలతో పేదల నివాస ప్రాంతాలను తీర్చిదిద్దడం కోసమే పనిచేస్తోందన్నారు.


సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రదర్శన

స్కావెంజర్స్ కాలనీలో ఆందోళన

తిరుపతి నగరం: స్కావెంజర్స్ కాలనీలో సోమవారంకూడా స్థానికులు ఆందోళన నిర్వహించారు. తమ ఇళ్లను బలవంతంగా ఖాళీ చేయించవద్దంటూ బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ ఇళ్లను తమకే ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్షాలు ఆందోళనకారులకు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను తప్పుబట్టారు. ఓవైపు న్యాయస్థానాలు ఆదేశిస్తున్నా కూడా మున్సిపల్ అధికారులు బేఖాతరు చేయడం బాధాకరమన్నారు. వెంటనే కాలనీలో ప్రశాంత వాతావరణాన్ని తీసుకురావాలని, ప్రజల మనోభావాలను కాదని వ్యవహరించవద్దన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మురళి, కాంగ్రెస్ నాయకులు శ్రీదేవి పాల్గొన్నారు.


స్కావెంజర్స్ కాలనీలో ధర్నా చేస్తున్న స్థానికులు

మొక్కజొన్నకు మోదం...

టమోటాకు ఖేదం !



వర్షానికి దెబ్బతిన్న టమోటా పంట

● వర్షాలతో టమోటాకు తెగుళ్లు
● భారీగా తగ్గనున్న దిగుబడి

పెద్దతిప్పసముద్రం: పడమటి మండలాల్లో 15 రోజులుగా కురుస్తున్న వర్షాలకు టమోటా పంట బాగా దెబ్బతింది. పూత, పిందె దశలో ఉన్న చోట పంట తెగుళ్ల బారిన పడడమే కాక తేమ శాతం ఎక్కువ కావడంతో ఎదుగుదల లోపించింది. పూత రాలిపోయి పిందెలకు మచ్చ ఏర్పడింది. మచ్చ ఉన్న కాయలు మార్కెట్‌లో అమ్ముడు బోవు. ఇక కోతలు మొదలైన పంటల్లో ఆకులు మాడిపోయి చెట్లు అవసాన దశకు చేరుకున్నాయి. దీంతో దిగుబడి భారీగా తగ్గిపోయే ప్రమాదం ఏర్పడింది. ధర ఆశాజనకంగా ఉన్న సమయంలో వరుసగా కురిసిన వర్షం దెబ్బతీసిందని టమోటా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కాగా వేరుశనగ, మొక్కజొన్న పంటలు వర్షానికి కళకళలాడుతున్నాయి. వేరుశనగ రైతులకు వర్షం ఆనందాన్ని ఇస్తోంటే టమోటా రైతులకు ఆవేదన మిగిల్చింది.

42 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్ : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో జిల్లావ్యాప్తంగా 42 మండలాల్లో మోస్తరు వర్షాలు కురిసాయి. కాగా, ఈనెల సాధారణ వర్షపాతం 117.4 మి.మీ. ఉండగా, ఇప్పటి వరకు 126.2 మి.మీ. నమోదవడం విశేషం. గడచిన 24 గంటల్లో అత్యధికంగా కార్వేటినగరం మండలంలో 33.8 మి.మీ., అత్యల్పంగా వెదురుకుప్పం మండలంలో 0.6 మి.మీ., పెద్దమండ్యంలో 2.6, తంబళ్లపల్లెలో 7.4, పీటీఎంలో 6.2, గుర్రంకొండలో 7.8, కలకడలో 4.6, కేవీపల్లెలో 12, ఎర్రావారిపాళెంలో 18.2, తిరుపతి అర్బన్‌లో 29.2, రేణిగుంటలో 24.6, ఏర్పేడులో 22.6, శ్రీకాళహస్తిలో 12, తొట్టంబేడులో 25.2, బి.ఎన్.కండ్రిగలో 4.2, వరదయ్యపాళెంలో 14.8, సత్యవేడులో 8.8, నాగలాపురంలో 3.4, పిచ్చాటూరులో 25.6, విజయపురంలో 17.4, నింద్రలో 22.4, నారాయణవనంలో 4.6, వడమాలపేటలో 7.2, తిరుపతి రూరల్‌లో 19.4, రామచంద్రాపురంలో 11.8, చంద్రగిరిలో 15.8, చిన్నగొట్టిగల్లులో 3.6, రొంపిచెర్లలో 2.2, మదనపల్లెలో 5, వెదురుకుప్పంలో 0.6, పుత్తూరులో 7.6, నగరిలో 33.8, కార్వేటినగరంలో 6.4, శ్రీరంగరాజపురంలో 5.6, పాలసముద్రంలో 6.3, తవణంపల్లెలో 5.4, చిత్తూరులో 15, గుడిపాలలో 6.2, యాదమరిలో 9.4, బంగారుపాళ్యంలో 6.2, పలమనేరులో 4.2, వి.కోటలో 2.4, రామకుప్పంలో 2.8, శాంతిపురంలో 10.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.

పారిశ్రామికవాడల

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



కలెక్టర్‌తో చర్చిస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య

ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో పారిశ్రామికవాడల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన కలెక్టర్ ప్రద్యుమ్న, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఐ.ఎల్.రాయ్, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ బి.అనిల్‌కుమార్‌రెడ్డితో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీఐఐసీ చైర్మన్ తెలిపారు. ఇందుకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ తదితర మౌళిక వసతులను కల్పించాల్సి ఉందని సూచించారు. తొట్టంబేడు మండలం తాటిపర్తి వద్ద ఏర్పాటు చేసే సిరామిక్ పార్కు, తమిళనాడు రాష్ట్రం ఎన్నూరు నుంచి తాటిపర్తి వరకు నిర్మించే గ్యాస్‌లైన్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. అనంతరం జిల్లాలో ఒక్కోటి వందెకరాల్లో ఏర్పాటయ్యే 13 మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రిన్యూర్ (ఎంఎస్‌ఎంఈ) పార్కుల ఏర్పాటులో భూముల కేటాయింపు, గుండ్రాజుపల్లె పారిశ్రామికవాడకు నీటి సరఫరా తదితర అంశాలపై ఆయన చర్చించారు.

డయల్ యువర్ ఎస్పీకి 15 ఫిర్యాదులు

చిత్తూరు టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ రాధికకు మొత్తం 15 మంది ఫిర్యాదు చేశారు. ఇందులో ఎస్ఆర్‌పురం మండలం వెంకటాపురంలో నాటుసారా విక్రయాలు, కుటుంబ కలహాలు, భార్యభర్తల గొడవ, ట్రాఫిక్ సమస్య, బెల్టుషాపుల తొలగింపు తదితర సమస్యలున్నాయి. అనంతరం జరిగిన ఎస్పీ గ్రీవెన్స్‌సెల్‌కు పదిమంది వినతులను అందజేశారు. వీటిలో భూ తగాదాలు, దురాక్రమణ, కోర్టు కేసులున్నాయి. డయల్ యువర్ ఆఫీసర్ కార్యక్రమంలో ముగ్గురు పోలీసు సిబ్బంది ఇంక్రిమెంట్ల మంజూరులో జాప్యం జరుగుతోందని విన్నవించారు.

ఈ సందర్భంగా ఏఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లాలో బెల్టుషాపులు లేకుండా చూడాలనీ, అక్రమ మద్యం విక్రయాలు జరిపే దుకాణ యజమాని లైసెన్సులు రద్దు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించాలని పేర్కొన్నారు.

మంత్రిగారూ.. బ్రహ్మోత్సవాలకు రండి!



మంత్రితో కాణిపాక ఆలయ ఈవో పూర్ణచంద్రరావు తదితరులు

ఐరాల(కాణిపాకం): కాణిపాకం వరసిద్ధుడి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ఆలయ ఈవో పూర్ణ చంద్రరావు సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావును ఆహ్వానించారు. మంత్రిని ఆయన స్వగృహంలో కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఏడాదికంటే వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో రవీంద్రబాబు, వేదపండితులు పాల్గొన్నారు.

హాన్స్ ప్యాకెట్ల పట్టివేత



స్వాధీనం చేసుకున్న హాన్స్ ప్యాకెట్లు

తిరుపతి (అటవీశాఖ): నిషేధిత హాన్స్ ప్యాకెట్లను ఎర్రచందనం పెట్రోలింగ్ బృందం పట్టుకుంది. దుర్గసముద్రం రోడ్డులోని అక్కాయమ్మ గుడి సమీపంలో పెట్రోలింగ్ బృందం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ లగేజీ ఆటో అటుగా వచ్చింది. పరిశీలించగా.. అందులో దాదాపు రూ2.5లక్షల విలువైన హాన్స్ కంపెనీకి చెందిన చాప్ టొబాకో, ఖైనీ ప్యాకెట్లు ఉన్నట్టు గుర్తించారు. రాష్ట్రంలో నిషేధం ఉన్న వీటిని తన సొంత ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కొల్లగుంట గ్రామానికి చెందిన దడ్డు అజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని, నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. విచారించగా ముల్బాగల్‌లో కొనుగోలు చేసి తిరుపతి పరిసర ప్రాంతాల షాపులకు విక్రయిస్తున్నట్టు తేలింది. ఈవిషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు దృష్టికి తీసుకెళ్లగా జిల్లా ఆహార నియంత్రణాధికారికి సమాచారం ఇవ్వమని ఆదేశించారు ఏఆర్ఎస్ఐ లక్షణ్, కానిస్టేబుళ్లు మాగి, కనికరాజ, రవీంద్ర, డ్రైవర్ హరిలను ఐజీ అభినందించారు.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

పాయిజన్ ప్లాంట్స్

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్ ' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ గార్డెన్ లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్ లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానూభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రుగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు అద్దండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను

లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను

వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు


చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

మీ-సేవా అఫిషియల్ పోర్టల్



ఆండ్రాయిడ్ ఫోన్లు ఇప్పుడు చాలామందికి అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో రైతుల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌లను తయారు చేయించి సూచనలందజేస్తోంది. వర్ష సూచన నుంచి పంటలు పండేదాకా కావాల్సిన సమాచారం ఇప్పుడు రైతులకు యాప్‌ల ద్వారా ఉచితంగా లభిస్తోంది.



అన్నదాతల సేవలో...

రైతుల కోసం ప్రభుత్వ యాప్‌లు

మీ-భూమి పోర్టల్

రాష్ట్రప్రభుత్వం రూపొందించిన మీ-భూమి పోర్టల్ ద్వారా రైతులకు రెవెన్యూ పరమైన సమాచారం అందుబాటులో ఉంది. తమ భూములకు సంబంధించిన 1బీ, అడంగల్, ఎఫ్ఎంబీ చూసుకోవచ్చు. తమ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోయినట్లయితే చేసుకోవచ్చు. తమ ఖాతా నెంబర్ ఆన్ లైన్ లో ఉందో లేదో తెలుసుకోవడానికి మీ-సేవకు వెళ్లకుండా మీ-భూమి పోర్టల్‌లో నేరుగా రైతు చూసుకోవచ్చు. గూగుల్‌లో మీ-భూమి అని టైప్ చేస్తే పోర్టల్ ఓపెన్ అవుతుంది. 1బీ, అడంగల్, ఆధార్ అనుసంధానం, ఎఫ్ఎంబీ, గ్రామ పటం అనే సర్వీసులు వరుసగా కనిపిస్తాయి. వాటిలో 1బీ కావాలనుకుంటే 1బీపై క్లిక్ చేసి జిల్లా, మండలం, రెవెన్యూ గ్రామం, ఖాతా నెంబర్ ఎంచుకోవాలి. ఖాతా నెంబర్ కింద కనిపించే అంకెలను వాటి కింద ఉన్న బాక్సులో టైప్ చేసి సబ్‌మిట్ కొడితే మీ 1బీ ఓపెన్ అవుతుంది. అప్పుడు పట్టాదారు పాసుపుస్తకం మేరకు అన్ని సర్వే నెంబర్లు ఉన్నాయో లేదో, ఉంటే విస్తీర్ణం సరిపోయిందో లేదో చూసుకోవచ్చు.



ప్లాంటిక్స్ యాప్ ప్రారంభోత్సవం

పంట పరిరక్షణకు ప్లాంటిక్స్ యాప్

రైతులు ఆధునిక పరిజ్ఞానంతో తమ పంటను కాపాడుకునేందుకు వీలుగా ప్రభుత్వం ప్లాంటిక్ యాప్‌ను రూపొందించింది.జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద సెమీ ఆరిడ్ ట్రాఫిక్ (ఐసీఆర్ఐఎస్ఏటీ), ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ యాప్‌ను రూపొందించాయి.డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఐసీఆర్ఐఎస్ఏటీ.ఓఆర్‌జి వెబ్‌సైట్ ద్వారా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. దెబ్బతిన్న పంటల ఫొటోలను తీసి ఈ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. ఆ ఫొటోలను పరిశీలించిన శాస్త్రవేత్తలు సలహాలు, జాగ్రత్తలపై రైతుల మొబైల్‌కు ఎస్ఎంఎస్ పంపుతారు. మొబైల్ వినియోగించిన లోకేషన్ ను జీపీఎస్ ద్వారా గుర్తించి అక్కడి వాతావరణం, భూమి స్థితిగతులను వివరిస్తారు. 30రకాల పంటలకు సంబంధించి 170రోగాలపై ఇప్పటి దాకా పరిశోధించి సలహాలు ఇచ్చారు. అన్ని భాషలలోనూ ఈ యాప్ అందుబాటులో ఉంటుంది.

కిసాన్ సువిధా యాప్

వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్ధకశాఖలకు సంబంధించిన పథకాలు, ప్రయోజనాలను కిసాన్ సువిధా యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. సమస్యలకు సలహాలు పొందవచ్చు.

ఈ-వ్యవసాయం యాప్

పంటల యాజమాన్యం, అంతర పంటలు, శ్రీవరి సాగు, సమగ్ర సస్యరక్షణ, సేంద్రియ వ్యవసాయం, యాంత్రీకరణ, సాయిల్‌హెల్త్, మార్కెట్ ధరలు, వాతావరణంతో పాటు, వ్యవసాయ అనుబంధ శాఖల వివరాలు, రైతులకు ఉన్న ప్రయోజనాలు ఈ-వ్యవసాయం యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

మీ-సేవ అఫిషియల్ పోర్టల్

ప్రజావసరాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ-సేవా కేంద్రాల్లో పలు రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం, 1బీ, అడంగల్, ఎఫ్ఎంబీ, బర్త్,డెత్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన ఈసీ, నకలు, తదితర 140రకాల సేవలు నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చు. దీనికి సంబంధించిన మీ-సేవా అఫిషియల్ పోర్టల్ మొబైల్‌ఫోన్ లో అందుబాటులోకి తెచ్చుకోవచ్చు. ఏపీ మీ-సేవా అని టైప్ చేస్తే వెబ్‌సైట్ ఓపెన్ అవుతుంది. మీ-సేవలో మనం దరఖాస్తు చేసుకుని ఉంటే సంబంధిత ట్రాన్సాక్షన్ ఐడీని టైప్ చేసి అప్లికేషన్ స్టేషన్ ను, అప్రూవల్ అయి ఉంటే సర్టిఫికెట్‌ను చూడవచ్చు. మీ-సేవలో అందే సేవలకు దరఖాస్తు ఫారాన్ని, మీ-సేవా కేంద్రాల వివరాలు, కొత్త కేంద్రాలకు దరఖాస్తులు కూడా చేసుకోవచ్చు.

-పెద్దతిప్పసముద్రం

ఈపీడీఎస్



ఈపీడీఎస్‌లో పౌరసరఫరాలు

ఈపీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం) ద్వారా పౌర సరఫరాల శాఖకు చెందిన సమాచారం కనుకోవచ్చు. మన కుటుంబ సమాచారంతో పాటు బంధు మిత్రుల వివరాలన్నీ చూడవచ్చు. మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉన్న రేషన్ కార్డుల సంఖ్య నెల వారీ నిత్యావసరాల పంపిణీ వివరాలు తెలుస్తాయి. రేషన్ కార్డులకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాలు, ఫొటో, ఆధార్ అనుసంధానంపై తెలుసుకోవచ్చు. ఆధార్‌నెంబర్‌తో రేషన్ కార్డు నెంబర్‌ను కొనుక్కోవచ్చు. తమ రేషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. కొత్త కార్డులకు దరఖాస్తు చేసి ఉంటే అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవచ్చు.



మీ-భూమి పోర్టల్

కైజాలాతో కనెక్ట్ విత్ సీఎం

వాట్సస్ ఎస్ఎంఎస్‌ల కంటే మెరుగైన పద్ధతిలో మైక్రోసాఫ్ట్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం కైజాలా యాప్‌ను రూపొందించింది. కృష్ణా పుష్కరాల సందర్భంగా కైజాలా ప్రయోగం విజయవంతం కావడంతో ఇప్పుడు దీనిని రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి కైజాలా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ నెంబర్‌కు ధ్రువీకరణ ఎస్ఎంఎస్ వస్తుంది. ఏపీ సీఎం కనెక్ట్ అనే ఫీచర్‌ను ఎంచుకుంటే సీఎం అడిగిన ప్రశ్నలు ఓపెన్ అవుతాయి. వాటిపై మన అభిప్రాయాలను తెలుపవచ్చు. మనం స్వయంగానూ ఏదైనా ప్రభుత్వపరమైన సమస్య ఉన్నట్లు భావిస్తే సీఎంను ఎస్ఎంఎస్ ద్వారా ప్రశ్నించవచ్చు. ఆ ఎస్ఎంఎస్ నేరు సీఎంకు చేరడం మీ అభిప్రాయం, మీ ఫిర్యాదు అందిందని సంబంధిత మొబైల్‌కు ఎస్ఎంఎస్ రిప్లై రావడం జరుగుతుంది. ఓ ప్రభుత్వ కార్యాలయంలో సమస్య ఉన్నట్లు భావిస్తే ఆ కార్యాలయం నుంచే ఎస్ఎంఎస్ పంపాలి. మీ ఎస్ఎంఎస్‌ను బట్టి మీరున్న లోకేషన్ ను సైతం జీపీఎస్ ద్వారా గుర్తించినట్లు మీకు సమాచారం వస్తుంది.



కైజాలా యాప్

India's largest trade partner?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty



1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
● **కంటెంట్ ఆడిటర్**
ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ ఐ/ పిటిఐ/ యుఎన్ ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.
● **సీనియర్ మానిటర్**
ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.
● **మానిటర్**
ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్ / ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) మెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^{-3} T సి) 10^2 T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టీమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ధ్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) w = iRt బి) $w = i^2$ R/t
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) p = vi బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన -------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు					
1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) బి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డీఎంఇ

ఆంధ్రప్రదేశ్ లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్ / ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండీ)(అనాటమి)/ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పీహెచ్ డీ(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డీఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండీ(ఫిజియాలజీ)/ ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పీహెచ్ డీ)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండీ(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పీహెచ్ డీ(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పీహెచ్‌డీ ప్రోగ్రామ్**'నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటీ/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బీఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జీఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

28న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పలమనేరు : మున్సిపాలిటీ పరిధిలో వివిధ కార్పొరేషన రుణాల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 28న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రామచంద్రరావు తెలిపారు. గతంలో ఈ నెల 22న ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు నిర్ణయించినా బ్యాంకుల సమ్మె కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 28వ తేది ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్లతో పాటు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

వినాయక చవితి వేడుకలకు ఏర్పాట్లు



పలమనేరు : పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా భారీ ఎత్తున గణపతి విగ్రహాల ఏర్పాటులో యువకులు నిమగ్నమయ్యారు. ప్రతి ఏటా పట్టణంలో ప్రధాన కూడళ్లల్లోనూ, ప్రధాన వీధుల్లో, టెంపో స్టాండు వద్ద, ట్యాక్సీ స్టాండు వద్ద, మార్కెట్ కమిటీ వద్ద భారీ ఎత్తున వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో పోటీ పడి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నాలుగు రోజులు ముందుగానే పందిళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వర్షాలు కురుస్తుండడంతో వినాయక విగ్రహాలు తడిచి ముద్దవ్వకుండా పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇదే సమయంలో పోలీసులు కూడా విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ముందస్తు అనుమతి తీసుకోవాలని, విగ్రహాలు ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించే వారి ఆధార్ కార్డులు కూడా ఇవ్వాలని ఇప్పటికే పోలీసులు ప్రకటనలు చేశారు.

కార్మికుల సంక్షేమమే ఎన్ ఎంయూ ధ్యేయం



పలమనేరు : కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ పనిచేస్తోందని ఎన్ ఎంయూ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ బాబు పేర్కొన్నారు. సోమవారం ఆర్టీసీ డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆ యూనియన్ కార్మికులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పీఎస్ బాబు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా యాజమాన్యంతో నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు సాగించిందన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకతీతంగా కేవలం కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ రమణారావు, రీజనల్ ప్రెసిడెంట్ అర్జున్ రావుతో పాటు డిపో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రేపు విఘ్నేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

గంగవరం : మండలంలోని ఇందిరమ్మ నగర్‌లో ఈ నెల 23వ తేది బుధవారం విఘ్నేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 22వ తేది మంగళవారం గణపతి పూజ, నవగ్రహ పూజ, నవగ్రహ హోమం, గణపతి హోమం, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. 23వ తేది విఘ్నేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

వేతనాల పెంపుపై గెస్ట్ లెక్చరర్ల హర్షం

పలమనేరు : డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ప్రభుత్వం రెట్టింపు వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు జయరామ్, శ్రీనివాసులు, విజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా గంటకు రూ.100 చొప్పున నెలకు గరిష్ఠంగా రూ.7200 మాత్రమే చెల్లించేవారన్నారు. వేతనం పెంచాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తమ అభ్యర్థనను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు గంటకు రూ.200 చొప్పున నెలకు గరిష్ఠంగా రూ.14400 చెల్లించేందుకు ఆదేశాలు ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

30, 31 తేదీల్లో సిద్దేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం

బైరెడ్డిపల్లె : మండలంలోని రామనపల్లెలో సిద్దేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం, జీర్ణోద్ధరణ ఈ నెల 30, 31 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బలరామ్ తెలిపారు. 30వ తేది గంగపూజ, గోపూజ, గణపతి పూజ, రక్షాబంధనం, కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, ప్రధాన హోమం, 31వ తేదిన రుద్రాభిషేకం, పూర్ణాహుతి, కుంభాభిషేకం జరుగుతుందన్నారు.

సేవాభావం ఉంటే రెడ్ క్రాస్‌లో అవకాశం

జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డి

పలమనేరు : సేవాభావం ఉన్నవారికి రెడ్ క్రాస్‌లో పని చేసే అవకాశం ఉంటుందని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ విద్యార్థుల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆపద లో ఉన్న సాటి మానవుడికి సేవ చేయడమే యువతరం బాధ్యతన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు బాధిత ప్రజలకు ఏ విధంగా సేవలందించవచ్చో విద్యార్థులకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సామాజిక సేవాకార్యక్రమాల్లో ముందుండాలని, విపత్తు నిర్వహణలో స్వచ్ఛంద సేవకుల అవసరం ఉంటుందని, అందుకే యువతరం ముందుకు రావాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు మాట్లాడుతూ మానవసేవ చేస్తే మాధవసేవ చేసినట్లేనన్నారు. సీఐ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ విపత్తు నిర్వహణలో కేవలం ప్రభుత్వ యంత్రాంగమే పని చేస్తే సరిపోదని, ప్రజలు కూడా భాగస్వాములైనప్పుడే విపత్తు



ప్రసంగిస్తున్న జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డి

ఎదుర్కోవచ్చన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి గల్లా రంగనాథం మాట్లాడుతూ మానవతే రెడ్ క్రాస్ సొసైటీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సీపీటీసీ సభ్యులు డాక్టర్ రాజేంద్ర రెడ్డి, శ్రీపురం సీతారామయ్య, సెట్విన్ అధికారి చక్రి నాయక్, అధ్యాపకులు చంద్రానాయుడు, గోపి నాయక్, సంధ్యారాణి, కార్తీక్, సూర్యశేఖర్ రెడ్డి, భానుప్రకాష్, లక్ష్మీప్రసన్నలత పాల్గొన్నారు.

చెట్లు లేనిదే మానవాళి లేదు

మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు

పలమనేరు : చెట్లు లేనిదే మానవాళి లేదని, కావున మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం వల్ల మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కనీసం ఒక్క మొక్కనైనా నాటి సంరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 1500 మొక్కలను పంపిణీ చేయడంతో పాటు కళాశాల ఆవరణలో 40



ప్రసంగిస్తున్న కమిషనర్ రామచంద్రరావు

మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్‌మౌల, ఎంఈవో రామచంద్రారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో హర్మన్ , బాలికోన్నత ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



బంగారుపాళ్యం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంపీపీ సుచిత్ర యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం ఉంటుందని వివరించారు. జడ్పీటీసీ కళావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరరావు, నాయకులు థామస్, మహేంద్ర, రాధాకృష్ణమనాయుడు, మండల కో ఆప్షన్ సభ్యుడు నాసీర్‌ఖాన్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీవోపీ విగ్రహాలను నిషేధించాలి

పలమనేరు : పర్యావరణానికి విఘాతం కలిగించే పీవోపీ విగ్రహాలను ప్రభుత్వం నిషేధించాలని పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. వినాయక చవితి సందర్భంగా పట్టణ ప్రజలందరూ మట్టితో చేయబడిన వినాయక ప్రతిమలనే వినియోగించాలని కోరుతూ వారు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు తలెత్తే పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పీవోపీ విగ్రహాలను నిషేధించాలన్నారు. ప్రజలు కూడా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి విగ్రహాలనే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సిద్దయ్య, ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఆనంద్‌బాబు, స్వచ్ఛభారత్ అధ్యక్షుడు



ర్యాలీ చేస్తున్న పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు

కృష్ణమూర్తిరెడ్డి, సభ్యులు వెంకటాచలపతి, నాగశివ ప్రసాద్, దేవరాజులు, నరసింహులు, శంకరప్ప, నారాయణప్ప, బాలరాజు, బాలసుబ్రహ్మణ్యం, జనవిజ్ఞాన వేదిక నాయకులు గిరిధర్‌మూర్తి, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

దారి సమస్యను పరిష్కరించాలని వినతి

బంగారుపాళ్యం : మండలంలోని తుంబ పంచాయతీ మూడవ వార్డులో దారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం ఎంపీపీ సుచిత్ర కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ పదేళ్లుగా దారి లేక తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. స్పందించిన ఎంపీపీ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని వారికి తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

గంగవరం : వినాయక చవితి సందర్భంగా వీధుల్లో ఏర్పాటు చేసే విగ్రహాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ దిలీప్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విగ్రహాల ఎత్తు 9 అడుగులకు మించకుండా పెట్టాలన్నారు లవుడ్ స్పీకర్లు ఏర్పాటు చేయదలచుకుంటే డీఎస్పీ అనుమతి తీసుకోవాలన్నారు. ఒక గ్రామంలో ఒకటి కంటే ఎక్కువ విగ్రహాలు ఏర్పాటు చేసేటట్లు ఉంటే అందరూ కలసి ఒకేసారి జలధి కార్యక్రమం చేపట్టాలన్నారు. వినాయక విగ్రహాలను ఎన్ని రోజులు పెడుతున్నారో అనే విషయాన్ని కమిటీ సభ్యులు ముందుగా పోలీస్‌స్టేషన్ లో తెలపాలన్నారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : నేనే రాజు నేనే మంత్రి
మంజునాథ : జయ జానకి నాయక
రంగమహల్ : లై

'ఓపెన్ ' విద్యార్థులకు సెమిస్టర్ విధానం

కుప్పం: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017-2018 విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తోందని కుప్పంలోని ఎంఎఫ్‌సి ప్రభుత్వ కళాశాలలోని యూనివర్శిటీ అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ పిఎం.వెన్నెల ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు ఛాయిస్ బేస్‌డ్ క్రెడిట్ సిస్టం (సీబీసీఎస్) కిందనే సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలని సూచించారు. అన్ని డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల గడువు ఈనెల 24వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేలా చూడాల్సిన బాధ్యత కౌన్సెలర్లపై ఉన్నదని ఆమె సూచించారు.

కార్పొరేషన్ రుణాలకు
23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు

పెద్దపంజాణి : మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటరత్నం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ లో 64 యూనిట్లుగాను 318 మంది, బీసీ కార్పొరేషన్ లో 45 యూనిట్లకు గాను 375 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఈ నెల 23వ తేదిన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా మైనారిటీ కార్పొరేషన్ లో 18 యూనిట్లకు గాను 168 మంది, కాపు కార్పొరేషన్ లో 31 యూనిట్లకు గాను 88 మంది, ఎస్టీ కార్పొరేషన్ లో 2 యూనిట్లకు గాను 17 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరికి ఈ నెల 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి



గుడుపల్లె : విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని పీఈఎస్ మెడికల్ కళాశాల డాక్టర్ రాజేష్ సూచించారు. సోమవారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు ప్రథమ చికిత్స గురించి వివరించారు. ఎస్ఐ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ఎస్బీ కానిస్టేబుల్ రామ్మూర్తి వ్యక్తిత్వ వికాసంపై మాట్లాడారు. ఎక్సైజ్ పోలీస్ కుమారి నిజ జీవితంలో విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడుపల్లె మండలంలో జోరుగా వరి సాగు



గుడుపల్లె : మండలంలో వరిసాగు జోరుగా సాగు తోంది. రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండడంతో రైతులు వరిసాగుకు సన్నద్ధమౌతున్నారు. మండలంలో 85 చెరు వులు ఉన్నాయి. 50 చెరువులు పూర్తిగా నిండగా 35 చెరువులు పాక్షికంగా నిండాయి. చెరువు కింద ఆయకట్టు ఉన్న రైతులు ఇప్పటికే రాగి నాట్లు వేయగా వాటిని దున్ని వరి నాటేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. బోర్ల నీటిపై ఆధారపడి వరినారు పోసుకున్న రైతులు చెరువు కింద మడుల్లో వరినాట్లు వేస్తున్నారు. ఐదేళ్ల తర్వాత చెరువులకు నీరు చేరడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది

నిధులు రాక ఆగిన రహదారుల పనులు

రామకుప్పం : మండల పరిధిలో గ్రామీణ రహదార్ల పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఏడాదిన్నర క్రితం రూ. 2.80 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో పాలరేగడ్డ, పాడు చేన్లు, కోడిగుడ్ల పల్లె, చెన్నారెడ్లపల్లె, కృష్ణమనాయ్యపల్లె, వర్థికుప్పం, కంబాలదేవులపల్లె, కోటూరుగుడ్లు గ్రామాలకు బీటీ రోడ్లకు శ్రీకారం చుట్టారు. మాజీ సీఎం కిరణ్‌కుమార్ హయాంలో ఎన్ డీఎఫ్ ద్వారా విస్తృతంగా రోడ్లు నిర్మించారు. ఎన్నికల తర్వాత ఆ రోడ్లకు సంబంధించిన బిల్లు ఆగిపోయాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కుప్పం నియోజకవర్గంలో ఎన్ డీఎఫ్ ద్వారా రహదార్ల నిర్మాణం నిధులు మంజూరైయ్యాయి. టెండర్లు ఖరారై పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో తాము చేపట్టిన పనులకు బిల్లు చెల్లించకుండా కుప్పానికి ఎన్ డీఎఫ్ నిధులు ఎలా మంజూరు చేస్తారంటూ పీలేరుకు చెందిన కాంట్రాక్టర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఎన్ డీఎఫ్ నిధులు ఆగిపోయినట్లు సమాచారం. కేవలం కంకర పరచిన రోడ్లపై రాకపోకలు చేయడంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

'రుణ' జాతర..!

'కార్పొరేషన్ ' ఇంటర్వ్యూలకు పోటెత్తిన దరఖాస్తుదారులు



దరఖాస్తుదారులతో పోటెత్తిన ఇంటర్వ్యూ ప్రాంగణం

కుప్పం : కుప్పం మండల సచివాలయంలో సోమవారం బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలని ప్రకటించగా గంట ముందే 9 గంటలకే దరఖాస్తుదారులు కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 10.30 గంటలకు చేరు కున్న బ్యాంకర్లు ఈ జన జాతరను చూసి ఆశ్చర్యపోయారు.

కుప్పం మండలానికి 412 బీసీ కార్పొరేషన్ రుణ యూనిట్లు మంజూరు కాగా ఏకంగా 3809 మంది దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు మూడు వేల మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూలు నిర్వహించే సమావేశపు హాలు చాలకపోవడంతో తోపులాటలు, తొక్కిసలాటలు చోటు చేసుకున్నాయి. దీంతో బ్యాంకర్లు భీతిల్లిపోయి చేతులెత్తేశారు. చివరకు జడ్పీటీసీ రాజ్‌కుమార్ వేదిక మీదే ఉండి, దరఖాస్తుదారుల నుంచి సంబంధిత పత్రాలు స్వీకరించారు. ఇంటర్వ్యూ సమయంలో దరఖాస్తుల్లో సూచించిన యూనిట్లు లాభదాయకమా, కాదా, ఆయా యూనిట్లను నిర్వహించగలుగుతారా, నిర్వహించ గలిగినా రుణాన్ని తిరిగి చెల్లించగలుగుతారా వంటివాటిపై బ్యాంకర్లు ఒక అవగాహనకు రావాల్సి ఉంటుంది. ఇప్పటిదాకా జరిగిన ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూల్లో ఈ పద్ధతి పాటించలేదు. సోమవారం నాడు కూడా దరఖాస్తుదారులు వేల సంఖ్యలో వెల్లువెత్తడంతో బ్యాంకర్లకు నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు చేయడం సాధ్యం కాలేదు. చివరకు దరఖాస్తు దారుల నుంచి ధ్రువ పత్రాలను స్వీకరించి, తమతమ బ్యాంకులకు తిరుగు పయనమయ్యారు. ఈ పత్రాల్లో ఎన్ని నిజంగా పరిశీలనకు నోచుకుంటాయో, మరెన్ని బుట్ట దాఖలవుతాయో ఆ పరమాత్మునికే ఎరుక.

స్వచ్ఛ గ్రామాలకు సహకరించండి



స్వచ్ఛ గ్రామాల సాధనపై అవగాహనలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

వి.కోట : ప్రతి పల్లెను స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎంపీపీ సులోచన అన్నారు. ప్రజాప్రతినిధులకు చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన కల్పించారు. వీధుల నుంచి చెత్తను సేకరించి తడి, పొడి చెత్తగా వేరు చేసి దానిని నుంచి వానపాముల ఎరువు, ఇతర ఎరువులను తయారు చేసి రైతులకు ఇవ్వడంతో ఆదాయం సమకూరుతుందని సర్పంచ్ రామకృష్ణప్ప వెల్లడించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులకు ఈ కేంద్రం నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ మాజీ ఛైర్మెన్ రామచంద్రనాయుడు, టీడీపీ అధ్యక్షులు రంగనాథ్, ఎంపీడీవో బాలాజీ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలవాలని పూజలు



గంగమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

కుప్పం: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ కుప్పం తిరుపతి గంగమాంబ ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ ఛైర్మన్ బిఎంకె.రవిచంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. రెస్కో ఛైర్మన్ , నియోజకవర్గ ఇన్ ఛార్జి పిఎస్.మునిరత్నం, సీఎం వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్‌ల ఆధ్వర్యంలో 30 మంది నాయకులు ఇటీవల నంద్యాల వెళ్లి టీడీపీ తరపున ప్రచారం చేశారు. అనంతరం కుప్పం చేరుకున్న నాయకులు స్థానిక గంగమ్మ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని జోష్యం చెప్పారు. అనంతరం వారు విజయవాడ బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ పిఎస్.మునిరత్నం, వైస్ ఛైర్మన్ డి.చలపతి, డైరెక్టర్ ఆర్.శ్రీనివాసులు, కుప్పం వ్యవసాయ మార్కెట్టు కమిటీ మాజీ ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కురబ సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శాంతారాం, గంగమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ యశ్వంత్ కుమార్, రాజశేఖర్, గుడుపల్లె ఎంపీపీ మునిరాజు పాల్గొన్నారు.

నేడు ఉలవల పంపిణీ

వి.కోట : వేరుశనగ విత్తని రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలవలు పంపిణీ చేసున్నట్లు ఏవో అమృతవల్లి తెలిపారు. ఎకరానికి పది కిలోల చొప్పున అవసరమైన రైతులకు ఉచితంగా పంపిణీ చేసిందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. మండలానికి 90 కింటాళ్ల ఉలవలు మంజూరయ్యాయన్నారు. మంగళవారం వ్యవసాయ గిడ్డంగి వద్ద ఎంపీపీ సులోచన చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రామకుప్పం మండలంలో...

రామకుప్పం : మండలంలో వేరుశనగ పంట సాగు చేయకుండా భూముల్ని ఖాళీగా ఉంచుకున్న రైతులకు మంగళవారం నుంచి ఉచితంగా ఉలవలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి షణ్ముగం తెలిపారు. జిప్సమ్ కూడా పంపిణీ చేస్తామన్నారు. అర్హులైన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, తీసుకుని వ్యవసాయ కార్యాలయానికి రావాలన్నారు. వేలిముద్ర తీసుకుని ఉలవలు, జిప్సమ్ పంపిణీ చేస్తామని ఆయన వివరించారు.

జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఈశ్వర్‌రెడ్డి



వి.కోట : జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా వి.కోటకు చెందిన ఈశ్వర్ రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మండల జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు ఆయనను నియమిస్తున్నట్లు వెల్లడించారు.

సినిమా గైడ్

శ్రీమహాలక్ష్మి	:	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	:	ఫిదా
ఎస్ఆర్ఎం	:	నిన్నుకోరి
మురుగన్	:	మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.03 కోట్లు

తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి హుండీ ద్వారా రూ.3.03 కోట్ల ఆదాయం లభించింది. ఆదివారం వచ్చిన కానుకలను సోమవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ పథకాలకు సోమవారం పలువురు దాతలు రూ.5.56 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.1.10 లక్షలు, గోసంరక్షణకు రూ.2.01 లక్షలు, విద్యాదానానికి రూ.2.45 లక్షలు చొప్పున అందజేశారు.

ఎంటీఎస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

తిరుపతి (యశోదనగర్): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సర్కిళ్ల పరిధిలో మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందని తిరుపతి డివిజన్ తపాలా సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. వచ్చేనెల 18వ తేదీ వరకు గడువుందన్నారు. దరఖాస్తు, పరీక్ష రుసుం తదితర వివరాలను ఏపీ పోస్ట్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. తిరుపతి డివిజన్ పరిధిలో తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి ప్రధాన తపాలా కార్యాలయాల్లో మాత్రమే ఈ- పేమెంట్ ద్వారా రుసుం స్వీకరిస్తామన్నారు.

స్టాఫ్‌నర్సుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల

చిత్తూరు టౌన్: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్‌సీ) ఖాళీగా ఉన్న స్టాఫ్‌నర్సుల పోస్టుల భర్తీకి సంబంధించి ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల చేసినట్లు డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి తెలిపారు. జాబితాలో లోపాలుంటే ఈనెల 25వతేదీలోపు క్లెయిమ్ చేసుకోవాలని జాబితాను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.చిత్తూరు.ఎపి.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,840
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,758
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.90


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	325.10
గరిష్ఠం	384.10
సగటు	351.91

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	35.00
గరిష్ఠం	43.00
రెండో రకం	
కనిష్ఠం	20.00
గరిష్ఠం	33.00


కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	: 372.00

ఐఐటీ బ్రాండ్ అంబాసిడర్‌గా 'మిట్స్' విద్యార్థి

కురబలకోట: ఐఐటీ కాన్‌పూర్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి తేజసాయి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సి.యువరాజ్ తెలిపారు. సీఎస్ఈ తృతీయ సంవత్సరం చదువుతున్న తేజసాయి ఐఐటీ కాన్పూర్‌లో జరిగే కాన్ఫరెన్స్‌, వర్క్‌షాపులు, ప్రాజెక్టు ఎగ్జిబిషన్‌, తదితర వాటిలో పాల్గొంటారన్నారు. అలాగే అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో కళాశాల విద్యార్థులు పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. తేజసాయిని ప్రిన్సిపాల్ యువరాజ్, కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్‌.విజయ భాస్కరచౌదరి తదితరులు అభినందించారు.


తేజసాయిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్

స్టేట్ యూనిఫైడ్ సర్వీసెస్ కమిటీ మెంబర్‌గా పురుషోత్తం


చిత్తూరు సిటీ: స్టేట్ యూనిఫైడ్ సర్వీసెస్ కమిటీ మెంబర్‌గా జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకుడు పురుషోత్తంను నియమిస్తూ సోమవారం రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ సంధ్యారాణి ఆదేశాలు జారీ చేశారు. కాగా, కమిటీ చైర్మన్‌గా విద్యాశాఖ కమిషనర్ , సభ్యులుగా జాయింట్ డైరెక్టర్, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి అధికారులు, విద్యాశాఖ కమిషనరేట్ ఉద్యోగి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఉద్యోగి ఉంటారు. జిల్లా తరపున కమిటీ సభ్యుడిగా పురుషోత్తం ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం లభించింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం అమరావతిలోని రామవరప్పాడు హోటల్ ఇన్‌లో జరిగే కమిటీ సమావేశానికి ఆయన సోమవారం బయలుదేరి వెళ్లారు.

నేడు, రేపు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ పర్యటన

చిత్తూరు కలెక్టరేట్: హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ కాంతిలాల్ దండే మంగళ, బుధవారం జిల్లాలో పర్యటిస్తున్నట్లు కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హౌసింగ్ ఎండీ పలుచోట్ల నిర్మించిన హౌసింగ్ కాలనీలను తనిఖీ చేస్తారు. అనంతరం లబ్ధిదారులతో సమీక్షించి, అదే రోజు రాత్రి చిత్తూరులో బస చేస్తారు. బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చిత్తూరులో గృహ నిర్మాణసంస్థ పీడీ, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై నిర్దేశిత లక్ష్యాల ప్రగతిని సమీక్షిస్తారు. ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పలుప్రాంతాల్లో నిర్మించిన హౌసింగ్ కాలనీలను సందర్శించి, లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం ఆయన అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

నవంబర్ 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

చిత్తూరు అర్బన్: జిల్లావ్యాప్తంగా నవంబర్ 14 నుంచి 20వతేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ గ్రంథాలయ స్వర్ణోత్సవాల్లో భాగంగా విద్యార్థులను గ్రంథాలయాల వైపు ఆకర్షించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థి దశ నుంచే పఠనాశక్తిని పెంపొందించే లక్ష్యంగా ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయులకు పలుఅంశాలపై వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామన్నారు. మండల, జిల్లాస్థాయి లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వక్తృత్వ పోటీల్లో 4, 5 తరగతుల విద్యార్థులను సబ్‌జూనియర్స్‌గా, 6, 7 తరగతుల విద్యార్థులను జూనియర్స్‌గా, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులను సీనియర్స్‌గా విభజించి పోటీలు జరుపుతామని వెల్లడించారు. ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్స్(గ్రేడ్-2)ను ఒకటో కేటగిరి, స్కూల్‌అసిస్టెంట్లను రెండవ కేటగిరీ, సెకండరీ గ్రేడ్ టీచర్లను మూడవ కేటగిరీ కింద విభజించి పలుఅంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆయా కేటగిరీ విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా టాబ్లెట్ పీసీలను బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో అధికశాతం విద్యార్థులు పాల్గొనే పాఠశాలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండవ బహుమతిగా రూ.25 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేల విలువైన పుస్తకాలను అందిస్తామని వివరించారు.

కుప్పంలో వాల్మీకి భవన్ నిర్మాణానికి రూ.2 కోట్లు

అగ్నికుల క్షత్రియ భవన్‌లో అదనపు పనులకు రూ.కోటి

చిత్తూరు, ఆంధ్రజ్యోతి: కుప్పంలో వాల్మీకి భవన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసింది. స్థానిక అగ్నికుల క్షత్రియ బీసీ భవన్‌లో అదనపు నిర్మాణాలు చేపట్టేందుకు రూ.కోటి నిధులు విడుదల చేసింది. కాగా, కుప్పంలో వాల్మీకి భవన్ నిర్మాణం, అగ్నికుల క్షత్రియ బీసీ భవన్‌లో అదనపు నిర్మాణాలకు నిధులు కేటాయిస్తానని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి కలెక్టర్ ప్రద్యుమ్న ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు వాల్మీకి భవన్‌కు రూ.2 కోట్లు కేటాయించింది. అగ్నికుల క్షత్రియ బీసీ భవన్‌కు రూ.2 కోట్ల ప్రతిపాదనకు గాను రూ.కోటి మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. భవన నిర్మాణ పనులను ఏపీ ఈడబ్ల్యుఐడీసీ సంస్థకు చెందిన ఈఈకి అప్పగించాలని ఆదేశించింది. దీంతో ఆయా సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్టయింది.

నేడు ద్రావిడ వర్సిటీలో జానపద దినోత్సవం


వర్సిటీలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

గుడుపల్లె: ద్రావిడ విశ్వవిద్యాలయంలోని దేశిసిరి ప్రాంగణంలో మంగళవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని జానపద వేడుకలు నిర్వహించనున్నట్లు జానపద శాఖాధిపతి డాక్టర్ వెంకటేశా తెలిపారు. వర్సిటీ మెయిన్ గేట్ నుంచి మహిళలు పొంగళ్లతో ఊరేగింపుగా దేశిసిరి ప్రాంగణానికి చేరుకుని ద్రావిడ మాతకు పొంగళ్ళు నిర్వహించి నైవేద్యం సమర్పిస్తారన్నారు. ఆ తర్వాత కోలాటం, హరిసేవ, పండరీ భజన, పాటకునీత, పూజకునీత, కాలరీఫైట్, నెమిలాట, హరికథా ప్రదర్శన జరుగుతుందన్నారు. ఆ తర్వాత సంప్రదాయ వంటకాలు అందరికీ అందించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో దుర్యోధన సభ వీధి నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలను

బ్రహ్మాండంగా నిర్వహిస్తాం

● వచ్చేనెల 23న ప్రారంభం ● తొలిరోజున సీఎం పట్టువస్త్రాల సమర్పణ

● రూ.8 కోట్లతో ఏర్పాట్లు ● టీటీడీ ఈవో ఏకే సింఘాల్

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిస్తామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు. వచ్చేనెల 23 నుంచి అక్టోబరు ఒకటో తేది వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఏర్పాట్లపై ఈవో అధ్యక్షతన సోమవారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఇందులో కలెక్టర్ ప్రద్యుమ్న, టీటీడీ జేఈవోలు శ్రీనివాసరాజు, పోలా భాస్కర్, ఇతర విభాగాధిపతులు చర్చించారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ వివరాలను ఈవో సింఘాల్ మీడియాకు వివరించారు. బ్రహ్మోత్సవాలను తిలకించడానికి లక్షలాదిగా వచ్చే భక్తులకు పకడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన గరుడసేవను వచ్చేనెల 27న రాత్రి 7.30 గంటలకే ప్రారంభిస్తామన్నారు. ఈ సేవను తిలకించడానికి వచ్చే లక్షలాది మంది భక్తులను దృష్టిలో పెట్టుకుని బందోబస్తు, భద్రత, రవాణా, అన్నపానీయాల వితరణ, వైద్య సదుపాయాలు కల్పిస్తామని వివరించారు. నాలుగు మాడవీధుల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ గేట్లు, అత్యావసర ద్వారాల వివరాలను సూచికబోర్డులు, కరపత్రాలు, ప్రకటనలు, టీవీలు, పత్రికలలో విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. గ్యాలరీల్లో, వాహనసేవల ముందు తోపులాటలకు తావులేకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో సింఘాల్ తెలిపారు. వీఐపీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుగా పాసులు మంజూరు చేస్తామన్నారు. ఎప్పటిలాగే గరుడసేవ రోజున ఘాట్‌లో ద్విచక్రవాహనాలను రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఆ రోజున 550 ఆర్టీసీ బస్సులు.. 4 వేల ట్రిప్పులు తిరుగుతాయని తెలిపారు. గ్యాలరీల్లోని భక్తులకు రోజంతా నీటి ప్యాకెట్లను అందించడానికి 6 లక్షలు నిల్వ ఉంచుతున్నామన్నారు. తిరువీధుల్లో అదనపు మరుగుదొడ్లు, వైద్యసిబ్బంది, అంబులెన్సులు, శ్రీవారిసేవకులను సమకూర్చుతున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్లకు రూ.8 కోట్లు మంజూరు చేశామన్నారు.

◆ 15 రోజుల్లో పనులు పూర్తి

నెలరోజులుగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ఈవో సింఘాల్ తెలిపారు. శోభాయమానంగా విద్యుద్దీపాలంకరణలు, ఆకర్షణీయంగా పుష్పాలంకరణలు, ఆకట్టుకునేలా ప్రదర్శనశాలలను రూపొందిస్తామన్నారు. రంగులు, సున్నం వేస్తున్నామన్నారు. ఇప్పటికే శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు పూర్తిచేసి నీళ్లు నింపుతున్నట్లు గుర్తుచేశారు. మిగిలిన ఇంజినీరింగ్ పనులు 15 రోజుల్లో పూర్తిచేస్తామని చెప్పారు. కొన్ని ఏర్పాట్లను మాత్రం ఉత్సవాల ప్రారంభం ముందురోజుల్లో చేస్తామన్నారు. కొత్తగా తయారుచేసిన సర్వభూపాల వాహనంపై స్వామి ఊరేగుతారన్నారు.

◆ పటిష్ఠ భద్రత

బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకంగా 600 ఆధునిక సీసీ కెమెరాలను శాశ్వతంగా అమర్చుతున్నట్లు ఈవో తెలిపారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి భద్రతను కట్టుదిట్టం చేస్తామన్నారు. రాంభగీచ వద్ద అదనపు కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటుచేసి సీనియర్ పోలీసు అధికారులను నియమిస్తామన్నారు.

◆ 23న సీఎం రాక

ప్రభుత్వం తరపున శ్రీవారికి మొదటి రోజైన వచ్చేనెల 23నే సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఈవో సింఘాల్ తెలిపారు. తిరుమలలో భవనాల ప్రారంభోత్సవాలకు సంబంధించి ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో వసతి కేటాయింపుల్లో, బ్రేకు దర్శనాలకు సిఫార్సులు ఉండవని స్పష్టంచేశారు. కేవలం ప్రొటోకాల్‌కే వీఐపీ దర్శనాలను పరిమితం చేస్తామన్నారు. 7 లక్షల లడ్డూలను నిల్వ ఉంచుతున్నామన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. 3వేల మంది శ్రీవారిసేవకులు, టీటీడీ అనుబంధ ఆలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను డిప్యుటేషన్X పై నియమిస్తామన్నారు.

◆ కంకణభట్టాచారుల నియామకం

బ్రహ్మోత్సవాల్లో ప్రధాన పాత్ర పోషించే కంకణభట్టాచారులకు వేణుగోపాలదీక్షితులను నియమించామని ఈవో సింఘాల్ తెలిపారు. దీనికి ప్రధాన అర్చకులందరూ అంగీకారం తెలిపారన్నారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా స్వామివారి ఉత్సవాల పూజా కైంకర్యాలను నిర్వహిస్తామన్నారు. వాహనసేవల్లో పాల్గొన అర్చకుల పట్టికను తయారుచేసే బాధ్యతను ప్రధాన అర్చకులకు అప్పగించామన్నారు.

◆ టీటీడీకి సహకరిస్తాం

బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున టీటీడీకి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. పారిశుధ్యం, వైద్యం, రవాణా పరంగా సహకరిస్తామన్నారు. సీఎం పర్యటనకు బందోబస్తు, ప్రొటోకాల్ వ్యవహారం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఈవో ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న టీటీడీ ఈవో ఏకే సింఘాల్

పీవీఆర్కే ప్రసాద్‌కు

టీటీడీ ఘన నివాళి

ఆంధ్రజ్యోతి, తిరుమల/తిరుమల: పీవీఆర్కే ప్రసాద్ కు సోమవారం టీటీడీ ఘన నివాళి అర్పించింది. తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన సమావేశం ప్రారంభంలో టీటీడీ మాజీ ఈవో పీవీఆర్కే ప్రసాద్ మృతికి కాసేపు మౌనం పాటించి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ఏకే సింఘాల్, జేఈవోలు శ్రీనివాసరాజు, భాస్కర్, సీవీఎస్వో రవికృష్ణ, చీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్‌ఏ, సీఏవో బాలాజీ, అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీవీఆర్కే హయాంలోనే ఆధ్యాత్మిక ప్రాజెక్టులకు రూపకల్పన:

పీవీఆర్కే ప్రసాద్ 1978 నుంచి 1982వరకు టీటీడీ కార్యనిర్వహణాధికారిగా సేవలందించారని ఈవో ఏకే సింఘాల్ తెలిపారు. ఆధ్యాత్మిక భావాలు మెండుగా ఉన్న ఆయన భక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేశారన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య, దాససాహిత్య, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టులు ఆయన హయాంలోనే రూపుదిద్దుకున్నాయని గుర్తు చేశారు. తిరుమల మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారని, టీటీడీ స్వర్ణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారని ప్రశంసించారు. శ్రీవారి ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన సేవను ప్రవేశపెట్టారన్నారు. స్వతహాగా పండితుడైన ఆయన 'సర్వసంభవామ్' అనే పుస్తకాన్ని రచించారన్నారు. ఇందులో శ్రీవారిపై ఆయనకున్న భక్తిభావాన్ని విశదీకరించారన్నారు.

కాగా, టీటీడీ మాజీ ఈవో పీవీఆర్ కె ప్రసాద్ మృతికి సోమవారం టీటీడీ సీనియర్ అధికారుల సంక్షేమ సంఘం ఘనంగా నివాళులర్పించింది. 1978 నుంచి 1982వ సంవత్సరం వరకు టీటీడీ ఈవోగా ఆయన చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంది. నివాళులర్పించిన వారిలో ఆ సంఘం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రవి, ఇతర అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.



తిరుమల ఆస్థాన మండపంలో జరిగిన ధార్మిక సదసుసులో ప్రసంగిస్తున్న పీవీఆర్కె ప్రసాద్ (పాతచిత్రం)

కల్యాణకట్టలో ఫిర్యాదులపై

వెంటనే చర్యలు తీసుకోండి

ఆంధ్రజ్యోతి, తిరుమల: తిరుమలలో తలనీలాలు సమర్పించే భక్తులు కల్యాణకట్టపై చేస్తున్న ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను టీటీడీ ఈవో ఏకే సింఘాల్ ఆదేశించారు. ఫిర్యాదులను వీలైనంత వరకు తగ్గించేలా క్షురకులకు అవగాహన కల్పించాలని సీవీఎస్వో రవికృష్ణకు సూచించారు. సోమవారం ఉదయం అన్నమయ్య భవనంలో ఆయన జేఈవోలు శ్రీనివాసరాజు, భాస్కర్, సీవీఎస్వో, ఇతర సీనియర్ అధికారులతో సమీక్షించారు. కాలినడకన వచ్చే భక్తులకు టైం స్లాట్ విధానంపై అవగాహన కల్పించడానికి అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో వివిధ భాషల్లో సూచికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నడకమార్గాల్లో సమస్యలను గుర్తించడానికి శ్రీవారి సేవకులతో భక్తుల నుంచి అభిప్రాయాలు సేకరించాలని పీఆర్వో రవిని ఆదేశించారు. తిరుపతిలో కాల్‌సెంటర్‌ను బలోపేతం చేయాలని జేఈవో భాస్కర్‌కు సూచించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. తిరుమలలో రోడ్ల ఆక్రమణలను తొలగించి భక్తుల సంచారానికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వచ్చేనెల నుంచి ఐదు విభాగాల్లో ఈ-ఆఫీస్‌ను అమలు చేయాలని, దశలవారీగా ఇతర విభాగాలకు విస్తరించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్యశాఖ నిపుణుల సహకారంతో ముందస్తు సర్వే నిర్వహించి తిరుమలలో బొద్దింకలు, ఈగల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఘనవ్యర్థాల తొలగింపునకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడానికి ఇంజనీరింగ్, ఆరోగ్య విభాగాలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్ఏ, సీఏవో బాలాజీ, అదనపు అదనపు సీవీఎస్వో శివకుమార్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ ఈవో ఏకే సింఘాల్



అధికారులతో సమీక్షిస్తున్న ఏకే సింఘాల్

నేడు 4వేల మంది వృద్ధులు, దివ్యాంగులకు శ్రీవారి ప్రత్యేక దర్శన అనుమతి

రేపు ఐదేళ్లలోపు పిల్లలున్న తల్లిదండ్రులకు అవకాశం

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి దర్శనార్థం వచ్చే దివ్యాంగులు, వృద్ధులు, చిన్నపిల్లల తల్లిదండ్రుల సౌకర్యార్థం నూతన విధానాన్ని గత నెలలో టీటీడీ ఈవో ప్రవేశపెట్టారు. దీనిప్రకారం ఈనెల 22, 29వ తేదీల్లో నాలుగువేల మంది దివ్యాంగులు, వృద్ధులు శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. సాధారణ రోజుల్లో 1,500 టోకెన్లు మాత్రమే జారీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 10గంటలకు వెయ్యి మందిని, మధ్యాహ్నం రెండు గంటలకు 2వేల మందిని, మూడు గంటలకు మరో వెయ్యి మందిని దర్శనానికి అనుమతిస్తారు. ఈ నాలుగు వేల మందికి టోకెన్లను ఎస్వీ మ్యూజియం ఎదురుగా ఏర్పాటు చేసిన కేంద్రంలో ఉదయం ఎనిమిది గంటల నుంచే జారీ చేస్తారు. అలాగే ఈనెల 23, 30వ తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఐదేళ్లలోపు పిల్లలున్న తల్లిదండ్రులను సుపథం ద్వారా అనుమతిస్తారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

భక్తజనసంద్రమైన ముక్కంటి క్షేత్రం



రికార్డు స్థాయిలో రాహుకేతు పూజలు



భక్తులతో కిటకిటలాడుతున్న ముక్కంటి ఆలయం - రాహు-కేతు పూజల కోసం నిరీక్షిస్తున్న భక్తులు



రాహు-కేతు పూజల్లో భక్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం జనసంద్రమైంది. శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య ఒకే రోజు రావడంతో ముక్కంటీశుడిని దర్శించుకోవడానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు, రుద్రాభిషేకంతో పాటు వివిధ అభిషేకాలు చేయించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచి రద్దీ కొనసాగింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బస కోసం ఇబ్బందులు పడ్డారు. స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. రాహు-కేతు మండపాలు భక్తులతో నిండిపోయాయి. ముఖ్యంగా రుద్రాభిషేకం చేసుకునే భక్తులు కూర్చోవడానికి కూడా అవకాశం లేకపోయింది. పరిమితికి మించి టికెట్లు విక్రయించడం వలన ఈ సమస్య ఉత్పన్నమైందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రూ.300 టికెట్లతో 3,593 పూజలు, రూ.750 టికెట్లతో 1,515 పూజలు, రూ.1,500 టికెట్లు 704, రూ.2,500 టికెట్లు 379, రూ.5 వేల టికెట్లతో 57 పూజలు జరిగాయి. మొత్తం మీద రాహు-కేతు పూజలు 6,248 జరిగాయి. ఇక ప్రత్యేక దర్శనం టికెట్లు 3,707, రుద్రహోమం 42, చండీహోమం 5, కల్యాణం 7, గోపూజ 256, సుప్రభాతం 6, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం 120 జరిగాయి. మొత్తం వివిధ రకాల అభిషేకాల పూజల ద్వారా రూ.67,14,459 ఆదాయం వచ్చినట్లు ఈవో భ్రమరాంబ తెలిపారు.కాగా, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అయినా భక్తుల సంఖ్య విపరీతంగా పెరగడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

ముక్కంటి సేవలో నరేష్,స్మిత



ముక్కంటి దర్శనానికి విచ్చేసిన గాయని స్మిత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని సోమవారం సినీహీరో అల్లరి నరేష్, గాయని స్మిత వేర్వేరుగా దర్శించుకున్నారు. సతీ సమేతంగా నరేష్ రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.



రాహు-కేతు పూజలు చేయించుకుంటున్న అల్లరి నరేష్



కాణిపాకం ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ఆర్చి

రేపటితో వరసిద్ధుడి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పూర్తి

జిల్లావ్యాప్తంగా 23 ఆర్చిల ఏర్పాటు: ఈఈ

ఐరాల(కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను బుధవారానికి పూర్తి చేస్తామని ఆలయ ఈఈ మురళీబాలకృష్ణ తెలిపారు. ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు పెద్దసంఖ్యలో తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఆలయం వద్ద చలువ పందిళ్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలంకరణ, వెల్లవేయడం, రంగవల్లులు తీర్చిదిద్దడం, దేవతామూర్తుల ఆర్చిల ఏర్పాటు పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని వివరించారు.భక్తులకు వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల సమాచారం అందజేసేందుకు జిల్లావ్యాప్తంగా 23 ఆర్చిలను, అగరంపల్లె వద్ద భారీ తంజావూరు ఆర్చిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం విద్యుత్‌దీపాల ట్రయల్స్ చూసి, లోపాలుంటే గురువారం నాటికి సరిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న నౌషద్

ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయండి

కార్వేటినగరం: తమకు ఎన్టీఆర్ గృహ కల్ప పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని కార్వేటినగరం ఉప సర్పంచ్ నౌషద్ ఆధ్వర్యంలో బీడీ వర్కర్స్ కాలనీవాసులు ఎంపీపీ జనార్దనరాజు వినతిపత్రం అందజేశారు. కాలనీకి రోడ్డు, నీటి సౌకర్యం ఉందని గృహాలు మంజూరు చేస్తే తామే నిర్మించుకుంటామని తెలిపారు. గృహాల మంజూరుకు కృషి చేస్తానని ఎంపీపీ వారికి హామీ ఇచ్చారు.

కుళ్లిన కోడిగుడ్లు తిని ఇద్దరు విద్యార్థులకు వాంతులు

శ్రీరంగరాజపురం: కుళ్లిన కోడిగుడ్లు తిని ఇద్దరు విద్యార్థులు వాంతి చేసుకున్నారు. ఈ సంఘటన ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. పాఠశాల భోజన నిర్వాహకురాలి కథనం మేరకు.. పాఠశాలలో సుమారు 480 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండుతున్నామని చెప్పారు. యథావిధిగా సోమవారం మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డును వడ్డించామని చెప్పారు. ఇవి తినే సమయంలో దుర్వాసన రావడంతో విద్యార్థులందరూ వాటిని ముళ్లపొదల్లో పడేశారన్నారు. అయితే 6వ తరగతి చదువుతున్న బిందు, రాజు మాత్రం వాటిని తిని వాంతి చేసుకున్నారన్నారు. ప్రధానోపాధ్యాయుడు వారికి పరిచర్యలు చేయడంతో స్విమితపడ్డారని చెప్పారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుధాకర రెడ్డి మాట్లాడుతూ గతంలో వారానికి సరిపడా కోడిగుడ్లను సరఫరా చేసేవారని, ప్రస్తుతం 20 రోజులకు ఇస్తుండడం, ఇక్కడ నిల్వ చేస్తుండడంతో కుళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సంబంధిత కాంట్రాక్టరు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. 480 కోడిగుడ్లను పడవేయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లింది.

నేడు అవనాక్షమ్మ జాతరకు చాటింపు

నారాయణవనం: మండలంలోని సముదాయంలో ఉన్న అవనాక్షమ్మ అమ్మవారి జాతరకు ఈనెల 22న చాటింపు వేయనున్నారు. అనంతరం 29 నుంచి జాతర ప్రారంభంకానుంది. ఈ ఉత్సవాలు రెండు వారాల పాటు జరగనుండగా సెప్టెంబర్ 5, 6, 7 తేదీల్లో అమ్మవారు సముదాయం గ్రామంలో ఊరేగనున్నారు. ఉత్సవాలు ఒక వారం టీటీడీ ఆధ్వర్యంలో జరగనుండగా మరో వారం స్థానికులు నిర్వహించనున్నారు.

రేపు డీఎస్సీపై అవగాహన సదస్సు

పుత్తూరు: పుత్తూరు పట్టణం గోవింద పాళెంలోని శ్రీవిద్య టీచర్ ట్రైనింగ్ కళాశాలలో ఈ నెల 23 తేదీ బుధవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నెల్లూరుకు చెందిన శ్రీ అక్షర స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సులో అవగాహన అంశాలతో పాటు కామన్ సీనియారిటీ వలన ఉపయోగం, సిలబస్, కంటెంట్, సైకాలజి విధానాలపై అవగాహన కల్పిస్తామన్నారు. సదస్సుకు హాజరయ్యే ప్రతి విద్యార్థి కి సైకాలజీకి స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తామని తెలినంబరుకు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	జయ జానకి నాయక
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

నక్కలకాలనీలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం

వెదురుకుప్పం: నక్కలకాలనీలో నెలకొని ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.నాగరాజారెడ్డి నక్కల కాలనీలో సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు సోమవారం రాత్రి వెదురుకుప్పం మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీ నక్కల కాలనీని డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, గిరిజన సంక్షేమ జిల్లా అధికారి శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. నక్కలకాలనీవాసులకు రేషన్ కార్డులు, బ్యాంకు రుణాలు అందిస్తామన్నారు. తాగునీటి సమస్య, వీధి దీపాలు, సిమెంట్‌రోడ్లు, పక్కా గృహాల సమస్య లను తీరుస్తామన్నారు. వీరికి అవసరమయ్యే వసతులు, రుణాలు తదితరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని మండల అధికారులను ఆదేశించారు. కాగా, నక్కలకాలనీకి చెందిన చిరంజీవి ఎక్స్‌కవేటర్ కొనుగోలుకు స్టాండ్ అప్ ఇండియా పథకం కింద దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైనా వెదురుకుప్పం ఇండియన్‌బ్యాంకు మేనేజరు రుణం ఇవ్వక పోవడంతో చిరంజీవి తన భార్య కౌసల్యతో కలసి ఈనెల 7నుంచి చిత్తూరు కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్షకు చేశాడు. ఈ క్రమంలో సమస్యను తీర్చాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం రాత్రి సందర్శించిన అధికారులు చిరంజీవికి రుణం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన సంక్షేమ జిల్లా అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నక్కల కాలనీ వాసుల జీవనోపాధికి మేకలు, గొర్రెలు, ఆవులకు రుణం మంజూరు చేయిస్తామన్నారు. కేఎంరత్నం, పి.లోకేష్, బాలసుబ్రహ్మణ్యం, ఇరగమరెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ

విద్యుత్తు బకాయిలను వసూలు చేయండి

సీఈ నందకుమార్

పుత్తూరు: పుత్తూరు డివిజన్ పరిధిలో విద్యుత్ బకాయిలు త్వరితగతిన వసూలు చేయాలని ఎస్పీడీసీఎల్ సీఈ నందకుమార్ ఆదేశించారు. సోమవారం పుత్తూరులో డివిజన్ విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షించారు. గృహ, వ్యవసాయ సర్వీసులకు సంబంధించిన బకాయిలు వసూలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీకాలనీల్లో 75 కంటే ఎక్కువ వాడిన గృహాలకు బిల్లులు అందించాలన్నారు. సమావేశంలో పుత్తూరు డివిజనల్ ఇంజనీర్ సురేంద్రనాయుడు, ఏడీఈలు, ఏఈలు, హెచ్ ఏవో, ఏఈవోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో మామిడి మొక్కలు నాటిన రైతు

తొలగించిన రెవెన్యూ సిబ్బంది

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండల పరిధిలోని మాంబేడు డంపింగ్ యార్డుకు కేటాయించిన స్థలంలో ఈనెల 20న ఆదివారం ఓ రైతు మామిడి మొక్కలను నాటాడు. విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది తొలగించారు. వెదురుకుప్పం మండలంలోని మాంబేడు డంపింగ్ యార్డుకు సర్వే నెం.15/6లో యాభై సెంట్ల స్థలాన్ని డంపింగ్ యార్డుకు కేటాయించారు. సర్పంచ్ పి.బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థలాన్ని చదును చేయించారు. అయితే మాంబేడుకు చెందిన ఓ రైతు ఆ స్థలంలో ఆదివారం మామిడి మొక్కలు నాటించారు. దీంతో సమాచారం తెలుసుకున్న సర్పంచ్ బాలకృష్ణారెడ్డి వెదురుకుప్పం తహసీల్దార్ భారతి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఆదేశాల మేరకు సోమవారం గ్రామసేవకులు మొక్కలను తొలగించారు.

కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు స్పందన

కార్వేటినగరం: ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు ఇండియన్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు సంబంధించి 401 మంది హాజరైనట్లు ఎంపీడీవో రాజారావు తెలిపారు. మండలానికి ఎస్టీలకు 8 యూనిట్లు, ఎస్సీలకు 98, బీసీలకు 83, కాపులకు 56, మైనారిటీలకు పది యూనిట్లు మంజూరు చేశారన్నారు. ఒక్కో అభ్యర్థికి రూ. 2లక్షలు అలాగే ఎస్సీ కార్పొరేషన్ కింద రుణానికి సంబంధించి రూ.1.5 లక్ష నుంచి రూ.2.5లక్ష వరకు ఉంటుందన్నారు. ఈ ఇంటర్వ్యూలో జడ్పీటీసీ సభ్యులు గీతాయాదవ్, ఇండియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస ప్రసాద్, కమిటీ మెంబర్లు శ్రీనివాసులు, చందు, కర్నగం, సరళ పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో ...

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్ పురం మండలంలో 23, 24 తేదీల్లో కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో ఉమావాణి తెలిపారు. 23న ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, సప్తగిరి గ్రామీణ బ్యాంకు కొత్తపల్లె, ఎస్ఆర్ పురం, కత్తిరపల్లె, ఆంధ్ర బ్యాంకు కొత్తపల్లె మిట్ట, ఇండియన్ బ్యాంకు దేవళంపేట బ్యాంకులకు సంబంధించిన హాజరుకావాలని తెలిపారు. అలాగే 24న బీసీ, ఎస్సీ, కాపు, మైనారిటీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని అందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకు రావాలని తెలియజేశారు.

పుత్తూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాయితీతో యూనిట్ల స్థాపనకు స్వయం ఉపాధి కింద దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కమిషనర్ శ్రీహరిబాబు ఓ ప్రకటనలో కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమకు చెందిన విద్యార్హతలు, రేషన్, ఆధార్, బ్యాంకు పాసుపుస్తకాలను తమ వెంట తీసుకురావాలన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో, ఇండియన్ బ్యాంకు మేనేజర్

టీడీపీ ఉపాధ్యక్షుడిగా రామయ్య



వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా చవటగుంటకు చెందిన ఎం.రామయ్యను నియమిస్తూ జీడీనెల్లూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎన్.హరికృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.నాగరాజారెడ్డి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ... పార్టీ ఉన్నతికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎంపీపీ



పంచాయతీ భవన నిర్మాణ భూమి పూజలో ఎంపీపీ తదితరులు

పుత్తూరు: గ్రామాభివృద్ధికిప్రభుత్వం కృషి చేస్తుందని పుత్తూరు ఎంపీపీ మాధవయ్య చెప్పారు. సోమవారం పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం పంచాయతీలో 15 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనానికి ఆయన భూమిపూజ చేశారు. అదే విధంగా అదే పంచాయతీ కైలాసపురంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలకు భవనాలు నిర్మించామన్నారు. అలాగే ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మిస్తామని చెప్పారు. వైస్‌ఎంపీపీ వీరరాఘవులు నాయుడు, ఎంపీడీవో నిర్మలదేవి, ఏఈ శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, సర్పంచ్ లు జయశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు కవిత, పార్టీ మండల అధ్యక్షుడు కరుణ పాల్గొన్నారు.

కుటుంబ విలువలు పెంపొందించండి

పుత్తూరు: కుటుంబ విలువలు పెంపొందించడానికి మహిళలు ప్రధాన పాత్ర పోషించాలని ఫ్యామిలీ కౌన్సిలర్ నాగమణి, పీటీం ఏఎస్ఐ గిరిజ అన్నారు. సోమవారం రాష్ట్రీయ సేవా సమితి కార్యాలయంలో డ్వాక్రా సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ... భర్తలు, పిల్లల ప్రవర్తనలో మార్పు తీసుకు రావాలంటే ఆ ఇంటి మహిళపై ఆధారపడి ఉందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మహిళలు కొంత చొరవ తీసుకోవాలన్నారు. ఒక కుటుంబం సవ్యంగా సాగాలంటే భార్యాభర్తల మధ్య అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో రాస్ సిబ్బంది లోకనాథం, కోమల, రేవతి, ఉష, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

నేలవాలిన వరి

పుత్తూరు: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, బావుల్లోకి నీరు రాకపోయినా చేతికొచ్చిన పంటలు నేలమట్టమవుతున్నాయి. ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో నేలవాలడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వేలకు వేలు వ్యయం చేసి సాగుచేసిన పంట కోతకు వచ్చే సమయంలో నేలపాలు కావడంతో ఆందోళన చెందుతున్నారు. పుత్తూరు మండలంలోని తడుకు, శిరుగురాజుపాళెం, తొరూరు, చెర్లోపల్లి తదితర గ్రామాల్లో వరి నేల వాలింది. దీనికి తోడు కూలీలు అందుబాటులో లేకపోవడంతో కోతలు వాయిదా వేయాల్సి వచ్చిందని రైతులు చెబుతున్నారు. కనీసం యంత్రాల ద్వారా నైనా కోద్దామనుకుంటే చిత్తడిగా ఉండడంతో కుదరడం లేదు. అదే విధంగా ఆరుతడి పంటలైన వేరుశనగ, చెరకు, మొక్కజొన్న చేలల్లో నీళ్లు నిలిచి ఉన్నాయి.



పుత్తూరులో నేలమట్టమైన వరి పైరు

వాడని బోరు బావులు మూసివేయండి

పెద్దమండ్యం: మండలంలో బోర్లు వేసి నీరు పడక వదిలేసిన పాత బోర్లను మూసివేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరి సర్పంచ్‌ లకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ఆయన సమావేశం నిర్వహించారు. పాపేపల్లె దళితవాడ రోడ్డు మరమ్మతులకు గురైందని దాని నిర్మాణ పనులు ప్రారంభించాలని దళితులు కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో వెంటనే పనులు చేపట్టాలని ఎంపీడీవో యుగంధర్, ఎంపీపీ ప్రసాదరెడ్డిలు కోరారు. అర్హులైన వృద్ధులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయకుని ప్రతిమలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

పెద్దమండ్యం: వినాయక చవితికి గ్రామాల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ శంకరమల్లయ్య పేర్కొన్నారు. మైకొసెట్‌కు కూడా ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలన్నారు.

ఆస్పత్రిలో పూర్తిస్థాయి మౌలిక వసతులు

తంబళ్లపల్లె: ఎక్కడా అవకతవకలకు తావులేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానిక ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ ప్రభాకరనాయుడు సూచించారు. ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ కు ఆధునిక పరికరాలు, కొత్త జనరేటర్ ఏర్పాటు, మరుగుదొడ్ల మరమ్మతులు తదితర పనులు పూర్తిచేశామన్నారు. రోగులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, వైద్యులు రాజేశ్వరి, కమిటీ సభ్యులు మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సిద్దమ్మ, కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు.

24న సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

తంబళ్లపల్లె: ప్రభుత్వం నిరుద్యోగుల ఉపాధి కోసం అందిస్తున్న రాయితీ రుణాలకు 24న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2017-18 బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు ఆరోజు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలన్నారు.

కార్పొరేషన్ రుణాలకు..

బి.కొత్తకోట: కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారికి ఈనెల 24న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆరోజు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఆమె కోరారు.

పాఠశాలల తనిఖీ

బి.కొత్తకోట: మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను మండల విద్యాధికారి రెడ్డిశేఖర్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల సముదాయంలో దుర్గంధంపై ఆయన మండిపడ్డారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేదని అన్ని పాఠశాలల్లోనూ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

వాల్మీకిపురం: ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు హౌసింగ్ డీఈ చంద్రశేఖరబాబు సూచించారు. వాల్మీకిపురం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న ఇళ్లను ఏఈ సదాశివరెడ్డితో కలసి ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన ప్రజాసాధికారిక సర్వేలో లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల మంజూరు చేస్తామన్నారు.

మరమ్మతులకు గురైన బయోమెట్రిక్ యంత్రాలు


పనిచేయని బయోమెట్రిక్ యంత్రాలు

పెద్దమండ్యం: ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానం నీరుగారుతోంది. పాఠశాలల్లో బయోమెట్రిక్ మిషన్ల ఏర్పాటుకు ఏజెన్సీలకు ప్రభుత్వం అప్పగించింది. అయితే నిర్వహణ లోపం కారణంగా మరమ్మతులకు గురై చాలా పాఠశాలల్లో బయోమెట్రిక్ మిషన్లు పని చేయడంలేదు. మండలంలో పెద్దమండ్యం, యల్లంవారిపల్లె, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల, వెలిగల్లు, కలిచెర్ల ఉర్దూ హైస్కూళ్లలో రెండునెలల క్రితం బయోమెట్రిక్ యంత్రాలు, ట్యాబ్‌లను ప్రభుత్వం సరఫరా చేసింది. గత కొద్ది రోజులుగా అవి మరమ్మతులకు గురై నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. మరమ్మతులు చేయించాల్సిన ఏజెన్సీ నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. సుమారు 1200 మంది విద్యార్థులు, 70 మంది ఉపాధ్యాయుల హాజరు కోసం బయోమెట్రిక్ యంత్రాలు పంపిణీ చేశారు. కొన్ని పాఠశాలల్లో సిగ్నల్స్ రావడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని బయోమెట్రిక్ యంత్రాలకు మరమ్మతులు చేపట్టాల్సిఉంది.

ఉలవల కోసం రైతుల ఇక్కట్లు



గుర్రంకొండలో జిప్సం పంపిణీ - ములకచెరువులో క్యూలో నిలబడలేక కూర్చొన్న రైతులు

ములకలచెరువు: ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఉలవల కోసం రైతన్నలు సోమవారం నానా అవస్థలు పడ్డారు. గంటలకొద్దీ బారులు తీరాల్సివచ్చింది. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో 300 బస్తాల ఉలవల పంపిణీ చేశారు. ఉదయం 9 గంటలకే బారులు తీరారు.

● గుర్రంకొండ: మండలంలోని 200 మంది రైతులకు 500బస్తాలను పంపిణీ చేశారు. రైతన్నలు జిప్సం వేరుశనగ పంటపై చల్లడంతో అధిక దిగుబడి వస్తుందని ఏవో చంద్రశేఖర్ సూచించారు. ఎంపీఈవోలు సమీన, రిజ్వాన, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ ఉంటేనే ఎరువులు

నిమ్మనపల్లె: ఆధార్‌కార్డు ఎరువులు ఇస్తామని ఏవో నాగప్రసాద్ తెలిపారు. సబ్సిడీపై 160 మంది రైతులకు ఉలవలు పంపిణీ చేశామని ఆయన చెప్పారు. వచ్చేనెల ఒకటి నుంచి రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్ కార్డు వుండాలన్నారు. ఇందుకు ఇప్పటికే ఎరువుల దుకాణాలకు డీబీటీ యంత్రాలను ఇచ్చామన్నారు.

మిట్స్‌లో ఆకట్టుకున్న ఛాయాచిత్ర ప్రదర్శన


ఛాయాచిత్ర ప్రదర్శన

కురబలకోట: ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఛాయాచిత్ర ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. వివిధ రకాల ఫొటోలను అందరూ ఆసక్తిగా తిలకించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఫొటోగ్రఫీ కళ ఎంతో అద్భుతమైనదని దీనిలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రామ్‌కుమార్, కోఆర్డినేటర్ కేవీవీ రాజు పాల్గొన్నారు.

సంకల్ప సిద్ధికి ప్రతిజ్ఞ


సంకల్ప సిద్ధిపై ప్రజలకు వివరిస్తున్న సర్పంచ్ నాగరాజు

నిమ్మనపల్లె: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్పసిద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిమ్మనపల్లె, ముస్టూరు, రాచవేటివారిపల్లె పంచాయతీలో సర్పంచ్ లు నవనిర్మాణ దీక్ష, సంకల్ప సిద్ధిపై ప్రజలకు వివరించారు. ఆరు సూత్రాలను తప్పనిసరిగా పాటిస్తామని అందరిచేత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లు నాగరాజు, శ్రీరాములు, రమణ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

బీసీ రుణాలకు 200 మంది హాజరు


పెద్దతిప్పసముద్రంలో ఇంటర్వ్యూలు

నిమ్మనపల్లె: మండలంలోని ఇండియన్ బ్యాంకు పరిధిలో బీసీ కార్పొరేషన్ రుణాలకు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 200 మంది హాజరయ్యారని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. కమిటీ సభ్యులు ఎంపీపీ పారిజాత, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ లు, బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 370మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

● పెద్దతిప్పసముద్రం: మండలంలోని కందుకూరు సప్తగిరి గ్రామీణ బ్యాంకు, బి.కొత్తకోట ఇండియన్ బ్యాంకు పరిధిలోని గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జడ్పీటీసీ ఈశ్వర్, ఎంపీడీవో డాక్టర్ సి.వేణయ్య, సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ పామీద పాల్గొన్నారు.

మదనపల్లెలో ఇంటర్వ్యూలు వాయిదా

మదనపల్లె రూరల్: మదనపల్లె మండలంలో మంగళవారం నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను ఈనెల 23కి వాయిదా వేసినట్లు ఎంపీడీవో లక్ష్మీపతి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం దేశవ్యాప్తంగా బ్యాంకు అధికారులు సమ్మెకారణంగా వాయిదా వేశామన్నారు.

● కురబలకోట: మండలంలోని ఈనెల 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీపీ భూమిరెడ్డి, ఎంపీడీవో కృష్ణమ్మ తెలిపారు.

ముదివేడు కేజీబీవీ ఎస్‌వోకు అభినందన


ఎస్‌వో మునివెంకటమ్మను అభినందిస్తున్న టీడీపీ ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఖలీల్

కురబలకోట: మండలంలోని ముదివేడు కేజీబీవీ పాఠశాల జాతీయ స్థాయిలో స్వచ్ఛ పాఠశాలగా గుర్తింపు పొందింది. ప్రశంసా పత్రం, రూ.50 వేలు నగదు బహుమతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందజేయనున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత, క్రమశిక్షణ, తరగతి గదుల నిర్వహణ, మెరుగైన విద్యా ప్రమాణాలు వంటివాటి అమలు చేయడంలో కృషిచేసిన ఎస్‌వో మునివెంకటమ్మను టీడీపీ ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఖలీల్, తిమ్మరాయుడు, యల్లారెడ్డి, డిష్‌కుమారి అభినందించారు.

అవకతవకలకు తావివ్వద్దు


శిక్షణలో మాట్లాడుతున్న ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మీప్రసాదరెడ్డి

ములకలచెరువు: మండల మహిళా సమాఖ్యలో ఆర్థిక పరమైన అవక తవకలకు తావివ్వద్దని వెలుగు ప్రాంతీయ సమన్వయ కర్త లక్ష్మీప్రసాదరెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నూతనంగా ఎన్నికైన మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు స్థానిక వెలుగు కార్యాలయంలో ఆయన సోమవారం శిక్షణ ఇచ్చారు. రికార్డుల నిర్వహణ, సమాఖ్యల విధులు, బాధ్యతలు గ్రేడింగ్ విధానం వంటివి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం సుజాత, జీఎంసీ శ్రీనివాసులు, సీసీలు నారప్ప, సంజీవప్ప, తులసి, మహిళా సమాఖ్యల అధ్యక్షురాళ్లు శోభారాణి, రెడ్డెమ్మ, ఈశ్వరమ్మ, రామలక్ష్మి, సరస్వతమ్మ పాల్గొన్నారు.

అధిక ధరలకు ఇసుక విక్రయిస్తే చర్యలు

తంబళ్లపల్లె: మండలంలోని ఎన్టీఆర్ పక్కా గృహాలు, సీసీ రోడ్లు, చెక్‌డ్యాంల నిర్మాణాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురేష్ బాబు హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులతో తన కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. పది కిలోమీటర్ల లోపు ఉంటే ఇసుక లోడింగ్‌కు రూ.350, రవాణా ఖర్చులకు రూ.650, పది కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే కిలో మీటర్‌కు రూ.10 చొప్పున అధికంగా వసూలు చేసుకోవచ్చని చొప్పున ప్రభుత్వం ధరను నిర్ణయించిందని తహసీల్దార్ తెలిపారు. సమావేశంలో వీఆర్వోలు, డీటీ సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగులు మిలియన్ మార్చ్‌కు తరలిరండి

పెద్దతిప్పసముద్రం: సీపీఎస్‌కి వ్యతిరేకంగా వచ్చేనెల ఒకటిన విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌కు ఉద్యోగులందరూ తరలిరావాలని సంఘ నాయకులు మహేష్‌భూపతి పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు కలిగే నష్టాలపై సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రామ్‌ప్రసాద్, లక్ష్మీనారాయణ, జయరామ్, హిదా పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తంబళ్లపల్లె: సీపీఎస్ మిలీనియం మార్చ్ పోస్టర్‌ను స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో త్యాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. భవానీ, శ్రీరాములు పాల్గొన్నారు.

పాఠశాలకు వంట పాత్రల వితరణ

వరదయ్యపాళెం: మండలంలోని గోవర్ధనపురం జడ్పీహైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారీకి అవసరమైన వంట పాత్రలను అమ్మాభగవాన్ సేవాట్రస్టు సభ్యులు సోమవారం వితరణగా అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జీవమ్మ, సర్పంచ్ తిలక్, ట్రస్టు సభ్యులు సునీల్ దాసాజీ, తదితరులు పాల్గొన్నారు.


వంట పాత్రలను అందిస్తున్న జీవమ్మ తదితరులు

ఎరువులను వేలి ముద్రలు వేసే కొనుగోలు చేయాలి

బుచ్చినాయుడుకండ్రిగ: ఇకపై రైతులు ఎరువుల విక్రయ కేంద్రాలలో వేలిముద్రలు వేసి ఎరువులు కొనుగోలు చేయాలని మండల ఏవో సుబ్బారావు తెలిపారు. సోమవారం ఆయన బీఎన్ కండ్రిగలోని గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రంలో రైతులకు ఈ-పాసుపై ఎరువులు కొనుగోలు చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎరువుల విక్రయ కేంద్రాలలో రైతులు ఆధార్ కార్డు తెచ్చి, వేలిముద్రలు వేసి ఎరువులను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ఎరువులు అధిక రేట్లకు విక్రయించే అవకాశం ఉండదన్నారు. ఈ విధానం ఈ నెల నుంచే అమలైనట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రోమోర్ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ సూర్యనారాయణ, రిటైల్ స్టోర్ మేనేజర్ యుగంధర్, రైతులు పాల్గొన్నారు.


వేలిముద్ర వేసి ఎరువులు తీసుకుంటున్న రైతులు

క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పాలి

కేవీబీపురం: అంగన్‌వాడీలో చదివే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలని సీడీపీవో భారతీదేవి అంగన్‌వాడీలకు సూచించారు. సోమవారం ఆమె కేవీబీపురంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి చిన్నారులతో మాట్లాడారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ అంగన్‌వాడీకి వచ్చే చిన్నారుల జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, తల్లిదండ్రుల ఫోన్ నెంబరు సేకరించి కార్యాలయానికి పంపాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యుత్, తాగునీరు తదితర అంశాలకు అయ్యే ఖర్చు ఆయా గ్రామ సర్పంచ్‌లే భరించాలన్నారు. మండలంలో సొంత భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు త్వరలోనే నూతన భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

'సంకల్ప సిద్ధి'ని సద్వినియోగం చేసుకోవాలి

కేవీబీపురం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు ప్రకాష్ బాబు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ...స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుధ్యం, పొగలేని పొయ్యి, అందరికీ ఇళ్లు తదితర అంశాలపై గ్రామాల్లోని సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ విశ్వనాథ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ మీటర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈ మాట్లాడుతూ మరుగుదొడ్ల బిల్లులు రానివారు కార్యాలయాల్లో సంప్రదించి బిల్లులు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, ఎంపీడీవో నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ కిరణ్‌యాదవ్, జడ్పీటీసీ వాణి, టీడీపీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్, ఈవోపీఆర్డీ, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణం చేస్తున్న తహసీల్దార్ తదితరులు

మగ్గాలను తరలించమనడం తగదు


వినతి పత్రాన్ని అందిస్తున్న చేనేత సంఘం నాయకులు

వరదయ్యపాళెం: తమకు జీవనాధారమైన మగ్గాలను వేరే ప్రాంతాలకు తరలించాలని స్థానిక ఎస్‌ఐ తమను వత్తిడి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని సోమవారం చేనేత కార్మిక సంఘం నాయకులు తహసీల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందించారు. మండలంలోని గోవర్ధనపురంలో జనావాసాల్లో ఏర్పాటు చేసిన మరమగ్గాలతో శబ్ద కాలుష్యం ఏర్పడుతుండడంతో స్థానికులు కోర్టును ఆశ్రయించారు. దీంతో మరమగ్గాలను నివాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోర్టు స్థానిక పోలీసులను ఆదేశించింది. దీంతో ఎస్‌ఐ మరమగ్గాలను నివాసాలకు దూరప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు. దీంతో తమకు న్యాయం చేయాలని వారు తహసీల్దార్‌ను వేడుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోపి, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం

ఏర్పేడు: ఒకే టీకాతో రెండు వ్యాధులు దరి చేరకుండా చూడవచ్చని చిందేపల్లె సర్పంచ్ మంజుల పేర్కొన్నారు. మండలంలోని దుర్గిపేరి, చిందేపల్లె, నచ్చనేరి గ్రామాలలోని పాఠశాలల విద్యార్థులకు సోమవారం వైద్యసిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంఆర్ టీకాను వేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పాఠశాలకు కుర్చీల వితరణ


కుర్చీలు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ఏర్పేడు: మండలంలోని కందాడ అంగన్‌వాడీ పాఠశాలకు ప్రజాప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో 20 కుర్చీలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు కన్వీనరు చంద్రశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్త కుసుమాంబ, ప్రజాప్రగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి


కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో జ్యోతి

ఏర్పేడు: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు కూలీల సంఖ్యను పెంచి, చెరువుల్లో జరుగుతున్న ఇంకుడు గుంతలు, ఫారంపాండ్ పనులను వేగవంతం చేయాలని ఏపీవో జ్యోతి ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లకు సూచించారు. సోమవారం ఆమె మండలంలోని రాజులపాళెం, పంగూరు, రాజులపాళెం ఎస్టీకాలనీల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ గ్రూపుల్లో చేరి ఉపాధి పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రికార్డులను సక్రమంగా ఉంచండి

ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా ఉంచాలని ఉపాధి హామీ పథకం సంచాలకుడు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సోమవారం ఆయన ఏపీవోతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తగిన సూచనలు చేశారు.

మా భూములు శ్రీసిటీ పేరిట రికార్డు చేయడం తగదు

వరదయ్యపాళెం: తమ భూములను రెవెన్యూ అధికారులు శ్రీసిటీ పేరిట రికార్డులను ఆన్‌లైన్ చేయడం తగదని, తమ భూవివరాలు తమ పేరిటే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండలంలోని శ్రీహరికోటకాలనీ, తొండూరుసొసైటీ వాసులు సోమవారం తహసీల్దారు శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందించారు. అలాగే శ్రీసిటీ యాజమాన్యం సొసైటీ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని లేకుండా చేసేందుకు చేపడుతున్న చర్యలను అడ్డుకోవాలని వారు కోరారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బాధితులకు హామీ ఇచ్చారు.


తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందిస్తున్న శ్రీహరికోటకాలనీ, సొసైటీ వాసులు

టాస్క్‌ఫోర్స్ పోలీసులపై దాడి కేసులో 8 మంది అరెస్టు

బుచ్చినాయుడుకండ్రిగ:మండలంలోని పద్మావతీపురం గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులపై గ్రామస్థుల దాడి చేసిన ఘటనలో 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రామ్‌మోహన్ సోమవారం తెలిపారు. ఆదివారం పద్మావతీపురం గ్రామస్థులు వినాయక చవితి చందాల విషయంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులపై దాడి చేసిన విషయం విదితమే.

ఈ విషయమై తిరుపతి అర్బన్ ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, గ్రామంలోని మణి, శివశంకర్, నాగరాజు, ఈశ్వరయ్య, మంగమ్మ, శీనయ్య, రాజేష్, చెంగయ్యను అరెస్టు చేశారు. వారిని శ్రీకాళహస్తి కోర్టులో హాజరు పరచగా 15 రోజులు రిమాండ్ విధించి, నెల్లూరు సబ్ జైలుకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

జిప్సంను సద్వినియోగం చేసుకోండి

ఏర్పేడు: మండలంలో భూసార పరీక్ష చేసుకుని, భూసార శాతం తక్కువ ఉన్న పొలం రైతులు ప్రభుత్వం చంద్రన్న భూసార పరిరక్షణ పథకం కింద ఉచితంగా అందిస్తున్న జిప్సంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నాగరాణి అన్నారు. సోమవారం ఆమె మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో జిప్సం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుహర్‌లత, ఏఈవో నాయక్, మండల టీడీపీ నాయకులు మనోహర్ నాయుడు, పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

శీతలపానీయం సేవించిన వివాహితకు అస్వస్థత

శ్రీకాళహస్తి అర్బన్: శీతల పానీయం సేవించి శైలజ (30) అస్వస్థతకు గురికావడంతో ఆమె భర్త పోలీసులను ఆశ్రయించాడు. బాధితురాలి భర్త చెన్నూరు మునిచంద్ర కథనం మేరకు... శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లె దళితవాడకు చెందిన మునిచంద్ర కూలి పనులు చేస్తుంటాడు. సోమవారం అతడు సొంతపనిపై భార్య శైలజతో శ్రీకాళహస్తి పట్టణానికి వచ్చాడు. స్థానిక శకుంతల థియేటర్ సమీపంలో ఓ కూల్‌డ్రింక్ షాపులో ప్రముఖ కంపెనీ శీతలపానీయం తాగిన శైలజకు వెంటనే వాంతులు అయ్యాయి. వెంటనే ఆమెను సమీపంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించాడు. అనంతరం కాసేపటికి విరేచనాలు కావడంతో అస్వస్థతకు గురైంది. దీంతో తమకు న్యాయం చేయాలంటూ మునిచంద్ర శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదును పరిశీలిస్తామని తెలిపారు.


శీతలపానీయం సీసాను చూపుతున్న మునిచంద్ర

విద్యార్థినులకు న్యాప్‌కిన్లు ఇవ్వాలి

మదనపల్లె రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్లు పంపిణీ చేయాలని ఎంపీపీ సుజన డిమాండ్ చేశారు. స్థానిక సీఎల్ఆర్సీ భవనంలో పోర్డు సంస్థ సోమవారం నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలల్లో ఉచిత న్యాప్‌కిన్ల పంపిణీ నిలిపివేయడంతో విద్యార్థినులు ఐదు రోజుల పాటు పాఠశాలకు రాలేకపోతున్నారన్నారు. పోర్డు సంస్థ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులో మరు గుదొడ్ల వద్ద మహిళల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనిఆరోపించారు. గ్రామజ్యోతి సుభద్ర మాట్లాడుతూ మరుగుదొడ్ల వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు సుబ్బలక్ష్మి, లక్ష్మి, కుళ్లాయమ్మ, మెప్మా సీవోలు మాధవి,మస్తాని, శాంతమ్మ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి



కులవివక్ష పోరాట సమితి సభ్యుల ధర్నా

మదనపల్లె టౌన్: వన్‌టౌన్ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కులవివక్ష పోరాట సమితి స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట హైవేపై సోమవారం రాస్తారోకో చేసింది. ఈ సందర్భంగా సమితి నాయకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ శిరీష, గీతాంజలిలనుఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రెండు రోజుల పాటు స్టేషన్‌లో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమని మండిపడ్డారు.

'ప్రైవేటు స్కూల్ కరెస్పాండెంట్లపై దాడి హేయం'

మదనపల్లె రూరల్: కర్నూల్ జిల్లాలో ప్రైవేటు స్కూల్ కరెస్పాండెంట్లపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని మదనపల్లె ఆ సంఘ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక గౌతం స్కూల్‌లో సోమవారం నిర్వహించిన ప్రైవేటు స్కూల్స్ యజామానులలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి శర్మ, కోశాధికారి రమణా రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, మనోహర్, సందాని పాల్గొన్నారు.

వనిత క్యాట్‌కార్డుల మేళా

బి.కొత్తకోట: మండలంలో ఆర్టీసీ సిబ్బంది వనిత క్యాట్‌కార్డుల మేళా నిర్వహించారు. ఆర్టీసీ సిబ్బంది శంకర్‌రెడ్డి, దామోదర్, నారాయణస్వామి, బాబ్జి పాల్గొనారు.

మోడల్ స్కూల్ హాస్టల్ తనిఖీ

పెద్దమండ్యం: మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌ను మోడల్ స్కూల్ ఏడీ విజయలక్ష్మి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతులు, భోజనం నాణ్యతను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల విద్యాభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఎస్ఏ, డీవైఈవో మేరీ ప్రేమలక్ష్మి, ప్రిన్సిపాల్ రెడ్డిరాజశేఖర్, వార్డెన్ నాగేశ్వరమ్మలు పాల్గొన్నారు.

గ్యాస్ స్టౌల పంపిణీ

గుర్రంకొండ: మండలంలోని చిట్టిబోయనపల్లె, తలారివాండ్లపల్లె అంగన్ వాడీ కేంద్రాలకు గ్యాస్ స్టౌలు అందజేశారు. కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలని ఈవో పవన్ కుమార్ అన్నారు.

సక్రమంగా పనిచేస్తే సమస్యలెందుకొస్తున్నాయి ?

తహసీల్దార్ల తీరుపై సబ్‌కలెక్టర్ అసంతృప్తి

మదనపల్లె టౌన్: తహసీల్దార్లు సక్రమంగా పనిచేస్తుంటే ప్రతి సోమవారం సమస్యలపై ఇంత మంది ప్రజలు ఎందుకు వస్తున్నారంటూ తహసీల్దార్ల తీరుపై సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. మండల స్థాయిలో సమస్యలపై సరైన రీతిలో స్పందించకపోవడంతో ప్రజలు ప్రతి సోమ వారం అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. తహసీల్దార్లు తమ పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించారు.

● బసినికొండ కాలనీ మస్జిద్-ఎ-బిలాల్ వీధిలోఐరన్ ఫ్యాక్టరీని తొలగించాలని వైసీపీ కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి ఆధ్వర్యంలో స్థానికులు వినతిపత్రం అందజేశారు. ● పెద్దమండ్యం మండలం ఆకుమాను గుట్ట ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేశారు. 2016 సంవత్సరానికి రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు కావడంలేదని తెలిపారు. ● కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం హంద్రీ-నీవా ప్రా జెక్టు కాలువకు 18 నెలల క్రితం తనకున్న 3.30 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నష్టపరిహారం మంజూరు కాలేదని రైతు వెంకటేష్ ఫిర్యాదు చేశారు. ● కురబలకోట మండలం అంగళ్లు సమీపంలోని చేనేత నగర్‌లో 3 ఎకరాల భూమిని ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడని రాణెమ్మ ఫిర్యాదు చేశారు. ● కలకడ మండలం సింగనవడ్డిపల్లెలో పొలానికి వెళ్లే దారిని ఓ రైతు ఆక్రమించాడని తెలిపారు.



ఐరన్ గోడౌన్‌ను తొలగించాలని సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి

కొడుకులు తరిమేస్తున్నారు : వృద్ధుల ఆవేదన



సాంబశివ

కన్న కొడుకులే తిండి పెట్టకుండా ఉన్న ఆస్తిని లాక్కొని ఇంటి నుంచి తరిమేసారని సబ్‌కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. రామిరెడ్డి లేఅవుట్‌లో సొంత ఇల్లు ఉందని, ఆ ఇంటిని తన కుమారుడు లాక్కొని తనను బయటకు గెంటేశాడన్నారు. ప్రస్తుతం నిమ్మనపల్లె మండలం పిట్టావాండ్లపల్లెలోని ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకుంటున్నట్లు మదనపల్లె పట్టణం రామిరెడ్డిలేవుట్‌కు చెందిన సాంబశివ(75) చెప్పారు. ప్రస్తుతం తనకు ఒక కాలు, చెయ్యి పనిచేయడం లేదని ఆరోగ్యం కుదుట పడేందుకు చికిత్సలు చేయించాలని కోరుతున్నాడు.



నాగరత్నమ్మ , జనార్ధన్

అలాగే పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశాడు. అలాగే మదనపల్లె మండలం దేవతా నగర్‌కు చెందిన నాగరత్నమ్మ, జనార్ధన్‌లు దంపతులు తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, వీరిలో ఒక కుమారుడు తనకున్న ఇంటిని ఆక్రమించికుని ఇంటి నుంచి గెంటేశాడన్నారు. తాము ప్రస్తుతం అద్దె ఇంట్లో నివాసముంటున్నామని అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

బీసీ హాస్టల్ విద్యార్థుల ధర్నా

మదనపల్లె రూరల్: తమ హాస్టల్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట మదనపల్లె పట్టణంలోని బీసీ కళాశాల బాలికల హాస్టల్ విద్యార్థులు సోమవారం ధర్నా చేశారు. మూడేళ్లుగా హాస్టల్‌లో తాగునీటి సమస్యతో అవస్థలుపడుతున్నామన్నామ ని విద్యార్థినులు వాపోయారు. గతంలో ఆందోళనలు చేస్తే వారం రోజులు నీరు అందించి తరువాత నిలిపివేశారన్నారు. హాస్టల్‌కు ప్రతిరోజూ ఒక తాగునీటి ట్యాంకర్ పంపుతామని, సమస్య రానీయకుండా చూసుకుంటామని మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు. వీరికి మద్దతుగా ఏఐఎస్ఎఫ్ నాయకులు జె.విశ్వనాథ్, పవన్ కుమార్, సుబ్బరాయుడు, గురవయ్య, రాజశేఖర్, హరిత, శశికళ తదితరులు పాల్గొన్నారు.



26న ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శివప్రసాద్

మదనపల్లెటౌన్: హౌసింగ్ ఫర్ ఆల్ పథకానికి ఈనెల 26న భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ము న్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడతలో పట్టణానికి 1092 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికి 600 గృహాల పనులు జరుగుతున్నాయన్నారు. రెండో విడతలో మూడు వేల గృహాలు మంజూరయ్యాయని చెప్పారు. ఇందుకు కోళ్లబైలు పంచాయతీలో 29 ఎకరాల స్థల సేకరించామన్నారు. లబ్ధిదారుడు రూ.75 వేలు చెల్లిస్తే, రూ.2.85 లక్షల ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఉంటుందన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, కౌన్సిలర్లు బాబునాయుడు, సుమంత్ కళ్యాణ్, బండి నాగరాజు, రామిశెట్టి ఆంజనేయులు, మందపల్లె వెంకటరమణ, పసుపు రవి, లక్ష్మీదేవి, రాధ, జయమ్మ పాల్గొన్నారు.

మహిళా గ్రూపులకు వనిత క్యాట్ కార్డులు



ఎంపీడీవోతో చర్చిస్తున్న ఆర్టీసీ డీఎంలు పెద్దన్నశెట్టి, గజలక్ష్మి

మదనపల్లె రూరల్: వెలుగు మహిళా గ్రూపులోని సభ్యులకు వనిత క్యాట్ కార్డులు పంపిణీ చేస్తామని ఆర్టీసీ వన్, టు డిపోల మేనేజర్లు పెద్దన్నశెట్టి, రాజగజలక్ష్మి వెల్లడించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీపతి, వెలుగు ఏపీఎం సుబ్రహ్మణ్యంతో ఆర్టీసీ అధికారులు సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పల్లె వెలుగు బస్ సర్వీసులు నష్టాల్లో నడుస్తున్నాయని, ఈ మార్గాల్లో ప్రజలు ఆర్టీసీ ఆదరించేలా వనిత క్యాట్ కార్డు మేళా నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు రూ.100 చెల్లించి ఈ కార్డు తీసుకుంటే వారి కుటుంబంలోని వ్యక్తులందరూ 10 శాతం రాయితీతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని, రూ.లక్ష దాకా ప్రమాద బీమా వ స్తుందన్నారు. దీనిపై మహిళలకు అధికారులు అవగా హ న కల్పించాలన్నారు. సమావేశంలో ఆర్టీసీ అధికారులు శివప్రసాద్, బీవీ రమణ, విజయ్‌బాబు, వేణుగోపాల్ తదితరులు పాలొన్నారు.

'భారత రాజపత్రం వికలాంగుల హక్కులచట్టం-2016' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి

మదనపల్లె టౌన్: దివ్యాంగుల నూతన చట్టం రాజముద్ర పుస్తకాన్ని సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి సోమవారం ఆవిష్కరించారు. వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వికలాంగులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీకి చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు మౌలాలి, క్రిష్ణమూర్తి, రాజు, సోమశేఖర్, వెంకటేష్, ప్రభాకర్, మధుకుమార్, రమణ, పద్మనాభరెడ్డి, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరాములు జన్మదిన వేడుకలు

మదనపల్లె రూరల్: టీడీపీ మీడియా రాష్ట్ర అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు జన్మదిన వేడుకలు స్థానిక బుగ్గకాలువలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాము లు కేక్‌కట్ చేసి టీడీపీ నాయకులకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నేత రాందాస్‌చౌదరి మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి నుంచి రూ.8 కోట్ల సాయం అందించడంలో శ్రీరాములు కృషిని కొనియాడారు. బోడెపాటి శ్రీనివాస్, కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా నుంచి వచ్చిన త్రిరాష్ట్ర సేవా సంఘం నాయకులు హరినాథ్, పార్థసారథి, టీడీపీ నేతలు మల్లికార్జుననాయుడు, మార్పురి సుధాకర్, బోర్‌వెల్ సుధాకర్, రిటైర్ట్ ఏఎస్పీ పెద్దయ్యలు శ్రీరాములుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బర్మావీధిలోని చైతన్య అనాథాశ్రమంలో చిన్నారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కడప, అనంతపురం జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో అభిమానులు, మండల టీడీపీ నాయకులు జంగాల శివరామ్, గంగారపు బాబురెడ్డి, నిమ్మనపల్లె రాజన్న, శేషాద్రి, సర్పంచ్‌లు ఖాదర్‌ఖాన్ , ఆర్కే శీనా, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జన్మదిన కేక్‌కట్ చేసిన శ్రీరాములుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మదనపల్లె టీడీపీ నేతలు

వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

మదనపల్లె అర్బన్: ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డేను పురస్కరించుకుని సోమవారం పట్టణానికి చెందిన హెల్పింగ్ మైండ్స్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు పట్టణంలోని వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శన వేళలు

ఉదయం: 4.45 గంటలకు గోపూజ, 5.00కు సుప్రభాత సేవ, 6.00, 7.00, 10.30 గంటలకు అభిషేకాలు **సాయంత్రం:** 5.00 గంటలకు నాలుగవ కాలాభిషేకం

ఉదయం: 6నుంచిరాత్రి 8:30 గంటలవరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు **సాయంత్రం:** 6.30 గంటలకు దీపారాధన **రాత్రి:** 9.30 గంటలకు ఏకాంత సేవ

ఊరి కోసం... ఒక్కటైన యువత

● రూ.3 లక్షల నిధులతో దక్షిణ కైలాస్‌నగర్‌లో రోడ్డు నిర్మాణం

శ్రీకాళహస్తి అర్బన్: ఊరి కోసం యువత ఒక్కటైంది. అధికారుల చుట్టూ తిరిగి విసుగెత్తి... ప్రజా చందాలతో రూ.3 లక్షలు సమకూర్చుకుని సుమారు అరకిలోమీటరు మేర గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేసుకుంటున్నారు. దీంతో పాటు పలు మౌలిక వసతుల కల్పనపైన దృష్టి సారించిన దక్షిణకైలాసనగర్ యువత అందరికీ ఆదర్శంగా నిలిచారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్న దక్షిణ కైలాసనగర్‌లో 500కు పైగా గృహాలు ఉన్నాయి. ఇక్కడ నివసించేవారంతా ఉద్యోగులు, సంపన్నులే. దాదాపు అన్నీ బహుళ అంతస్థుల భవనాలే. కాలనీలో మౌలిక వసతుల కల్పనపై కాలనీవాసులు ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగారు. అయినా ఎవ్వరూ పట్టించుకోలేదు. దీంతో ఈ ప్రాంత యువత స్థానికుల నుంచి రూ.3 లక్షల చందాలు వసూలు చేశారు. వాటితో అధ్వానంగా ఉన్న స్థానిక మట్టిరోడ్డును గ్రావెల్‌తో చదును చేసుకున్నారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండు నుంచి కాలనీ వరకు సిమెంటు రోడ్డుపై సొంతనిధులతో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో చక్రాల మురళి, సుబ్రహ్మణ్యం నాయుడు, నవీన్ నాయుడు, వరుణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ కైలాస్‌నగర్‌లో రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్న యువత

మెరుగైన వైద్యసేవలే లక్ష్యం

శ్రీకాళహస్తి అర్బన్: పేదలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని టీడీపీ పట్టణాధ్యక్షుడు, పురపాలక సంఘ వైస్ చైర్మన్ ముత్యాల పార్థసారధి అన్నారు. ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి సిఫార్సుతో కలెక్టర్ ప్రద్యుమ్న సోమవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి డెవలప్‌మెంట్ సొసైటీని ధ్రువీకరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీలో అధ్యక్షుడిగా ముత్యాల పార్థసారధి, కన్వీనరుగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బాలసుబ్రహ్మణ్యం,సభ్యులుగా ఉమ,ప్రబాకర్ నాయుడు, శంకరప్రసాద్‌రెడ్డి ఎంపికయ్యారు. నూతన కమిటీ సోమవారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో సమావేశమైంది. అధ్యక్షుడు పార్థసారధి మాట్లాడుతూ ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు, వార్డుల్లో మార్పులు, అత్యాధునిక వైద్యపరికరాలు సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్‌ఎంవో రాణి ప్రమీల, సివిల్ సర్జన్ రమేష్ చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఏబీవీపీ కన్వీనర్‌గా హరి

శ్రీకాళహస్తి: అఖిలభారత విద్యాపరిషత్ శ్రీకాళహస్తి కన్వీనరుగా హరి ఎంపికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19, 20వ తేదీలలో మదనపల్లెలో జరిగిన రాష్ట్ర సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షుడు తిరుమలరెడ్డి జిల్లాల వారీగా కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తికి హరిని ఎంపిక చేస్తూ నియామకపత్రాన్ని అందజేశారు.

సొంత భవనంలోకి మార్పునకు విక్రమ్ కళాశాలకు అనుమతి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): శ్రీకాళహస్తిలో శ్రీ భ్రమరాంబ ఎడ్యుకేషనల్ సొసైటీ కింద నిర్వహిస్తున్న విక్రమ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలకు ఇప్పటి వరకూ సొంత భవనం లేదు. ఇప్పటి వరకూ అద్దె భవనంలో నిర్వహిస్తూ వచ్చారు. తాజాగా సంబంధిత కాలేజీ సొంత భవనాన్ని నిర్మించుకుంది. ఈ కాలేజీని లీజు భవనం నుంచీ సొంత భవనానికి మార్చుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్వాహకులు ఎస్వీయూ ఉన్నతాధికారును కోరారు. ఈ మేరకు కాలేజీ భవన మార్పునకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు ఎంపీ పర్యటన

శ్రీకాళహస్తి: తిరుపతి పార్లమెంటు సభ్యుడు వరప్రసాద్ మంగళవారం శ్రీకాళహస్తిలో పర్యటించనున్నట్లు వైసీపీ అధికార ప్రతినిధి ఎ.శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని సమస్యలు తెలుసుకునేందుకు ఎంపీ పర్యటించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న తమ కార్యాలయంలో ఎంపీ అందుబాటులో ఉంటార, ప్రజలు తమ సమస్యలు అక్కడే ఎంపీకి విన్నవించుకోవచ్చని ఆయన సూచించారు.

24న కార్పొరేషన్ రుణాలకు ఇంటార్వ్యూలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీల కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 24న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటార్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీపీ ఇందిర తెలిపారు.

23, 24వ తేదీలలో ఏర్పేడులో...

ఏర్పేడు: మండలంలో స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకున్న యువతకు 23, 24వ తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చిన్నరెడ్డెప్ప సోమవారం తెలిపారు. ఏర్పేడులోని ఆంధ్రాబ్యాంకు, సప్తగిరిగ్రామీణ బ్యాంకు, పాపానాయుడుపేటలోని ఆంధ్రాబ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, రేణిగుంటకు చెందిన ఓవర్సీస్ బ్యాంకుకు చెందిన అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.

శ్రీకాళహస్తి

సాయిరాం	:	లై
బలరాం	:	గౌతమ్‌నందా
శ్రీనివాస	:	ఫిదా
విజయలక్ష్మి	:	నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	:	ధర్టీగేమ్
రామచంద్ర	:	జయ జానకీ నాయక

మట్టి వినాయకుడిని పూజిద్దాం

శ్రీకాళహస్తి: మట్టి వినాయకుడి విగ్రహాలను పూజిద్దామని శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి పిలుపునిచ్చారు. పట్టణంలోని పౌరసంక్షేమ సంస్థ వారు మట్టి వినాయక విగ్రహాల వాడకంపై ప్రచురించిన కరపత్రాలను సోమవారం పీఠాధిపతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వలన పర్యావరణం కలుషితమవుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను వాడటం ఉత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసంక్షేమ సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, దామోదరం గౌడ్, బాలాజీ గుప్త తదితరులు పాల్గొన్నారు. కాగా, యువతరం సేవాసమితి ఆధ్వర్యంలో కూడా మట్టి విగ్రహాలపై పట్టణంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.

ఆక్రమణదారులతో పూజలకు అటంకం

శ్రీకాళహస్తి అర్బన్: పట్టణంలోని నాగులగుంట ప్రాంతంలో ఆక్రమణదారుల తీరుతో వినాయకుడి పూజలకు ఆటకం ఏర్పడుతోందని కాలనీవాసులు సోమవారం శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత 15 సంవత్సరాలుగా నాగులగుంటలో వినాయస్వామి గుడిని నిర్మించుకుని పూజలు చేసుకుంటున్నామన్నారు. అయితే కొందరు గుడి స్థలాన్ని ఆక్రమించి, పూజా కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రానున్న వినాయకచవితి ఉత్సవాలకు ఆక్రమణదారులు వివాదం సృష్టించే ప్రమాదమున్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులకు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా ఉంటాం

శ్రీకాళహస్తి: వృద్ధులకు అండగా ఉంటామని నవభారత్ యువజన సంఘం నాయకుడు రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన సీనియర్ సిటిజన్స్‌డేను పురస్కరించుకుని పట్టణంలోని సన్నిధివీధిలో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సంఘం ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసు, ఢిల్లీకుమార్, వాసుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

అప్రమత్తతతో అగ్నిప్రమాదాలు దూరం

శ్రీకాళహస్తి అర్బన్: అప్రమత్తంగా వ్యవహరిస్తే అగ్నిప్రమాదాలు దూరం చేసుకోవచ్చని శ్రీకాళహస్తి అగ్నిమాపక అధికారి సుబ్బారావు వివరించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కార్గిల్ సెంటర్ వద్ద సోమవారం స్థానికులకు అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ప్రమాదాల సమయంలో క్షతగాత్రులను రక్షించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అల్లాస్వామి, ఉదయ్‌భాస్కర్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

28న విజయవాడలో అమిత్ షా సభ

శ్రీకాళహస్తి: భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేవైఎం పట్టణాధ్యక్షుడు పాండు పిలుపునిచ్చారు. పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ కల్యాణమండపంలో సోమవారం బీజేపీ యువమోర్చా నాయకుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా పాండు మాట్లాడుతూ ఈ నెల 28న విజయవాడలో జరగనున్న అమిత్ షా సభకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

కిడ్నీ రోగికి ఆర్థికసాయం

శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరాంనగర్‌కాలనీలో నివాసముంటూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బీదవాడైన మునిరత్నంకు సోమవారం టీడీపీ నాయకులు రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. ఇందులో హరనాథ్ నాయుడు రూ.5 వేలు, ప్రసన్నకుమారి రూ.2 వేలు, కేఎన్ ఎన్ ఫౌండేషన్ వారు రూ.వెయ్యి, కౌన్సిలర్ విజయకుమార్ రూ.వెయ్యి, సర్పంచ్ చంద్రశేఖర్ నాయుడు రూ.వెయ్యి వంతున అందించారు. కార్యక్రమంలో ప్రసాద నాయుడు, జయ, మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం చేస్తున్న టీడీపీ నేతలు

తపాలా ఉద్యోగుల నిరసన ప్రదర్శన

శ్రీకాళహస్తి: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు సోమవారం శ్రీకాళహస్తిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తపాలా ఉద్యోగులు ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో వారు నిరసన ర్యాలీ నిర్వహించారు.

'మెట్రో' సేవలను వినియోగించుకోండి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి - తిరుపతి మధ్య నడిచే నాన్‌స్టాప్ మెట్రోబస్సుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బాలాజీ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రస్తుతం మెట్రో బస్సులు నాన్‌స్టాప్ సర్వీసులుగా నడుపుతున్నామన్నారు. అయితే వాటిని భక్తులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాత్రి 8 నుంచి ఉదయం 7 గంటల వరకు రేణిగుంట, ఏర్పేడు, మల్లవరం, ల్యాంకో ఇండస్ట్రీస్ ప్రాంతాల్లో స్టాపింగ్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక టిక్కెట్లు ముద్రించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని సోమవారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వారిలో ఐఎఫ్ఎస్ అధికారి త్రినాధ్, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ ఉన్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు గురవయ్య నాయుడు, వీఆర్వోల సంఘం నేత భక్తవత్సల నాయుడు, పీఆర్వో హరిబాబు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.1.10 లక్షల విరాళం


విరాళం అందిస్తున్న వాణిరాజ్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన ఎల్.వాణీరాజ్ కుటుంబ సభ్యులు సోమవారం రూ.1.10 లక్షలు విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు విరాళం స్వీకరించి, దాతలకు స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు నారాయణ యాదవ్, కె.రమేష్, లోకనాధం నాయుడు, బాలాజీ, జయగోపాల్, కె.ఉమ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

శ్రీకాళహస్తి రూరల్: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవాలని ఎంపీడీవో రమణ ప్రసాద్ సిబ్బందికి సూచించారు. మండల కార్యాలయంలో సోమవారం ఆయన అధికారులతో మాట్లాడుతూ... నీరు-ప్రగతి, ఉద్యానవనశాఖ, వనం-మనం, స్వచ్ఛభారత్ , గృహ నిర్మాణం, ఉపాధి తదితర శాఖలలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని సూచించారు.

కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు 258 మంది హాజరు

పీలేరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల రుణాల మంజూరుకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 258 మంది హాజరయ్యారని ఎంపీడీవో వసుంధర తెలిపారు. వివిధ కార్పొరేషన్లకు 981 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వివిధ బ్యాంకుల మేనేజర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

రైతులపై ఏవో చిటపటలు

- చిన్నబోయిన రైతాంగం
- ఉలవల కోసం ఇబ్బందులు

పీలేరు : పట్టణంలోని మార్కెట్ యార్డులో సోమవారం రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఉలవలను పంపిణీ చేశారు. విషయం తెలుసుకున్న రైతాంగం పెద్ద ఎత్తున మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఇన్‌చార్జి వ్యవసాయశాఖాధికారిణి శ్రీలత రైతులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారు చిన్నబోయారు. అదే సమయంలో పోలీసులు రైతుల పట్ల ఓవరాక్షన్ చేయడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. ఒకే సారిగా పెద్ద సంఖ్యలో రైతాంగం తరలిరాగా, వారికి సర్దిచెప్పి అందరికీ ఉలవలు పంపిణీ చేయాల్సిన ఏవో నిర్లక్ష్య ధోరణితో రైతులపై కస్సుబుస్సులాడుతూ పంపిణీలో జాప్యం చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. అక్కడే ఉన్న వ్యవసాయశాఖ ఏడీఏ రేణుకాదేవి రైతుల పట్ల సానుకూలంగా స్పందించాలని ఏవోకు తెలిపినా ఆమె పట్టించుకోక పోవడం విమర్శలకు దారితీసింది. పోలీసులు కూడా రైతులను క్యూ లైనులో పంపవలసి ఉన్నా సహనంగా వ్యవహరించకుండా రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

కాగా, కొందరు రైతులు ఏవో తీరు, పోలీసుల ప్రవర్తనతో ఈ ఉలవలు మాకొద్దు అంటూ వెనుదిరిగారు.

కలికిరి: స్థానిక సింగిల్‌విండో కార్యాలయం వద్ద వందశాతం రాయితీతో ప్రభుత్వం సరఫరా చేసిన ఉలవలు, జిప్సం కోసం అధిక సంఖ్యలో రైతులు తరలిరావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసింది.


పీలేరులో ఉలవల కోసం తరలివచ్చిన రైతాంగం

సమస్యల పరిష్కారం కోసం డాక్‌సేవక్‌ల నిరసన

పీలేరు : సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ డాక్ సేవకులు సోమవారం పీలేరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు, వాల్మీకిపురం బ్రాంచీల డాక్ సేవక్‌ల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆరు రోజులుగా జీడీఎస్‌లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.జీడీఎస్‌ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, రాధాకృష్ణ, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రాలకు ఎరువుల పంపిణీ

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలోని చంద్రన్న రైతు క్షేత్రాలకు ఎరువులు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి సంజీవరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీలో ఏర్పాటు చేసిన చంద్రన్న రైతు క్షేత్ర రైతులకు ఎకరాకు నాలుగు బస్తాల జిప్సం, ట్రైకో డెర్మావిరిడి, రైజోబియ్యం, పీబీఎస్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకుని, దానికి అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లత, ఎంపీఈవోలు సుమతి, దీపిక, మంజుల, తదితరులు పాల్గొన్నారు.


ఎరువులు పంపిణీ చేస్తున్న అధికారులు

జాతీయస్థాయి టెనికాయిట్ పోటీలకు పీలేరు విద్యార్థిని

పీలేరు: మండలంలోని రేగళ్లు ఉన్నత పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థిని సుమతి జాతీయస్థాయి అండర్-14 టెనికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం అనూరాధ తెలిపారు. సుమతి కదిరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. దీంతో కేరళలోని తిరుచూర్‌లో సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకూ జరగబోవు జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. సమతిని హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

కారు బోల్తా : ఒకరికి గాయాలు

పీలేరు: మండలంలోని తలపుల రెడ్డివారి పల్లె సమీపంలో సోమవారం రాత్రి ఇనోవా కారు బోల్తాపడి కడపకు చెందిన ట్రావెల్స్ నిర్వాహకుడు జి.అన్నయ్య (43) తీవ్రంగా గాయపడ్డాడు. కడప హౌసింగ్‌కాలనీకి చెందిన అన్నయ్య ఎర్రావారిపాళెం మండలం ఉస్తికాయలపెంటకు వెళ్లి తిరుగు ప్రయాణంలో పీలేరు వైపు వస్తుండగా కారు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో కుడికాలు విరిగిన అన్నయ్యను 108లో పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా రమణ

కల్లూరు : పులిచెర్ల మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా కేవీ రమణను నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేశ్ తెలిపారు. అయ్యవాండ్లపల్లె పంచాయతీ జెండామానుకు చెందిన రమణ ఆది నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వెంకటరమణ రాజు, నాయకులు రామనాథం నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, లోకేశ్‌లకు రమణ కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే రమణకు అయ్యవాండ్లపల్లె సర్పంచ్ చెంగ్రాయులు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర, నాయకులు రమేష్, రాజగోపాల్, తదితరులు అభినందనలు తెలిపారు.


రమణ

పనితీరు మార్చుకోవాలి : ఆర్టీసీ డీఎంపై ఈడీ ఆగ్రహం

పీలేరు : ప్రయాణీకుల సంక్షేమమే ఆర్టీసీ ధ్యేయంగా పెట్టుకున్న సమయంలో పీలేరు బస్టాండు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో స్థానిక డీఎం జయచంద్రపై నెల్లూరు జోనల్ ఆర్టీసీ ఈడీ మహేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఈడీ పీలేరు డిపో, బస్టాండు పరిసరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు వెనుక వైపు అపరిశుభ్రంగా ఉండడం, మరుగుదొడ్ల పక్కనే వాహనాల పార్కింగ్ స్టాండు ఏర్పాటు చేయడం చూసి స్థానిక అధికారులపై మండిపడ్డారు. ప్రస్తుతం ఉన్న వాహనాల పార్కింగ్ స్థలంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, మరుగుదొడ్లు కూడా సౌకర్యంగా లేవని, వీటిని మరో చోట ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వాహనాల పార్కింగ్ ప్రదేశంలో మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. బస్టాండులోని అంతర్గత రోడ్ల వద్ద కంకర పడి ఉండడంతో ప్రయాణీకులు అవస్థలు పడుతున్నా పట్టించుకోక పోవడంపై మండిపడ్డారు. బస్టాండులో కొందరు దుకాణదారులు వారికి కేటాయించిన స్థలం కంటే ముందుకు ఆక్రమించడంపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రయాణీకులే ఆర్టీసీ మనుగడకు మూలస్థంభాలని, వారికి మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ జయచంద్ర, ఆర్టీసీ అధికారి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.


తనిఖీలు చేస్తున్న ఈడీ మహేశ్వర్

శతాధిక వృద్ధుడు మృతి

కల్లూరు : పులిచెర్ల మండలం కమ్మపల్లెకి చెందిన వంకాయలపాటి మునస్వామినాయుడు (105) సోమవారం మృతి చెందారు. ఆయన చివరి రోజుల వరకు ఆరోగ్యంగా తనపని తాను చేసుకుంటూ ఉండేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల మండల టీడీపీ అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు సంతాపం వ్యక్తం చేశారు.


మునస్వామి నాయుడు (ఫైల్ ఫొటో)

పశువుల మంద వద్ద డంపింగ్‌యార్డు వద్దని వినతి

కలికిరి: మండలంలోని మహల్ కూరకూలపల్లె వద్ద ఉన్న పశువుల మంద సమీపంలో డంపింగ్‌యార్డు నిర్మాణం చేపట్టవద్దని గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ నటరాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆ ప్రాంతంలో చిట్లాకుప్ప వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేగాక గ్రామానికి సమీపంలో ఉండడంతో దుర్గంధం వెలువడే అవకాశం ఉన్నందున డంపింగ్‌యార్డు నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జనావాసాల మధ్య మద్యం షాపు వద్దు

కల్లూరు : పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ ఇందిరానగర్ సమీపంలో మద్యం షాపు ఏర్పాటు చేయరాదంటూ స్థానికులు ఎంపీపీ మురళీధర్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానికులు పాల్గొని ఇందిరానగర్ వద్ద మద్యం షాపుకు గుత్తేదారు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పలు పర్యాయాలు మద్యం షాపు ఏర్పాటును అడ్డుకున్నా మళ్లీమళ్లీ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అక్కడ మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. స్పందించిన ఎంపీపీ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో షకూర్, రెడ్డిమహమ్మద్, ముబారక్, మహమ్మద్‌అలీ, విజయకుమార్, బావాజాన్, లియాఖత్, తదితరులు ఉన్నారు. కాగా, సోమవారం సాయంత్రం పాకాల ఎక్సైజ్ సీఐ కన్నయ్య ఇందిరానగర్ వద్ద మద్యం షాపు ఏర్పాటుపై పరిశీలించి స్థానికుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. ప్రజల సమ్మతి మేరకే నిర్ణయాలు తీసుకుంటామని సీఐ స్థానికులకు హామీ ఇచ్చారు.


మురళీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ప్రపంచ స్థాయి విద్యార్థిగా ఎదగాలి

ఎర్రావారిపాళెం: ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయి విద్యార్థిగా ఎదగాలని ఎంఈవో వెంకటబాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఎర్రావారిపాళెం మండలంలో కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూలు, జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థి దశలో కెరీర్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నవీన్ రసూల్, ప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, చంద్రమోహన్, హెచ్‌ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల మిలీనియం మార్చ్


పోస్టర్లను ప్రదర్శిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

ఎర్రావారిపాళెం/కలికిరి: నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మండలంలోని ఉపాధ్యాయులు, వివిధ శాఖల్లోని ఉద్యోగులు సోమవారం మిలీనియం మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ కార్యాలయంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, చెంగల్రాయ ఆచారి తదితరులు పాల్గొన్నారు. ● **కలికిరిలో** .. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్లతో సెప్టెంబరు 1న విజయవాడలో చేపట్టనున్న మిలీనియం మార్చ్ పోస్టర్లను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎస్ నేతలు సుబ్రహ్మణ్యం, రెడ్డిగురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి కలికిరి విద్యార్థుల ఎంపిక

కలికిరి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎన్‌సీసీ కోటాలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం మోహన్‌రెడ్డి తెలిపారు. వారిలో పి.జగన్మోహన్ ఇడుపులపాయి, వి.చందు నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారిని హెచ్‌ఎం తదితరులు అభినందించారు.



జగన్మోహన్ - చందు

నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పీలేరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన ఇండియన్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ, బాంకు ఆఫ్ బరోడా బ్యాంకుల ద్వారా దరఖాస్తు చేసుకున్న కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలను మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వసుంధర తెలిపారు. ఈ బ్యాంకుల ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మంగళవారం ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, మిగిలిన బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్న వారు బుధవారం ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె తెలిపారు.

కల్లూరు : పులిచెర్ల మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సౌభాగ్యం తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు.

గ్రామీణ డాక్ సేవక్‌ల మానవహారం

నగరి: తమ డిమాండ్ల సాధన కోసం ఆరు రోజులుగా ధర్నా చేస్తున్న గ్రామీణ్ డాక్ సేవక్‌లు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి టవర్‌క్లాక్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. యూనియన్ అధ్యక్షుడు నాగయ్య మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు. హరిప్రసాద్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, వెంకట్రావు సహా ఇతర మండలాలకు చెందిన జీడిఎస్‌లు పాల్గొన్నారు.



తాగునీటి వద్ద మురుగునీరు



పిచ్చాటూరు: మండలంలోని నారాయణ రాజు కండ్రిగలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న తాగునీటి పైపులైన్ పగిలిపోవడంతో వృథాగా పోతున్న నీరు అక్కడ మురికి కూపాన్ని తలపిస్తోంది. నెలలు గడుస్తున్నా పగిలిన పైపులైన్ ను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కలుషిత నీటినే తాగుతూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మురుగు గుంటలా దర్శనమిస్తున్న పగిలిన పైపులైన్ ను అధికారులు పట్టించుకుని చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్వచ్ఛభారత్ ను మరవద్దు

పిచ్చాటూరు: మండలంలోని పులికుండ్రం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణం లో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీనికి తోడు చెట్ల కిందే పేడ దిబ్బలు వేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో దుర్వాసన వెద జల్లుతోంది. దీంతో విద్యార్థులకు ఇబ్బంది పడుతున్నారు. ప్రజాప్రతినిధులు దీనికి గురించి పట్టించుకోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛభారత్ ను వీరు మరిచినట్లుంది.

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

నింద్ర: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్ చార్జి ఎంపీడీవో సతీష్ కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా, వ్యాధులు ప్రబలకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య తలెత్తితే కార్యదర్శులదే బాధ్యత అన్నారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ లక్ష్మీపతి పాల్గొన్నారు.

చిత్తడవుతున్న రోడ్లు



ఎన్టీఆర్‌నగర్‌లో బురదమయంగా ఉన్న రోడ్డు

నగరి: నగరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వర్షాలకు రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. ఎన్టీఆర్ నగర్, బీమానగర్, కృష్ణానగర్, సాల్వపట్టెడ, టీఆర్ కండ్రిగ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షాలకు రోడ్లు బురదమయం కావడంతో కనీసం నడిచేందుకు ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. గ్రామీణ రోడ్ల కన్నా మున్సిపాలిటీ రోడ్లు మరింత అధ్వానంగా మారాయని చెబుతున్నారు. మున్సిపాలిటీలో ప్రధాన రోడ్లను మాత్రమే సిమెంటుతో నిర్మించారని, శివారు రహదారులను పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సి ఉంది.

సామాజిక తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలు

రూ.3.33లక్షలకు పైగా స్వాహా ● క్షేత్ర, సాంకేతిక సహాయకుల సస్పెన్షన్

పింఛన్ సొమ్ము స్వాహాలో పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్‌కు సిఫార్సు

సత్యవేడు: ఉపాధి హామీ పనుల్లో సబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ధనం వృథా అవుతోందని జడ్పీ వైస్ ఛైర్మన్ సుందరరామిరెడ్డి అన్నారు. సత్యవేడు మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీల్లో 2016 ఏప్రిల్ నుంచి 2017 జూన్ వరకు చేపట్టిన ఉపాధి పనులపై ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరో అతిథి ఎంపీపీ మస్తాన్ మాట్లాడుతూ నాణ్యత పాటించకుండా కూలీలు గిట్టుబాటు అయితే చాలు అనే ఉద్దేశంతో పనులు చేస్తుండడం భావ్యం కాదన్నారు. అనంతరం సుమారు రూ.4.77కోట్లతో చేపట్టిన పనులపై తనిఖీ బృందాలు వివరాలు వెల్లడించాయి. పలు గ్రామాల్లో చేయని పనులను చేసినట్లు కూలీలు ఇవ్వడం, ఫారంపాండ్లు ఇష్టానుసారంగా తవ్వడం, తిరిగి పూడ్చివేయడం, కొన్నిచోట్ల తవ్వకుండానే పని చేసినట్టు చూపడం వంటివాటిని బహిరంగసభలో తనిఖీ బృందం వెల్లడించింది. ఏ గ్రామంలో కుడా విలేజ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయలేదని, కూలీలు పనులు చేసినా వారికి తక్కువ బిల్లులు ఇవ్వడం, కొన్ని గ్రామాల్లో అధికంగా బిల్లులు మంజూరు చేయడం వంటివి వెలుగు చూశాయి. ఇరుగుళం గ్రామ పంచాయతీలో రూ.1,64,734 నిధులు దుర్వినియోగం కావడంతో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ జయచంద్రను సస్పెండ్ చేశారు. మల్లవారిపాళెం ఈస్టు పంచాయతీలో రూ. 1.9లక్షలు, ఆరూరులో రూ.38,301 దుర్వినియోగమైనట్లు నిర్ధారించారు. విధుల నిర్వాహణలో అలసత్వం వహించినందుకు టెక్నికల్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేశారు. మరో టెక్నికల్ అసిస్టెంట్, ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్లనుంచి నగదు రికవరీలు చేసినట్లు ఉపాధి హామి పథకం అదనపు పీడి శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని కన్నావరం, జడేరి గ్రామాల్లో సామాజిక పింఛన్ల పంపిణీలో పంచాయతీ కార్యదర్శి సత్య చేతివాటం ప్రదర్శించి 18 మంది మృతిచెందినా వారి పింఛన్లు స్వాహా చేసినట్లు వెల్లడైంది. ఈ రెండు పంచాతీల్లో రూ.83 వేలు స్వాహా అయినట్లు గుర్తించిన డీఆర్‌డీఏ ఏపీడీ(పింఛన్లు)రవి, సంబంధిత కార్యదర్శి సత్యను సస్పెండ్ చేసేందుకు డీపీవోకు సిఫార్సు చేశారు. వెలుగుద్వారా పంపిణీ చేసే స్కాలర్‌షిప్‌లలో కొందరు సంఘమిత్రలు, సీసీలు అనర్హులకు పంపిణీ చేసి ఉన్నారు. వాటిని వసూలు చేయాలని ఆదేశించారు. 26 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరైనా వారికి పంపిణీ చేయకపోవడాన్ని తనిఖీ బృందం బయటపెట్టింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానేశ్వర్, తనిఖీల స్టేట్ మానిటరింగ్ అధికారి కోనయ్య, స్టేట్‌రిసోర్స్ పర్సన్ దుర్గమ్మ పాల్గొన్నారు.



సామాజిక బహిరంగ సభ

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో గ్రామీణ రోడ్లకు మహర్దశ

సత్యవేడు: తెలుగుదేశం ప్రభుత్వం దళిత, గిరిజనవాడల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తుందని జడ్పీ వైస్‌ఛైర్మన్ సుందరరామిరెడ్డి అన్నారు. సత్యవేడు మండలంలోని పలు గ్రామలాల్లోని దళితవాడల్లో చంద్రన్నబాట పథకం కింద సిమెంట్ రోడ్లు నిర్మిస్తామన్నారు. మండలానికి రూ7.45కోట్లు విడుదలయ్యాయన్నారు. మళ్లవారిపాళెం ఈస్టు గ్రామ పంచాయతీలోని దళితవాడలకు రూ.1.12 కోట్లు, ఆబాక్కం రూ.65 లక్షలు, ఆరూరు రూ.41లక్షలు, చెరివి రూ.35 లక్షలు, చిన్నఈటిపాకం రూ.20లక్షలు, చెన్నేరి రూ.33.50 లక్షలు, ఇరుగుళం రూ.48.50 లక్షలు, కాదిరివేడు రూ.35 లక్షలు, కొల్లడం రూ. 7లక్షలు, కొత్తమారికుప్పం రూ.16లక్షలు, పెద్దఈటిపాకం రూ.45 లక్షలు, పీవీపురం రూ.10 లక్షలు, రాజగోపాలపురం రూ.10, లక్షలు, రేపల్లేవాడ రూ.29.50 లక్షలు, సత్యవేడు రూ.55 లక్షలు, సిరణంబూదురు రూ.28 లక్షలు, వానేల్లూరు రూ.24 లక్షల విడుదలైందన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కొత్తమారికుప్పం రూ.27లక్షలు, పెద్దఈటిపాకం రూ.10 లక్షలు, పీవీపురం రూ.16 లక్షలు, రాజగోపాలపురం రూ.25 లక్షల చొప్పున నిధులు మంజూరయాయ్యన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ప్రత్యేకంగా మంజేరు కావడంతో గిరిజనకాలనీల్లో కూడా పూర్తిస్థాయిలో సిమెంటు రోడ్ల నిర్మాణం చేటపట్టనున్నట్లు జడ్పీ వైస్ ఛైర్మన్ సుందరరామి రెడ్డి తెలిపారు.

తప్పుడు ఫిర్యాదుదారులను అరెస్టు చేయండి

నాగలాపురం: తమపై తప్పుడు ఫిర్యాదు చేసిన విశ్రాంత సీఐ జయచంద్ర రాజుని అరెస్ట్ చేయాలంటూ నాగలాపురం మండల టీడీపీ అధ్యక్షుడు టిజే బాలాజీ రెడ్డి తన అనుచరులతో ర్యాలీ నిర్వహించారు. రెండు రోజుల క్రితం భూ ఆక్రమణ చేశారంటూ తనపై జయచంద్రరాజు ఆధ్వర్యంలో రైతులు నాగలాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ సంఘటనపై సోమవారం బాలాజీరెడ్డి తన అనుచరులతో గాంధీ విగ్రహం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్ఐ మునిస్వామికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎవరి భూములను ఆక్రమించు కోలేదని చెప్పారు. రూ.6లక్షలు చెల్లించి బాబు అనే వ్యకి భూమిని కొనుగోలు చేశానన్నారు. తమ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలు, పాసుపుస్తకాలు, 1బీ, పేరడంగల్ ఉన్నాయన్నారు. తదనంతరం తహసీల్దార్ రేణుకమ్మకు వినతి అందించారు. దీనిపై క్షేత్రస్థాయి పరిశీలిన చేసి సమస్య పరిష్కరిస్తామని రెవెన్యూ అధికారులు చెప్పడంతో ఆయన వెనుదిరిగారు. అంతకుముందు ఈనెల 19న తమ కార్యాలయంలో విధినిర్వహణలో ఉన్న సిబ్బందిని ఇబ్బంది పెట్టిన విశ్రాంత సీఐ జయచంద్రరాజు, ద్వారకా నగర్‌కు చెందిన శ్రీనివాసులు యాదవ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఎస్ఐకి తహసీల్దార్ రేణుకమ్మ ఫిర్యాదు చేశారు.



ధర్నా చేస్తున్న నాయకులు

భూములు చూపాలంటూ ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

విజయపురం: పంపిణీ జరిగి సంవత్సరాలు గడుస్తున్నా తమకు ఇంతవరకు భూములు చూపలేదంటూ మహారాజపురం, శ్రీహరిపురం, నారపరాజుకండ్రిగ, మల్లారెడ్డికండ్రిగవాసులు సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఐదు సంవత్సరాల క్రితం భూ పంపిణీ జరిగి ఇంతవరకు భూములు చూపలేదని మండిపడ్డారు. తహసీల్దార్ ధర్మయ్య మాట్లాడుతూ మండలానికి శాశ్వత ప్రాతిపాదికన సర్వేయర్ లేక పోవడం వలన పనుల్లో జాప్యం జరుగుతోందన్నారు. సమీప మండల సర్వేయర్ ద్వారా సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చిరంజీవమ్మ, నాగరాజు, అరుణ, శ్రీనివాసులు, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నగరి: నగరి మున్సిపాలిటీ ఏకాంబర కుప్పం రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం 45 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. రేణిగుంట-చెన్నై మార్గంలో గూడ్సు రైలు కింద పడి మృతి చెందినట్టు రేణిగుంట రైల్వే పోలీసులు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

నింద్ర: మండలంలోని పాదిరి దళిత వాడలో తాగునీటి సమస్య అనే కథనానికి మండల స్థాయి అధికారులు స్పందించారు. మరమ్మ తులు చేపట్టారు. పాదిరి దళితవాడకు సరఫరాయ్యే పైపులైన్ మరమ్మతులకు గురి కావడంతో అధికారులు స్పందిం చకపోవడం దళితవాడ ప్రజలు ఇబ్బందులకు గురైన విషయం తెలిసిందే. సంబంధిత అధికారులు, కార్యదర్శులు పైపులైన్ మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించారు.

విద్యార్థులను క్షేమంగా ఇంటికి చేర్చండి

నాగలాపురం: మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలను వారి ఇళ్లకు క్షేమంగా చేర్చాలని పాఠశాల యజమానులు, వాహన డ్రైర్లకు ఎస్ఐ మునిస్వామి సూచించారు. సోమవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రైవేట్ పాఠశాల యజమానులు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని చెప్పారు.

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించండి

విజయపురం: మండలంలోని ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రం విజయపురంలో పార్టీ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కైలాసంయాదవ్ మాట్లాడుతూ ఉపాధి కూలీలలకు సకాలంలో బిల్లులు చెల్లించక పోవడం వలన ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాగే గృహాలు, మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర ఉపాధి కల్పన కార్మిక అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్‌రాజు, నాయకులు పురుషోత్తంరెడ్డి, యుగంధర్ రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్‌వోకు గాయాలు

వడమాలపేట: రోడ్డు ప్రమాదంలో వడమాలపేట వీఆర్‌వో సుమన్ గాయపడ్డారు. సొంత గ్రామం విజయపురం నుంచి విధుల నిమిత్తం వడమాలపేటకు మోటారుసైకిల్‌పై వస్తున్న సుమన్ కు పుత్తూరు సమీపంలో కారు ఢీకొని వెళ్లిపోయింది. ఈ ఘటనలో సుమన్ గాయపడ్డాడు. గమనించిన స్థానికులు ఆయన్ను పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. పుత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

సోమల: ఉపాధ్యాయులు అంకితభావంతో బోధన చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణితం, తెలుగు, ఆంగ్లం సబ్జెక్టులను విద్యార్థులకు సులభతరంగా బోధన చేసేందుకు కాలమానపట్టిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ఎంఈవో బాలాజీ నాయక్ ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు.

సంకల్పసిద్ధిని విజయవంతం చేయాలి



రామసముద్రం : ఈనెల 23వ తేదీన మండల పరిధిలో జరిగే సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకటసిద్దయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోని ఆరు రుగ్మతలను నిర్మూలించాలని తలపెట్టిన సంకల్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. సమావేశంలో కార్యదర్శులు ఎంవీ.రమణ, జనార్ధన, రెడ్డిశేఖర్, నవాజ్, రామప్పనాయుడు, వసుంధర, పుష్పావతి, రజిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

చౌడేపల్లె: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో కేశవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గోసులకురపల్లె ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు కనీస అభ్యసన స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ కనెక్షన్ ప్రతి పాఠశాలలో తప్పక ఏర్పాటు చేసుకోవాలన్నారు. 23వ తేదీన అన్ని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఉంటుందన్నారు.

23, 24 తేదీల్లో కార్పొరేషన్ రుణ ఇంటర్వ్యూలు

చౌడేపల్లె: కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23, 24వ తేదీల్లో ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. 23వ తేదీన ఎస్సీ, కాపు, 24న బీసీ, మైనార్టీ, ఎస్టీలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అనంతరం కార్యదర్శులు, సర్పంచ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో ఈవోఆర్డీ విద్యాసాగర్, కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె



చౌడేపల్లె: ఏడో వేతన కమీషన్ అమలు చేయాలని ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. సోమవారం స్థానిక జీడీఎస్ సిబ్బంది తపాలా కార్యాలయం ముందు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ముద్దప్ప, రాజారెడ్డి, అయ్యాఖాన్, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ



చౌడేపల్లె: విజయవాడలో సెప్టెంబర్ 1న జరిగే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చారాల జడ్పీ హైస్కూల్ ఆవరణలో మిలియన్ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సురేంద్రబాబు, సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు మురుగన్, దేవదానం, శివకుమారి, గాయత్రీదేవి, వెంకటస్వామి, సుధాకర్, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలే శ్రేయస్కరం

సదుం: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలు వాడటమే శ్రేయస్కరమని కాలుష్య నియంత్రణ తిరుపతి కళాబృందం ఆర్గనైజర్ రవిశంకర్ పేర్కొన్నారు. సోమవారం నడిగడ్డ కూడలిలో పర్యావరణ పరిరక్షణపై పాటలు, ఇంద్రజాల ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించారు.

మాతాశిశు సంరక్షణ పథకాలు సద్వినియోగం చేసుకోండి

సదుం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మాతాశిశుసంరక్షణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ ఆరోగ్యవిద్యాధికారి మహ్మద్ రఫీ సూచించారు. సోమవారం బురకాయలబండ తాండాలో మాతాశిశుసంరక్షణపై జరిగిన అవగాహనలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత కార్యక్రమం ద్వారా పీహెచ్‌సీలో గర్భిణీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. సూపర్‌వైజర్ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

ఈ-నామ్ ద్వారానే క్రయ విక్రయాలు


మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ జేడీ సుధాకర్

పుంగనూరు రూరల్ : మార్కెట్ కమిటీల్లో ఈ-నామ్ ద్వారానే క్రయ విక్రయాలు చేయడం వల్ల ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని కడప మార్కెటింగ్‌శాఖ జేడీ సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో జరిగిన రైతులు, టమోటా వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఈ-నామ్ కార్యకలాపాలు చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. వ్యాపారులకు విధానాలపై ఏఎంసీ సిబ్బంది తర్ఫీదు ఇచ్చి 15 రోజుల తర్వాత అమలు చేయాలన్నారు. ఈ-నామ్‌ను మొబైల్ యాప్, ట్యాబ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్ల ద్వారా ప్రతిరోజు లావాదేవీలు జరపాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు నిర్ణీత కమీషన్‌నే వ్యాపారులు వసూలు చేయాలని సూచించారు. ఈ-నామ్ ద్వారా క్రయ విక్రయాలు చేస్తే మోసాలుండవని, పారదర్శకంగా ఉంటుందనే భావన రైతులు, వ్యాపారుల్లో ఉండాలన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో జరిగే ప్రతి వ్యాపారం ఆన్‌లైన్‌లోనే జరిగేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సమావేశంలో నాగార్జున క్రిమిసంహారక మందుల కోఆర్డినేటర్ ఆనంద్, ప్రతినిధి చక్రవర్తి, ఏఎంసీ పర్సన్ ఇన్‌చార్జి లావణ్య, ఏఎంసీ కార్యదర్శి హనుమంతరెడ్డి, ఏడీఏ శివకుమార్‌రాజు, టమోటా మండి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, మునిరెడ్డి, గంగిరెడ్డి, వ్యాపారులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల్లో లేఅవుట్లు వేస్తే క్రిమినల్ కేసులు


వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ మునిరాజ

పుంగనూరు : వ్యవసాయ భూముల్లో అక్రమంగా లేఅవుట్లు వేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ మునిరాజ హెచ్చరించారు. సోమవారం ప్రజావాణిలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చదళ్ల, మేలుపట్ల రెవెన్యూ గ్రామాల పరిధిలోని భూములను రైతులు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. రైతుల నుంచి భూములు కొనుగోలు చేసిన వ్యాపారస్తులు వ్యవసాయేతర భూమిగా మార్పు చేసుకున్న తరువాత లేఅవుట్లు వేయాల్సివుందన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన కన్వర్షన్ రుసుము చెల్లించకుండా ఎగవేస్తున్నారన్నారు. అనంతరం ప్రజలు రేషన్‌కార్డులు, ఆధార్, పాసుపుస్తకాలు మార్పు తదితర సమస్యలపై చేసిన వినతులను ఆయన స్వీకరించారు. సమావేశంలో ఆర్ఐ రెడ్డెప్ప, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన


వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పవన్‌కుమార్

పుంగనూరు రూరల్ : సీజనల్ వ్యాధులపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ పవన్‌కుమార్ కోరారు. సోమవారం మండలంలోని రాంపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. నీరు నిల్వ ఉంచడం, చెత్తదిబ్బలు ఇంటి పక్కనే వేసుకోవడం, టైర్లు, కొబ్బరిచిప్పలు తదితర వాటిలో వర్షపునీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగి డెంగీ తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. సమావేశంలో ఎంపీహెచ్‌వో చలపతి, సూపర్‌వైజర్ హరినాథ్‌రెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి


మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యంనాయుడు

సోమల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రచారం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. సోమవారం సోమలలో జరిగిన టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలన్నారు. సమావేశంలో జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు యధుశేఖర్‌నాయుడు, నాయకులు వై.సాంబయ్య, శ్రీనివాసులు నాయుడు, రమేశ్, మునిచంద్ర, శ్రీనివాసులు, వేణుగోపాలనాయుడు, హరిప్రసాద్, సతీశ్, జయచంద్ర పాల్గొన్నారు.

నాటుసారా విక్రేత అరెస్ట్

సదుం: మండలంలోని చెరువుముందరపల్లె బస్టాప్ వద్ద నాటుసారా విక్రయిస్తుండగా బూరగమందగాండ్లపల్లెకు చెందిన కృష్ణయ్య కుమారుడు నారాయణ(40)ను అరెస్ట్ చేశామని ఎస్ఐ నాగరాజ తెలిపారు. అతని వద్దనుంచి 8 లీటర్ల సారాను స్వాధీనం చేసుకు పీలేరు కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

సదుం : వినాయక విగ్రహాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ నాగరాజ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నాలుగురోడ్ల కూడళ్లలో వినాయక విగ్రహాల ఏర్పాటుతో జనజీవనానికి అంతరాయం కల్పించరాదన్నారు. బలవంతపు చందాలు వసూళ్ల చేయరాదన్నారు.

విద్యుదాఘాతంతో పాడిఆవు మృతి

పుంగనూరు రూరల్ : విద్యుదాఘాతంతో పాడిఆవు మృతి చెందిన ఘటన సోమవారం పుంగనూరు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని సింగిరిగుంటకు చెందిన కె.నారాయణప్ప పాడి ఆవును మేతకు తీసుకెళ్లాడు. విద్యుత్ వైరు కట్ అయి కింద పడి ఉండగా ఆవు మేత మేస్తూ వైరును నోటితో పట్టుకుంది. ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

సబ్సిడీ రుణాలు సక్రమంగా మంజూరు చేయలేదని ఫిర్యాదు

సోమల: ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ రుణాలు లబ్ధిదారులకు బ్యాంకులు సక్రమంగా మంజూరు చేయలేదని సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దారు వెంకటస్వామికి ఫిర్యాదు చేశారు. మంగళవారం నిర్వహించనున్న ఇంటర్వ్యూల్లో ఎస్సీఎస్టీ రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది మంజూరైన రుణాలను ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి, రామనాథం, శివమణి, మల్లయ్య పాల్గొన్నారు.